ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 354 పేజీలు: 12 వెల: 6.50

ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జి 5లో

ట్రంప్ కుటుంబమే వలసదారుల మయం

## వలసదారులపై ట్రంప్ కొరడా



### జన్మతః పౌరసత్వచట్టం రద్దు

### ప్రవాస భారతీయులు సహా ఆందోళనలో 30 దేశాల ప్రజలు

**వాషింగ్టన్,జనవరి 21:** వలసదారులకు అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. ఇపుడు అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ పదవీస్వీకారంచేసిన వెంటనే మొట్టమొదటి చర్యగాజన్మతహా పౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేసారు. అక్రమ వసలదారులకు అమెరికాలోపుట్టే పిల్లలకు లభించే ఈ పౌరసత్వాన్ని మా ఫెడరల్‌ప్రభుత్వం గుర్తించదని ట్రంప్ స్పష్టంచేసారు. అయితేట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రవాసభారతీయులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందని చట్టసవరణ సాధ్యమవుతుందా అన్నది ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రపంచంలోని 30కిపైగా దేశాలు ఈ చట్టాన్ని అమలుచేస్తుంటే ఇపుడు ట్రంప్ వచ్చినవెంటనే ఈ చట్టం రద్దు చేయడాన్ని పాలకవర్గాల్లోనే విమర్శలకు దారితీసింది. 1868లో చేసిన 14వ రాజ్యాంగసవరణ ఆధారంగా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతఃపౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకూ ఈప్రక్రియ నిరాఘాటంగాసాగింది. ట్రంప్‌జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో ఇపుడుబ్రేకులు పడానడయి. ట్రంప్ ఉత్తర్వులప్రకారం బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లితండ్రులు అమెరికా పౌరులు కాక పోయినా ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు పౌరసత్వం రాదు. అలాగే తండ్రి శాశ్వత నివాసి అయినా తల్లి తాత్కాలిక వీసాపై నివాసం ఉంటున్నా ఇదే చట్టం వర్తిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న ప్రవాసభారతీయుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. 2024చివరి నాటికి 5.4మిలియన్లమంది ఎన్నారైలు అక్కడ >>2

# 100 దేశాల్లో తెలుగువారు

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమలసమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని:** 25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు అని చంద్రబాబు అన్నారు.



మంగళవారం దావోస్‌లో ఎల్జీ సిఇఒ షినాక్ సియోల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

### గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూవర్లుగా ఎదిగే సత్తా

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపి విధానం

### గ్రీన్‌హైడ్రోజన్, గ్రీన్‌ఫ్యూయల్ రంగాల్లో వడివడిగా ముందుకు

### దావోస్ సిఐఐ సెషన్‌లో సిఎం చంద్రబాబు

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :** నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం:** జీడీపీ వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదేస్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే 'వికసిత్ భారత్ 2047ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ అమలుచేస్తున్నారని, సుస్థిరప్రభుత్వంతో కూడినదార్శని >>2

# భారీ ఎన్‌కౌంటర్ మరో 27మంది మావోయిస్టులు హతం



### వణుకుతున్న ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులు

### మృతుల్లో అగ్రనేతలు చలపతి, బాలన్న, పలువురు కేంద్రకమిటీ సభ్యులు

**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:** ఛతీస్‌గఢ్ అడవుల్లో కాల్పుల మోత మోగుతూనే ఉంది. ఛత్తీస్‌గఢ్-ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో మంగళవారం జరిగిన ఎంటర్లో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఇప్పటి వరకు ఎదురు కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దుల్లో జిల్లా రిజర్వ్‌గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఛతీస్‌గఢ్‌కు చెందిన కోబ్రా, ఒడిశాకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టుల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ కాల్పుల్లో భద్రతా సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్లో పాల్గొంటున్నాయి.ఒడిశాకు సరిహద్దు జిల్లా గరియాబంద్ జిల్లా మెయిన్పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కులారి ఘాట్ అటవీ ప్రాంతంలో నిన్న రాత్రి నుంచి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. సోమవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరుమహిళా మావోయిస్టుల మృతిచెందగా, ఓ జవానుకు >>2

# 25మంది ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పాలనా యంత్రాంగంలో కీలక మార్పులు చేస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. ఇరవైఐదుమంది ఐఎఎస్అధికారుల్ని బదిలీ చేశారు. ఇందులో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమరావతి పనుల్ని పర్యవేక్షిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ ను కూడా బదిలీ చేశారు. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ కన్నబాబును నియమించారు. మంత్రి నారాయణ వేగాన్ని కాటమనేని భాస్కర్ అందుకోలేకపోతున్నారని ఆయనపై మంత్రి అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం కొంత కాలంగా సాగుతోంది. దానికి తగ్గట్లుగానే ఆయనను మార్చి కన్నబాబును నియమించారు. ఇక చీఫ్‌సెక్రటరీ రేసులో ప్రముఖంగా వినిపించిన పేరు సాయిప్రసాద్. ఆయనను ఎక్స్ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నేరుగా ముఖ్యమంత్రికి రిపోర్టు చేసేలా బదలీచేశారు. మరో సీనియర్ ఐఏఎస్ అజ య్‌జైన్‌ను టూరిజం, >>2



### రాష్ట్రంలో వివిధ జిల్లాలకు

# బిజెపి చీఫ్‌ల ఎన్నిక

### అభినందనలు తెలిపిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ ఏపీ జిల్లాల అధ్యక్షులను ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను బీజేపీ నిర్వహించింది. మొత్తంగా 24 జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. వీరంతా ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికయిన వారేనని ,వారందరికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ ప్రజాస్వా మ్యబద్ధంగా బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. నేతలు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏపీకి కేంద్రం అన్నివిధాలా సాయం అందిస్తోందని చెప్పారు. గత ఐదేళ్ల పోలవరంలో చిటికెడు మట్టి కూడా వేయలేదన్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమైందని పురంధేశ్వరి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షునిగా ద్వారపు శ్రీనివా సరావు,అల్లూరి సీతారామరాజు జిల్లా(అరకు),మఠం వాంతకుమారి,శ్రీకాకుళంజిల్లా అధ్యక్షునిగా సిరిపురం తేజేశ్వరరావు,విజయనగరం జిల్లా ఉప్పలపాటి రాజేష్‌వర్మ, విశాఖజిల్లా అధ్యక్షునిగా మంతెన పరుశురాంరాజు, అనకాపల్లిజిల్లా ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,కాకినాడ జిల్లా బిక్కిన విశ్వేశ్వరరావు, >>2

# రహదారుల విస్తరణకు త్వరగా భూసేకరణ



### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ వాటిపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు జజిల్లా కలక్టర్లు,సంయుక్త కలక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ .జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ,అటవీ, టిఆర్‌అండ్బి,జాతీయ రహదారుల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్సు పోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు,జెసిలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జాతీయ రహదార్లు వంటి ప్రాధాన్య రహదార్ల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలక్టర్లు,జెసిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీగా కలక్టర్లు,జెసిలతో సిఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు. ఈవిషయంలో వివిధ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా రెవెన్యూ, ఆటవీ, టిఆర్ అండ్బి,జాతీయ రహదార్ల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సు పోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చెప్పారు. ఈసమావేశంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మి,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,అదనపు పిసిసిఎఫ్ రాహుల్ పాండే,ఎన్ హెచ్ ఎఐ రీజనల్ అధికారి ఆర్కె సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సు పోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేశ్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా వివిధ జిల్లాల కలెక్టర్లు,జెసిలు వర్చువల్‌గా ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు.


## తాలిబన్లతో అమెరికా ఒప్పందం
## ఖాన్‌మహ్మద్ విడుదలకు యుఎస్ ఓకే
5లో

# అమరావతికి సిఐఐ సెంటర్

### గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ హబ్‌గా రాష్ట్రం

### వివిధ దేశాల పెట్టుబడిదారుల సదస్సులో సిఎం చంద్రబాబు

### సింగపూర్ డి.పిఎం గాన్ కిమ్ యాంగ్‌తోనూ ముఖ్యమంత్రి చర్చలు



**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోందని, ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నేడు ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండిస్ట్రియలైజేషన్‌పై నిర్వహించిన మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని అన్నారు. సదస్సులో ఉన్న అందర్నీ చూస్తుంటే తనలో నమ్మకం పెరిగిందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో తన కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగిందన్నారు. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశామని చెప్పారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. 25 ఏళ్ల కిందట బిల్ గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారని తెలిపారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టానని చంద్రబాబు తెలిపారు. 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు ప్రారంభమయ్యాయన్నారు. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఆ సంస్కరణలు తీసుకు వచ్చినందుకు ఎన్నికల్లో ఓడిపోయానని, ఇప్పుడు ఆ విధానాలే ప్రజలకు అనుకూలంగా, అత్యుత్తమంగా మారిపోయాయని చంద్రబాబు తెలిపారు. 2014లో మరోమారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక సౌర విద్యుత్‌పై ఎక్కువ దృష్టిపెట్టామన్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌర ఉత్పత్తి చేయాలని ఓ విధాన నిర్ణయం ప్రకటించారని వెల్లడించారు. సంప్రదాయేతర ఇంధన వనరుల్లో సౌర, పవన,గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. అలాగే పంప్డ్ స్టోరేజీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిపైనా ఏపీలోఎక్కువ దృష్టి పెట్టామన్నారు. 115 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఇంధనవనరుల్లో వస్తున్నాయన్నారు. 500 మెగావాట్ల, 5ఎంపీటీఏ గ్రీన్‌హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతు >>2

# 'స్వయం ఉపాధి'లో మార్పులు

### వాటా చెల్లించనవసరంలేని లబ్ధిదారులు: రాష్ట్ర ప్రభుత్వం కీలకనిర్ణయం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతులు(బీసీలు), ఆర్థికంగా బలహీనవర్గాలు(ఈబీసీ)ల్లో పేదరికాన్ని రూపుమాపేలా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా వర్గాల్లోని పేదలకు స్వయం ఉపాధి రాయితీ రుణాల మంజూరు ప్రక్రియను మరింత సులభతరం వేగవంతం చేసింది. 2024-25 ఏడాదికిగానూ రాయితీ రుణాలు అందించేందుకు బీసీలకు రూ.896 కోట్లు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.384 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. జిల్లాల వారీగా ఆయా వర్గాల జనాభాను బట్టి ఈ నిధుల వ్యయానికి లక్ష్యాన్ని నిర్దేశించింది. పథకం అమలుకు మార్గదర్శకాలు పంపిన ఉన్నతాధికారులు వారం రోజుల్లో అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. మొత్తంగా ఈ ఏడాది స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కింద 1.30 లక్షల మంది బీసీలు 59 వేల మంది ఈడబ్ల్యూఎస్ వర్గాలకు లబ్ది చేకూరనుంది. గతంలో రాయితీ రుణాల మంజూరు పథకంలో ఎంపికైన వారు లబ్దిదారు వాటా కింద కొంతమొత్తం పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చేది. ఆపై కొంత సొమ్మును ప్రభుత్వం రాయితీపై ఇచ్చేది. మరికొంత బ్యాంకు రుణంగా ఇప్పించేది. తాజా మార్గదర్శకాల్లో లబ్దిదారు వాటాను తొలగించింది . యూనిట్ వ్యవస్థాపక వ్యయంలో ప్రభుత్వ రాయితీ పోనూ, మిగతా మొత్తాన్ని బ్యాంకు నుంచి రుణంగా అందించనుంది. గత అనుభవాల దృష్ట్యా ఈ దఫా పథకం పక్కాగా అమలయ్యేలా యూనిట్లకు జియోట్యాగింగ్ చేయించనుంది. పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ అయ్యింది. లేనిదీ పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో తనిఖీ బృందాలను నియమించనుంది. స్వయం ఉపాధి రాయితీ రుణ పథ కాలకు అర్హులనుంచి దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం >>2

### మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు

## హైకోర్టులో ఊరట

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన అత్యాచారం కేసును హైకోర్టు క్వాష్ చేసింది. మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది నవంబర్‌లో తనను లైంగికంగా వేధించారని విజయవాడకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మేరుగ నాగార్జున రూ.90 లక్షలు తీసుకున్నాడని విజయవాడకు చెందిన బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. తనను శారీరంగా కూడా ఉపయోగించుకున్నారని పలుమార్లు >>2




## రేపటినుండి యధావిధిగా ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టిటిడి గతంలోలాగే ఏరోజుకారోజు దర్శన ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేయనుంది. ఈనెల 23వతేదీ గురువారం తెల్లవారుజాము నుండి ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందించనుంది. తిరుపతి ఆర్టీసిబస్టాండు సమీపంలోని శ్రీనివాసం, రైల్వేస్టేషన్ సమీపంలోని విష్ణునివాసం, అలిపిరి వద్ద వున్న భూదేవి కాంప్లెక్స్‌లోని కౌంటర్లలో గతంలో మాదిరిగానే ఈ టోకన్లు భక్తులు పొందవచ్చని టిటిడి తెలిపింది.

# వలసదారులపై ట్రంప్ కొరడా

>>నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47శాతంమంది భారతీయులే. వీరిలో 34శాతం మంది అమెరికాలో పుట్టినవారున్నారు. మిగిలినవారంతా వలసదారులే. ఈక్రమంలో ట్రంప్ నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుంది. తాత్కాలిక తీసాపై అమెరికా వెళ్లి గ్రీన్‌కార్డుకోసం వేచిచూస్తున్నవారికి పుట్టిన పిల్లలెవరికీ అమెరికా పౌరసత్వం లభించదు. ఈప్రభావం ఇపుడు భారతీయులకే ఎక్కువగా ఉంటున్నది. అమెరికాలో ఇపుడు భారతీయ తల్లితండ్రుల పిల్లలకు ఇప్పటిలా అక్కడి జన్మతఃపౌరసత్వంలభించదు. ఇప్పటికే గ్రీన్‌కార్డురాకుండా ఉన్న భారతీయ వలసదారులు వారి పిల్లలకు అక్కడి పౌరసత్వం రాకపోతే గ్రీన్‌కార్డు జారీప్రక్రియ మరింతజాప్యం అవుతుంది. అమెరికాలోజన్మించిన వారికి జన్మతఃపౌరసత్వం రాకపోతే వారికి 21 ఏళ్లు నిండిన తర్వాత తమ తల్లితండ్రులను అమెరికాకు తీసుకొస్తామని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేరు. దీనివల్ల తల్లితండ్రులు భారత్‌లో పిల్లలు అమెరికాలో ఉండాల్సి వస్తుంది. చట్టపరంగా చిక్కులు ఎదురవుతాయి. ఇక బర్త్‌టూరిజం అదృశ్యం అవుతుంది. పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించే లక్ష్యంతో ఉన్నతస్థితిలో ఉన్న అనేకమంది భారతీయ మహిళలు డెలివరీసమయానికి అమెరికా వెళ్లిపోతుంటారు. దీనినే బర్త్ టూరిజం అంటారు. ఇకపై దీనికి బ్రేకులు పడుతున్నాయి. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం అనేది ఇక లభించదు. అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థుల్లో ఎక్కువమంది భారతీయులే. ప్రత్యేకంగా ఇంజినీరింగ్, టెక్నాలజీ విబాగాల్లో ఎక్కువగా ఉంటారు. వీరిలో కొందరు ఇతర దేశాలవారిని అక్కడే వివాహంచేసుకుంటారు. ఇలాంటి వారు ఇకపై పిల్లల విషయంలో చాలా సమస్యలు ఎదుర్కొంటారు. 2011లో అమెరికా ఇమ్మిగ్రేషన్ మండలి విదలచేసిన వివరాలప్రకారం జన్మతఃపౌరసత్వం నిలిపివేస్తేప్రభావం అందరిపైనా పడుతుంది. అమెరికా ప్రజలు కూడా తమ పిల్లలు ఈదేశానికి చెందినవారే అని నిరూపించుకోవాలి. ట్రంప్ సంతకాలుచేసినా ఈ చట్టం రద్దుకు న్యాయపరమైన చిక్కులుంటాయి. రాజ్యాంగంలోని నిబంధనలు మార్చాలంటే సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. అమెరికా రాజ్యాంగానిక సవరించాలంటే హౌస్, సెనేట్‌లో మూడింట రెండొంతుల మెజార్టీ ఓట్లు అవసరం. తర్వాత రాష్ట్రాల శాసనసభల్లో నాలుగింట మూడొంతులమెజార్టీ ఆమోదించాలి. కొత్త సెనేట్‌లో డెమొక్రాట్‌లకు 47 స్థానాలుంటే రిపబ్లికన్లకు 53స్థానాలున్నాయి. మరోవైపు హౌస్‌లో డెమొక్రాట్లకు 215 స్థానాలు రిపబ్లికన్లకు 220స్థానాలున్నాయి. ఈక్రమంలో రాజ్యాంగసవరణ అంతసులువేమీ కాదు.

## మరో 27మంది మావోయిస్టులు హతం

>> గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం జరిగిన ఉదురుకాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోల మృతుల సంఖ్య 20కి చేరింది. ఇప్పటికి సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఆపరేషన్లో వెయ్యి మంది వరకు వివిధ భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు సమాచారం. ఈ ఎదురుకాల్పుల్లో మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఉన్నట్టు సమాచారం. ఈ ఉదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి మరణించినట్లు తెలుస్తోంది ఆయనపై రూ. కోటి రివార్డును గతంలో ప్రభుత్వం ప్రకటించింది. చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా. ఇంకా మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడం బాలకృష్ణ, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఉన్నట్లు రాయ్పూర్ రేంజ్ ఐజీ అమ్రేశ్ వెల్లడించారు. ఇప్పటివరకు 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామనిఅయన వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, ఎస్ఎల్టీర్, ఇన్సాస్, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టులు భద్రతా బలగాలు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయని పోలీస్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. **నక్సలిజం లేని భారత్ కు బలమైన అడుగు: కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా:** 2026 మార్చి నాటికి మావోయిస్టుల ఉనికే లేకుండా చేస్తామని, ఈ ఎన్ కౌంటర్లు నక్సలిజం రూపుమాపేందుకు మరో బలమైన అడుగు అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నక్సలిజం లేని భారత్ నిర్మిం చడంలో మన భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయి. సీఆర్పీఎఫ్, ఎస్జీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, ఒడిశా ఛత్తీస్ గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్లో నక్సలైట్లను మట్టు బెట్టారు అని ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

## మాజీ మంత్రి మెరుగు

## నాగార్జునకు హైకోర్టులో ఊరట

>> అత్యాచారం చేశాడని తెలిపింది. ఇప్పుడు తన డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. విశాఖలో ఓ గిరిజన టీచర్‌ను స్లో పాయిజన్ ద్వారా చంపేశానని.. నీదే గతి పడుతుందని మేరుగు నాగార్జున పీఏ మురళి బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. తనకు రావాలని రూ.90లక్షలను ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని.. ఫిర్యాదు చేసిన మహిళ తప్పుడు కేసు పెట్టినట్లుగా వాంగ్మూలం ఇచ్చిందని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ మహిళ కూడా నాగార్జునపై తాను తప్పుడు ఫిర్యాదు చేశానని.. పోలీసులు కేసును కొట్టేస్తే అభ్యంతరం లేదని అఫిడవిట్ దాఖలు చేశారు. కానీ ధర్మాసనం వెంటనే క్వాష్ చేయడానికి అంగీకరించలేదు. ముందు ఫిర్యాదు చేయడం ఆ తర్వాత కోర్టుకొచ్చి కేసు కొట్టే యాలని కోరడాన్ని ఈమధ్య తరచూ చూస్తు న్నామని బాధిత మహిళ కోరగానే కేసు కొట్టే యలేమని తప్పుడు ఫిర్యాదు చేసినట్ల తేలితే ఫిర్యాదుదారు కూడా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హైకోర్టు హెచ్చరించింది. పోలీసులు కూడా ఈ కేసుపై విచారణ కొనసాగించారు. అయితే మహిళ సహకరించలేదు. దీంతో పోలీసులు కూడా దర్యాప్తు చేయడానికి ఏమీ లేకపోయింది. చివరికి హైకోర్టు కేసును క్వాష్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## 'స్వయం ఉపాధి'లో మార్పులు

>> ఆన్‌లైన్ బెనిఫిషియరీ మానిటరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే వెబ్ పోర్టల్‌ను రూపొందించింది. దీనిద్వారా గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో సొంతంగానూ దరఖాస్తు చేసుకోవచ్చు . లబ్దిదారుల ఎంపిక బాధ్యతను ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్లకు అప్పగించింది. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఇందుకు సహకరిస్తారు. దరఖాస్తుల పరిశీలనలో ఎవరైనా అనర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన వారు డాక్యుమెంటేషన్ కోసం బ్యాంకర్ల చుట్టూ తిరగకుండా మొత్తం ప్రక్రియ ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలోనే పూర్తి చేయనున్నారు. ఎంపికైన లబ్దిదారుల రాయితీ మొత్తాన్ని ప్రభుత్వం సంబంధిత బ్యాంకులకు జమ చేయనుంది. యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన డాక్యుమెంట్లను లబ్దిదారులు బ్యాంకుకు సమర్పించిన వెంటనే వారు కొనుగోలు చేసిన దుకాణానికి రాయితీ బ్యాంకు రుణం మొత్తం జమ చేయనున్నారు. యూనిట్లు మంజూరైన తర్వాత నియోజకవర్గ స్థాయిలో మేళాలు నిర్వహించి అందజేస్తారు. లబ్దిదారుల సకాలంలో బ్యాంకు రుణ వాయిదాల చెల్లింపును పర్యవేక్షించే బాధ్యతను గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిలో ఒకరికి అప్పగించనున్నారు.

# 100 దేశాల్లో తెలుగువారు

>> కత కలిగిన నాయకుడు మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. **స్వర్ణాంధ్ర 2047 విజన్:** స్వర్ణాంధ్ర - 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (బిలిది) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్‌టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించనని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది, పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లుభయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర్ణయాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు. మిషన్ మోడ్‌లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు : సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్‌మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి 500 లీజూ పునరుత్పాదక విద్యుత్‌ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు. భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధాన మంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

**ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు**

ప్రజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్‌వెహికల్‌ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు మద్దతు**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పేదరికం, సమాజంలో అసమా నతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జనసేనకు గాజు గ్లాస్ గుర్తును రిజర్వు చేసిన ఎన్నికల సంఘం



**విజయవాడ,.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కు లేఖ పంపించింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకుంది. జనసేన పార్టీని పవన్ కల్యాణ్ 2014లో స్థాపించారు. అప్పుడు జరిగిన ఎన్నికలలో జనసేన నేరుగా పోటీ చేయకుండా ఇతర పార్టీలకు మద్దతిచ్చింది. 2019 ఎన్నికలలో పోటీ చేసిన జనసేన ఒక సీటు గెలుచుకుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసి అన్ని స్థానాల్లో గెలుపొంది రికార్డ్ సాధించింది.

# అమరావతికి సిఐఐ సెంటర్

>> న్నామని తెలిపారు. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీఏపీ జెన్‌కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాయని చెప్పారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో విద్యుత్ ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. సుదీర్ఘమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నా యన్నారు. ఈవీ వాహనాలు ఉత్పత్తి చేసేందుకు ఏపీ ప్రోత్సా హకాలు అందిస్తుందని భరోసానిచ్చారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌరఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని వెల్లడించారు. అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలని, ఓవైపు పర్యావరణాన్ని సంరక్షిస్తూనే ఈ విద్యుత్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాల్సి ఉందని సూచించారు. రాష్ట్రంలో ఆర్గానిక్ వ్యవసాయంపైనా దృష్టి పెట్టామని చంద్రబాబు తెలిపారు. గ్లోబల్ కమ్యూనిటీ కోసం ఏపీ ఓ మంచి మోడల్ అవుతుందని అన్నారు. విధాన రూపకర్తగా ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడుతూనే పరిశ్రమలకూ ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్విస్తున్నానన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సేవలు అందించాలని సీఎం చంద్రబాబు ఆశించారు. భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాల న్నారు సీఎం చంద్రబాబు. పీ4 మోడల్ ద్వారా సమాజంలో ఊహించని మార్పులు వస్తాయని మనసులోని మాట వెల్లడించారు. దీని ద్వారా అసమానతలు తగ్గుతాయ న్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయులు వ్యాపారంలో బాగా రాణిస్తారని, ఆ లక్షణాలు వారిలో పుష్కలంగా ఉన్నాయన్నారు. మీ అందర్నీ చూస్తుంటే తనకు నమ్మకం పెరిగిందని, భవిష్యత్‌లో నా కలలు నిజమవు తాయన్నారు సీఎం. హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. 25 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రెండున్నర దశాబ్దాల కిందట బిల్ గేట్స్ ద్వారా ఐటీ సేవలు తీసుకొచ్చామన్న సీఎం, త ద్వారా రూపు రేఖలు మారిపోయాయని వివరించారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాలు లాబీలో ఏర్పాటు చేసిన నెట్ వర్కింగ్ డిన్నర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. ఇక రెండవ రోజు కార్యక్రమంలోను తనను కలుసుకున్న తెలుగుసంఘాల వారితో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండుసార్లు విఫలం అయినా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారంటూ జ్యూరిచ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం. నిత్యస్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగు జాతి కోసమే తపనపడుతుంద్ది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపుచ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమయంలో మీరు పోరాడిన తీరు నేను చూశాను.. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా అనిపించింది. 53 రోజుల పాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధికారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లు చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు. ఇది నా జీవితంలో మర్చిపోలేను అన్నారు.



పట్టుబడిన గంజాయితో నిందితులను చూపుతున్న పోలీసులు

## చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద 218 కిలోల గంజాయి పట్టివేత

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు సమీపంలోని జాతీయ రహదారి-65పై గల జిఎంఆర్ టోల్‌ప్లాజా వద్ద మంగళవారం అక్రమంగా 218 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న రెండు కార్లను గుర్తించి పోలీసులు వాటిని స్వాధీనపర్చుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది. ఈక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పర్యవేక్షణలో రూరల్ డిసిపి కెఎం మహేశ్వరరాజు, నందిగామ ఏసిపి పిబిజె తిలక్ సూచనలతో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ వారి సిబ్బంది కలిసి చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేస్తుండగా దాదాపు రూ.30 లక్షల విలువైన గంజాయిని గుర్తించారు. నిందితులు అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం టెన్న భూపాల పట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33), అనుమాల ప్రసాద్ (55), అదేజిల్లా అదే మండలంలోని మరుపాక గ్రామా నికి చెందిన తలారి రమణ (29), నర్సీపట్నం మండలం పాత బైపురెడ్డి గ్రామానికి చెందిన బైపురెడ్డి ఎల్లయ్య (31)ను అరెస్ట్‌చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా వత్సవాయి, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులను అభినందించారు.

# 25మంది ఐఎఎస్‌ల బదలీ

>> కల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బుడితి రాజశేఖర్ కు ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కొనసాగిస్తూ అగ్రికల్చర్, సెరీకల్చర్ బాధ్యలు అప్పగించారు. పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ డిపార్టుమెంట్‌కు కె సునీతను ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్‌గా జీ వాణి మోహన్, ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగా పీయూష్ కుమార్ ను నియమించారు. అత్యంత కీలకమైన జీఏడీ పొలిటికల్ బాధ్యతలను ముఖేష్ కుమార్ మీనాకు అప్పగించారు. సురేష్ కుమార్‌కు సీఆర్డీఏ కమిషనర్ గా నియమితులైన కన్నబాబు నిర్వహించిన బాధ్యతలన్నీ అప్పగించారు. సెలవులో ఉండి తాజాగా రిపోర్టు చేసిన సౌరభ్ గౌర్ ను సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ గా నియమించారు. కోన శశిధర్ ను హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెక్రటరీగా నియమించారు. సీఆర్డీఏ కమిషనర్ గా బదిలీ చేసిన కాటమనేని భాస్కర్ కు ఐటీసీ అండ్ ఈ సెక్రటరీగా, ఆర్టీజీఎస్, గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం బాధ్యతలను కూడా ఇచ్చారు. వాకాటి కరుణను సెర్ప్ సీఈవోగా, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రటరీగా యువరాజ్, ముడా వత్ ఎంనాయక్‌కు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సెక్రటరీగా నియమించారు. పవన్ కుమార్ కు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. శేషగిరిబాబు కార్మిక శాఖ కమిషనర్ గా, వాడ్రేవు వినయ్ చంద్ ఎండోమెంట్ రెవి న్యూ సెక్రటరీగా పోస్టింగు పొందారు. వీరపాండియన్ ఫ్యామిలీ అండ్ హెల్త్ కమిషనర్ , హరి నారాయణ స్టాంప్స్ డిపార్టుమెంట్ ఐజీగా, గిరిశను ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా , పాతంశెట్టి రవి సుభాష్ ను ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోగా నియమించారు.

## రాష్ట్రంలో వివిధ జిల్లాలకు బిజెపి చీఫ్‌ల ఎన్నిక

>> డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షునిగా అడబబాల సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పిక్కి నాగేంద్ర, పశ్చిమగోదావరి జిల్లా జనంపూడి శ్రీదేవి. ఏలూరు జిల్లా అధ్యక్షునగా చౌటపల్లి విక్రమ్ కిశోర్, ఎన్టీఆర్ జల్లా అడ్డూరి శ్రీరామ్, గుంటూరు జిల్లా చెరుకూరి తిరుపతి రావు,పల్నాడు జిల్లా, ఏలూరి వెంకట మారుతి శశికుమార్, ఒంగోలు జిల్లా సెగ్గం శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా శ్రీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, తిరుపతి జిల్లా సామంచి శ్రీనివాసరావు, అన్నమయ్య జిల్లా వసంత సాయిలోకేష్. చిత్తూరు జిల్లా సూరపనేని జగదీశ్వర్‌నాయుడు, కడప జిల్లా ఒంగిటి వెంకట సుబ్బారెడ్డి, సత్యసాయి జిల్లా గోరంట్ల మోహన్ శేఖర్, అనంగపూర్ జిల్లా కొనకొండ రాజేష్, కర్నూలు జిల్లా బాపురం రామకృష్ణ పరమహంస, నంద్యాల జిల్లా అభిరుచి మధులు ఎన్నికయ్యారు.

### వారం - వర్జ్యం

తేది : 22-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.3.19
స్వాతి రా.2.33
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.మ.12.04-12.49
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా కొత్త విశేషాలేవీ చోటుచేసుకోవు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** పాత సమస్యలు కొత్త, కోణంలో తారసపడతాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:**జమా ఖర్చులను ఎప్పటి కప్పుడు సరిచూసుకుంటారు. నేర్పుగా ఆర్థిక సర్దుబాట్లను చేసుకోగలుగుతారు.

**కర్కాటకం :** పుకార్లు ప్రచారంలో ఉంటాయి. వ్యక్తిగత హోదాకు మాత్రం మచ్చఏర్పడదు.

**సింహం:**ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో ముఖాముఖి చర్చించవలసిన రావడం నొప్పిగా పరిణమిస్తుంది

**కన్య :** రాబడి కన్నా ఖర్చులు అధికంగా ఉంటాయి. నూతన కార్యక్రమాలను వాయిదా వేయడం మంచిది.

**తుల :** వస్త్ర వ్యాపారస్తులు, ఫైనాన్స్ రంగంలోని వారు మెలుకువతో వ్యవహరించవలసి ఉంటుంది.

**వృశ్చికం:**మీ మనస్సులోని భావాలను ఇతరులకు తెలియని వ్వకండి. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు:** చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి


**మకరం:** పనులు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**కుంభం:** భగవంతుని మీద భారం వేసి మీ శక్తికి మించిన నిర్ణయాలను అమలుచేస్తారు.


**మీనం :** ఇతరుల అతిజోక్యం వలన కుటుంబ కలహాలు ఏర్పడే సూచనలు. ఉన్నాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఫ్లెమింగో సంబరాల్లో హైలైట్‌గా మంగ్లీ



**సూళ్లూరుపేట, జనవరి 21 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట కేంద్రంగా మూడురోజులు పాటు నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ సంబరాల్లో ప్రముఖ నేపథ్య గాయని మంగ్లీ హైలైట్‌గా నిలిచారు. సోమవారం రాత్రి ఆమె సూళ్లూరుపేట జూనియర్ కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రెండున్నర గంటల సేపు ఆమె తన వైవిధ్యమైన పాటలతో ప్రేక్షకులను ఉర్రూ తలూగించారు. తెలంగాణ యాసతో మంగ్లీ పాడిన పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన కనిపించింది. అలాగే మూడురోజుల పాటు నేలపట్టు, పులికాట్, బివిపాలెంలకు సందర్శకుల తాకిడి ఎక్కువయింది. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తదితరులు నేలపట్టు, అటకానితిప్ప, బివిపాలెంలలో సందర్శించి సందర్శకులను ఉత్తేజపరిచారు.



ఫ్లెమింగో ఫెస్టివల్ పోటెత్తిన సందర్శకులు

## డిప్యూటీ సిఎం అంశాన్ని ఆపేయండి

### కార్యకర్తలతో జనసేన అధిష్ఠానం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో డిప్యూటీ సీఎం వస్తున్నారనే అంశం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. కూటమి ప్రభుత్వ పాలన ప్రశాంతంగా కొనసాగుతున్న తరుణంలోనారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ కొందరు టీడీపీ నేతలు చేసిన డిమాండ్ చర్చనీయాంశంగా మారింది. ఈ డిమాండ్ లేవనెత్తుతున్న టీడీపీ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో జనసేన నేతలు కూడా సీన్ లోకి ఎంటర్ అయ్యారు. లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పు లేదని... తమకు కూడా పవన్ ను సీఎంగా చూడాలని ఉందని వారు కౌంటర్ అటాక్ ఇచ్చారు. దీంతో విషయం హద్దులు దాటుందనే అంశాన్ని జనసేన,టీడీపీ అధినాయకత్వం గుర్తించింది.తక్షణం ఈ వ్యవహారానికి చెక్ పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఈ అంశంపై దృష్టి సారించిన టీడీపీ హైకమాండ్ వివాదానికి ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంది. ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే అంశంపై జనసేన కేంద్ర కార్యాలయం కూడా స్పందించింది. డిప్యూటీ సీఎం అంశంపై జనసేన నేతలు, కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఇటువంటి ప్రకటనలను ఆపేయాలని ఆదేశించింది.

## న్యాయసేవాధికార సంస్థ ఇసిగా జస్టిస్ తిల్హరీ



**విజయవాడ జనవరి 21 ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులనిచ్చింది. హైకోర్టులో సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్న న్యాయమూర్తిని ఈసీగా నామినేట్ చేయడం సంప్రదాయంగా వస్తోంది. హైకోర్టుసీజేను సంప్రదించాక ఈసీని గవర్నర్ నామినేట్ చేస్తారు. ఇప్పటివరకు ఈసీగా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ నరేందర్ పదోన్నతిపై ఉత్తరాఖండ్ సీజేగా వెళ్లారు.

# సిఎంఎలో ఎంజెపి విద్యార్థుల ప్రతిభ



**సచివాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** సీఎంఏ (సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెనీస్) ఫౌండేషన్ పరీక్షల్లో ఎంజేపి గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పరీక్షకు 104మంది విద్యార్థులు హాజరవ్వగా, 97మంది విద్యార్థులు హాజరవ్వగా, 97మంది ఉతీర్ణత సాధించారు. రాష్ట్రంలో 18ఎంజేపి గురుకుల కళాశాలలకు చెందిన 104మంది విద్యార్థులు సీఎంఏ ఫౌండేషన్ పరీక్షలకు సిద్ధమయ్యారు. వారికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యా సంస్థ ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందజేసింది. విద్యార్థులకు పలు అంశాల్లో ఎంజేపి కళాశాలల సిబ్బంది సలహాలు సూచనలు కూడా అందజేశారు. ఇటీవల విడుదలైన సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో 104మంది విద్యార్థులకు గాను 97మంది ఉత్తీర్ణత సాధించారు. వారంతా సీఎంఏ

### 97మంది ఉత్తీర్ణత

### - మంత్రి సవిత హర్షం

ఇంటర్మీడియట్ అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో గట్టెక్కితే సీఎంఏ ఫైనల్ చేరుకోనున్నారు. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రైవేటు కంపెనీల్లో రూ.30నుంచి రూ.40వేల ప్యాకేజీ లభించే అవకాశముంది. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో 97మంది ఎంజేపి గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసిన రావూస్‌కు, కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు ఆమె అభినందనలు తెలియజేశారు. బిసి విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అత్యుత్తమ స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బిసి గురుకుల పాఠశాల, కళాశాల్లో అత్యుత్తమ విద్య అందిస్తున్నారనడానికి ఎంజేపి గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభే ఇందుకు నిదర్శనమని మంత్రి సవిత పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## అందరికీ శుభాలు కలగాలి

### - దేవుని దర్శనం ఆనందం కలిగించింది - తిరుమలలో సినీప్రముఖులు



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని సినీనటి సంయుక్త, పూరీజగన్నాథ్ కుమారుడు ఆకాశ్‌పూరీ, గాయని మంగ్లీ, ఎమ్మెల్యే విజయశ్రీ ఆకాంక్షించారు. తిరుమల ఆలయంలో ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. మంగళవారం ఉదయం వేర్వేరుగా వీళ్ళంతా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జాతీయ పోటీల్లో రాష్ట్రం సత్తా చాటాలి

### - శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈనెల 28నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగే 38వ జాతీయ క్రీడాపోటీల్లో ఏపీ క్రీడాకారులు సత్తాచాటాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. విజయవాడ గుణదలలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో ఓల్గా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 38వ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించనున్న ఆర్చరీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని అభినందనలు తెలియజేశారు. అనంతరం కృష్ణానదిలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీచ్ కబడ్డీ కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచిందని, క్రీడా ప్రోత్సాహకాలను భారీగా పెంచిందని వివరించారు. ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా క్రీడాకారులకు ప్రయోజనకరంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడావసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను విస్తరింపజేయాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయ పోటీలకు సిద్ధమవుతున్న అథ్లెటిక్స్ మోడ్రన్ పెంటాథ్లన్ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు గారు సోమవారం కలిసి అభినందించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ 38వ జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనే లక్ష్యంగా, ప్రథమస్థానమే ధ్యేయంగా క్రీడాకారులు రాణించాలని సూచించారు. ఏపీకి అత్యధిక పతకాలు సాధించి దేశ వ్యాప్తంగా రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను ఇనుమడింప చేయాలన్నారు. క్రీడాకారుల భవితకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని శాప్ ఛైర్మన్ ఆకాంక్షించారు.

## గ్రూప్1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఎపిపిఎస్సీ విడుదల

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రూప్1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఈ ఏడాది మే 3 నుంచి 9వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ పరీక్షలు ఉదయం10.00 గంటల నుంచి మధ్యాహ్నం1.00 గంట వరకు జరుగుతాయని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

**గ్రూప్ 1 మెయిన్స్ నిర్వహించే తేదీలు**

మే 3వ తేదీ : తెలుగు
మే 4వ తేదీ : ఇంగ్లీష్
మే 5వ తేదీ: పేపర్ 1 జనరల్ ఎస్సే
మే 6వ తేదీ: పేపర్ 2 హిస్టరీ, కల్చరల్
మే 7వ తేదీ: పేపర్ 3 పాలిటీ, లా
మే 8వ తేదీ: ఎకానమీ
మే 9వ తేదీ: సైన్స్, టెక్నాలజీ పరీక్షలను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏపీపీఎస్సీ సైట్‌లో తెలుసుకోవచ్చు.

## వీరజవాన్ కార్తీక్ వీరమరణం

### సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో రాష్ట్రానికి చెందిన జవాన్ మృతి

### - కార్తీక్ మృతి వార్త కలచివేసిందన్న సిఎం చంద్రబాబు

### - అతని ధైర్యసాహసాలకు శాల్యూట్ అన్న మాజీ సిఎం జగన్

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్‌లు "ఎక్స్" వేదిక వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# 'పట్టు విడిచి' 'జట్టు'లో కలసి..

### - పట్టు శాఖ నుండి మావోయిజం వైపు చలపతి అడుగులు

### - ఎన్‌కౌంటర్‌లో కేంద్రకమిటి సభ్యుడు చలపతి మృతి

**తవణంపల్లె, జనవరి 21 ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ యామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ సుధ, అలియాస్ చలపతి(62) మృతి చెందడంతో చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని మత్యం పైపల్లె గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన చలపతి స్వగ్రామం మత్యం పైపల్లె గ్రామం కావడం గమనార్హం. ఇతని నేపథ్యం గురించి వివరాల్లోకి వెళితే... మత్యం పైపల్లె గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబానికి చెందిన రామచంద్రారెడ్డి లక్ష్మమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. ఇందులో శివలింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు మొదటి, ద్వితీయ సంతానం కాగా చలపతిరెడ్డి మూడవ సంతానం. ఇతను 10వ తరగతి వరకు బంగారుపాళ్యంలో తాతగారి ఇంట్లోనే వుంటూ అక్కడి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించారు. అనంతరం చిత్తూరులో ఇంటర్మీడియేట్‌లో సిరికల్చర్ ఒకేషనల్ కోర్సు చదివారు. అనంతరం అక్కడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిరికల్చర్ టెక్నాలజి పూర్తి చేసి విజయనగరం జిల్లాలో ఉద్యోగంలో చేరినట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. ఉద్యోగంలో చేరిన తొలినాళ్ళలేనే మావోయిజం పైపు మొగ్గు చూపుతూ నక్సలైట్లతో పరిచయాలు పెంచుకున్నారు. దీనితో సిరికల్చర్ ఉద్యోగంను వదిలి నక్సల్ బరి వైపు మొగ్గు చూపుతూ పూర్తిస్థాయిలో మావోయిస్టు పార్టీలో చేరిపోయారు. అనంతరం దశల వారిగా కేంద్ర కమిటి సభ్యుడు స్థాయికి ఎదిగారు. దండకారణ్యం కేంద్రంగా ఈయన మావోయిస్టు కార్యకలాపాలను సాగించినట్లు తెలుస్తోంది. నక్సలైట్‌గా మారినప్పటి నుండి ఒక్కసారి కూడా స్వగ్రామానికి రాలేదని గ్రామస్థులు, బంధువులు తెలిపారు. ఇదిలా వుండగా 2003 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అలిపిరి వద్ద జరిగిన బాంబ్ దాడి ఘటనలో చలపతి కీలక భూమిక పోషించారు. దీనితో అతనిపై ప్రభుత్వం కోటి రూపాయలు రివార్డు ప్రకటించింది. చలపతి గత కొన్నేళ్ళ క్రితం చత్తీస్‌ఘడ్ వద్ద జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారన్న వార్తలు వచ్చినప్పటికి అది వాస్తవం కాదని పోలీసులు తేల్చారు. ఈనేపథ్యంలో చత్తీస్‌ఘడ్-ఒరిస్సా సరిహద్దులో ప్రత్యేక పోలీసులు చేపట్టిన చర్చ్ ఆపరేషన్‌లో పోలీసుల కాల్పుల్లో 20 మంది వరకు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఇందులో మావోయిస్టు కేంద్ర కమిటి సభ్యుడు మత్యం పైపల్లెకు చెందిన చలపతిరెడ్డి మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించడంతో మత్యం పైపల్లెతో పాటు తవణంపల్లె మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈనేపథ్యంలో చలపతికి చెందిన వివరాలు సేకరించడానికి మీడియా, పోలీసులు పైపల్లె గ్రామానికి పరుగులు పెట్టారు. అయితే చలపతికి చెందిన వివరాలు ఈతరం వారికి అంతగా తెలియకపోవడంతో చలపతి సమాకాలికులు మాత్రం ఆయన గురించి సమాచారం అందించారు. ప్రస్తుతం మృతుడు చలపతి పెద్దఅన్న శివలింగారెడ్డి మృతి చెందడంతో ఆయన కుమారుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి కుటుంబం మాత్రం గ్రామంలో నివసిస్తోంది. రెండవ సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం మదనపల్లెలోనే స్థిరపడ్డారు. ఘటన గురించి మండలం తీవ్రస్థాయితో చర్చించుకోవడం గమనార్హం.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు మా సమస్యలుగా భావిస్తా

### - ఎపి ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ

### - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ,.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు పీఆర్సీ వివిధ దశల్లో ఉందని దానిపై త్వరలోనే ముఖ్యమంత్రి సమక్షంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం వెన్యూ కన్వెన్షన్ హాల్లో విద్యుత్ ఉద్యోగులు (ఏపీఎస్‌ఈబీ) ఏర్పాటు చేసిన డైరీ 2025, క్యాలెండర్ ప్రారంభ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఏపీఎస్‌ఈబీ ఉద్యోగులు డైరీ 2025ని మంత్రి ఆవిష్కరించారు. క్యాలెండర్ ను ఏపీ జెన్ కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఇంజనీర్లు సంస్థ మనుగడ కోసం రాత్రింభవళ్లు పనిచేస్తారని కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ అని అన్నారు. జిల్లాల్లో ఏఈలు, లైన్లమెన్ల సిబ్బంది కొరత ఉందని దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయినా విద్యుత్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ కోసం పనిచేస్తున్నారన్నారు. వేరే రాష్ట్రాల విద్యుత్ బోర్డుల కన్నా మన రాష్ట్ర విద్యుత్ బోర్డు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని, ఉద్యోగులు కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారన్నారు. విద్యుత్ సిబ్బంది 24 గంటలూ పనిచేసి రాష్ట్రానికి నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నారన్నారు. రాత్రనక, పగలనక పనిచేస్తున్నారని, విజయవాడ వరదల్లో నేను వారి పనితనాన్ని ప్రత్యక్షంగా చూసానన్నారు. విజయవాడ వరదల్లో బాధితులకు అండగా ఉంటూనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రూ. 10 కోట్ల ను ముందుగా విద్యుత్ ఉద్యోగులు విరాళంగా అందించారన్నారు. వివిధ శాఖల సిబ్బంది దాన్ని స్ఫూర్తిగా తీసుకుని వరద బాధితులకు విరాళాలు అందించారన్నారు. ప్రతి ఏడాది పవర్ సెక్టార్ లో 67 శాతం పెరుగుదల కనిపిస్తుందన్నారు. ఇటీవల రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువ అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి పెట్టుబడులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను చూసి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తీసుకురావడానిక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మన సంస్థ నుంచి కూడా 7 నుంచి 8 గిగా వాట్ల ఉత్పత్తి చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగుల తెలియజేసిన సమస్యలను పరిశీలిస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని అంతేకాకుండా ప్రజలకు ఇంకా మెరుగైన విద్యుత్ సర్వీస్ లను అందించేందుకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



- ఎపిపిఎస్ఇబి ఉద్యోగుల డైరీని మంత్రి ఆవిష్కరించిన మంత్రి

# మైనారిటీల ఈద్‌గాహ్ అభివృద్ధికి చర్యలు

### రంజాన్ కల్లా పనులు పూర్తి కావాలి - రూ.50లక్షలు మొదటి విడత నిధులకు సుముఖత

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రచారంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న జామియా మస్‌జిద్‌కు సంబంధించిన ఈద్‌గాహ్‌లో బక్రీద్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ ప్రాంతాన్ని స్వర్గ తుల్యం చేస్తామని(జన్నత్ బనాదూంగా) అంటూ భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన మంగళవారం విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఈదుల గుంటలో ఉన్న ఈద్‌గాహ్ అభివృద్ధికి సంబంధించి క్షేత్ర స్థాయిలో అధికారులు తెలుగుదేశం నాయకులు, మత పెద్దలతో కలిసి పర్యటించి ఏం అభివృద్ధి చేయాలనే అంశంపై పరిశీలించారు. ఇక్కడ రంజాన్, బక్రీద్ పండగలకు నమాజులు ఆచరించటానికి ఎండలు, వానలుతో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ప్రశాంత వాతావరణంలో నమాజులు ఆచరించటానికి అనుకూల వాతావరణం కల్పించుటకు చేపట్టాల్సిన అభివృద్ధిని గురించి సమీక్షించారు. అయితే ఈద్‌గాహ్ పరిసరాలు ముళ్ళ పొదలు, పిచ్చిమొక్కలతో నిండి ఉందన్నారు. అంతేకాక ఈ ఆవరణలోనే షాదీమహల్ ఉంది. ఇక్కడ పరిశీలించిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మత పెద్దలతో సమీక్షించారు. ప్రహరీ గోడ నిర్మించండి: షాదీమహల్ బాగు చేయండి: ఎంఎల్ఏ క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాగా మసీదు కమిటి సభ్యులు ముతవల్లి అక్రం సాహెబ్, అంజద్, మసీదు మత గురువు రేహాన్ సాహెబ్‌లు అభ్యర్థిస్తూ ప్రహరీ గోడను నిర్మించి ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలన్నారు. అంతేకాక నమాజులు ఆచరించటానికి అనుకూల వాతావరణం చుట్టు ఆహ్లాదకరంగా పచ్చని చెట్లను పెంచాలని అందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అంతేకాక ఇక్కడ షాదీమహల్‌ను మీ తండ్రి గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా ఉన్నపుడు నిర్మించారని కానీ ఇక్కడ కనీస సదుపాయాల్లేదని, మౌళిక సదుపాయాలతో పాటు ఆధునిక కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని షాదీమహల్‌కు వంటశాల లేదన్నారు. మత పెద్దల అభ్యర్థనను విన్న శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మొదటి విడతలో కొన్ని పనులు చేపట్టుటకు రూ.50లక్షలుకేటాయించగలమన్నారు. అంతేకాక ఈద్‌గాహ్ మొత్తం ఎంత స్థలంలో ఉందో సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రహారి గోడ వరకు పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు తమ వద్ద ఉన్న జెసిబిలతో పరిశుభ్రం చేయాలన్నారు.

మొదటి విడతలో ఈద్‌గాహన్‌లో ఆహ్లాదకరవాతావరణంతో పాటు గోడను బాగు చేయగలమన్నారు. రెండవ దశలో షాదీమహల్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముస్లింలకు అవసరమైన సదుపాయాలతో షాదీమహల్‌ను నిర్మిస్తామని భరోసా ఇచ్చారు.

## కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం దుకాణాలు ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు ఆబ్కారీ శాఖ జిల్లాలవారీగా 335 మద్యం దుకాణాలు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో శెట్టిబలిజ, శ్రీశయన, ఈడిగ, గౌడ, యాత, గౌడ్, శెగిడి, గౌండ్ల, గామల్ల కులాల వారు ఉన్నారు. వీరితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉండే సొండి కులస్థులకు 4 దుకాణాలను కేటాయిస్తారు. అదేవిధంగా ఏ జిల్లాలో ఏ ఉప కులానికి ఎన్ని షాపులు కేటాయించాలో కూడా నిర్ణయించారు. అందులో ముఖ్యాంశాలు ఇవే. మరోవైపు త్వరలోనే ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ గీత కార్మిక కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాలకు ఆర్ఈటీ రూపంలో వసూలు చేసే లైసెన్స్ రుసుము అన్ రిజర్వుడ్ దుకాణాల లైసెన్సు ఫీజులో సగం మాత్రమే ఉంటుంది. అన్ రిజర్వుడ్ కేటగిరీలో ఉన్న దుకాణాలకు ఆయా ప్రాంతాల జనాభాను బట్టి రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకూ లైసెన్సు రుసుము వసూలు చేస్తున్నారు. కానీ గీత కార్మికుల కోసం కేటాయించిన దుకాణాలకు మాత్రం అందులో సగం రూ.25 లక్షల నుంచి రూ.42.50 లక్షలు మాత్రమే ఉండనుంది.

# నేర రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

### - మీడియా సమావేశంలో డిజిపి ద్వారకా తిరుమలరావు



**సత్యసాయి జిల్లా, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో డిజిపి మీడియాతో మాట్లాడారు. ఇటీవల జిల్లా పోలీసు అధికారులు విడుదల చేసిన శాంతిభద్రతలు.. నేర నివేదిక 2024 ప్రకారం జిల్లాలో అన్ని రకాల నేరాలు దాదాపు తగ్గాయన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ ఆట కట్టించడంతో పాటు ఆర్థిక నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా చాలావరకు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఫలితంగా బాధితులు సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తుండడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు సైబర్ నేరగాళ్ల పాలు అవుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆన్లైన్ బ్యాంకింగ్ కార్యకలాపాలు విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ప్రధానంగా పాస్ పోర్టు, ఆధార్ నంబర్లు వంటి వాటి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటిపి చెప్పమని ఫోన్ వస్తే.. అసలు స్పందించవద్దని డీజీపీ తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక వీడియోలు, ఆడియోల రూపంలోనూ, విద్యాసంస్థల్లో, ప్రత్యేక సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం వల్ల, రాంగ్ డైరెక్షన్, అధిక వేగం తదితర కారణాలవల్ల ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వార్త

కొంతమందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడేవారు కాదు.

-ఫ్రాంక్లిన్

# శిక్ష సహేతుకమేనా?


దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అత్యాచారం, హత్యకేసులో శిక్షలు విధిస్తూ తీర్పు వెలువడింది. నిందితుడిని దోషిగా ప్రకటించిజీవిత ఖైదు శిక్ష వేస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. కానీ దానికి సంబంధించిన 172పేజీల తీర్పులోన్యాయమూర్తి వ్యక్తంచేసినఅభిప్రాయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా ఉన్నాయి. న్యాయమూర్తిగా ఉన్నవారికి నిందితుడుదోషా? కాదా!! అన్న సంశయాలు తలెత్తగానే తన ముందున్న సాక్ష్యాధారాలు వాస్తవలోకంలోకి తీసుకుపోతాయి. సాక్ష్యాధారాలను బట్టి నేర నిర్ధారణ జరిగిపోయింది. దోషికి జీవితకాలం జైల్లో ఉండే విధంగా సియల్దాలోని అదనపు జిల్లా జడ్జి తీర్పు ప్రకటించారు. అతనికి మరణశిక్షకాకుండా జీవిత ఖైదు ప్రకటించడం, మరణశిక్ష విధించడానికిన్యాయ సూత్రాలు అనుమతించడం లేదన్న వివరణ సభ్య సమాజం రుచించడం లేదు. అతను అత్యాచారం, హత్యలో దోషి అని నిర్ద్వంద్వంగా ప్రకటిస్తూనే మరణశిక్ష విధింపునకు అవసరమైన లక్షణాలులేవని ప్రకటించడం సామాన్య ప్రజానీకానికి అంతుబట్టడం లేదు. ముద్దాయికి మానవ సమాజంలో జీవించే హక్కు లేదనే విషయాన్ని స్పష్టం చేస్తూ జీవితాంతం శిక్షజైలులో గడిపే విధించిన న్యాయస్థానం ప్రస్తుతం తమముందున్న కేసు అత్యంత అరుదైనది కాదని సరిపుచ్చుకున్నారు. కోల్‌కత్తాలో ఈ ఉదంతం జరిగినప్పుడే నిందితుడిని పట్టుకుని ఉరితీయాలని, విద్యార్థులు, డాక్టర్లు తదితర సభ్య సమాజం గొంతెత్తి అరిచింది. బాధ్యులైన వారికి శిక్షలువేయాలన్న డిమాండ్‌తో నిరసనలు, ధర్నాలు చేసారు. చెప్పాలంటే మహిళా లోకం ఆక్రందించింది. తీరా ఆ వ్యక్తిదోషిగా తేలాక అందరూ కోరినట్లుగా, భావించినట్లుగా ఉరిశిక్షవేస్తే బాగుంటుందనుకున్నారు. కానీ న్యాయవ్యవస్థలో కీలకంగాఉండేవారు సామాజిక స్థితిగతులు కాలమాన పరిస్థితులు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందనే విషయంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేది. దేశవ్యాప్తంగా ఎంతో సంచలనం సృష్టించిన ఈ కేసును కేవలం సాధారణ తీర్పుతో నీరుగార్చారని, నేర తీవ్రతను బట్టి కాక, న్యాయ నిబంధనలకు సరిపోవంటూ దోషికి మరణించే వరకూ జీవించే అవకాశం కల్పించడమే విస్మయపరిచింది. తీర్పులో క్షణికావేశంలో నేరంచేశాడని, బాధితురాలిపై అతనికి వ్యక్తిగత ద్వేషాలేమీ లేదని, నిందితుడికి నేర చరిత్ర లేదని తేల్చిపారేసారు. హత్యలు క్షణికావేశంలో జరగచ్చు. కానీ ఒంటరి మహిళపై అత్యాచారానికి తెగబడడం కామోద్రేకమే. అదీగాక స్త్రీ నిర్భలత్వాన్ని ఆసరాగా చేసుకునే చులకన భావమే తప్పఏవిధంగానూ క్షణికావేశంగా అభివర్ణించలేం. ఆడవాళ్ల మీద జరిగే ఏ రకమైన అత్యాచారమైనా అదివారి బలహీనతను ఆసరాగా తీసుకునేదని ప్రతి ఒక్కరికీ తెలిసిందే. భాష్యాలు ఎన్నైనా, ఎన్ని రకాలుగానైనా చెప్పచ్చు. వారు నమ్మిన మేరకేశిక్షను విధించే వెసులుబాటు ఉండచ్చు. కాదనలేం. అందుకే కింది కోర్టు ఇచ్చేతీర్పును పై కోర్టు, అది ఇచ్చే తీర్పును ఆపై కోర్టు మార్చచ్చు. కొత్త కొత్త భావనలకు, భాష్యాలు వ్యక్తం చేయచ్చు. కానీ ప్రస్తుత తీర్పులో సమాజానికి ఎలాంటి సంకేతం ఇస్తున్నారో కూడా ఆలోచించాలి. క్షణికావేశంలో చేసిన హత్యాచారమని, ఇదేమీ అరుదైనది కాదనడంఅంటే సమాజంలో ఇలాంటివి సర్వసాధారణమైనవేనన్న అభిప్రాయం స్ఫురిస్తోంది. అత్యాచారమంటే అదొక మానసిక క్రూరత్వం. ఇక్కడ సందేహాలబ్దికి ఆస్కారమే లేదు. సమాజ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నేరాల విజృంభణకు, ఆస్కారమేలేని విధంగా శిక్షలు హెచ్చరికగా ఉంచాల్సిన బాధ్యత న్యాయ పాలికలపై ఉంది. గతంలో నేర చరిత్ర లేదంటే ప్రథమ తప్పు అనుకోవాలా? ప్రథమ తప్పుకు చట్టంలో ఏదైనా వెసులుబాటు ఉంటుందా? వేటికీ పొంతన లేకపోవడం విస్మయమే! మహిళా సమాజం ఏమనుకుంటుందో అర్థం చేసుకోలేని నేరస్తుడు నేరానికి పాల్పడినా, సభ్య సమాజం ఏమనుకుంటుందని ఆలోచించకుండా ఇచ్చే శిక్షలుసమాజ సంస్కరణలకు పనికిరావని తెలినా ఆమోదించాల్సిందే. పవిత్ర భారతదేశంలో స్త్రీని నిస్సహాయంగా చూసే దృష్టి నుంచి మృగాళ్ల దృష్టిని మరల్చాలంటే కఠినశిక్షలనే సభ్య సమాజం కోరుకుంటుంది. పని ప్రదేశాల్లో తమకు భద్రత కొరవడిందని బాధపడే మహిళా లోకానికి పని ప్రదేశాల్లో కమిటీలు వేసిచేతులు దులుపుకోవడం కాదు. ఊరట కలిగించాలి కూడా! ఈ కేసు విషయంలో ఆదినుంచి దర్యాప్తులు ప్రభుత్వాల చేతులు మారిపోయి విశృంఖల రాజకీయ వాతావరణాన్ని సృష్టించాయి. నేరంజరగడమనేది సామాజిక అంశమైనా ఎందుకనో వేర్వేరుపార్టీలు పాలనాపరంగా జోక్యం చేసుకోవడంతో వివాదాస్పద పరిస్థితులు తలెత్తాయి. అవన్నీ అనివార్యంగా చోటు చేసుకున్నవే. ఆ రాష్ట్రంలోనే గత యేడాది 'పోక్సో' కేసుల్లో మరణశిక్ష పడిన దాఖలాలుండగా ప్రస్తుత కేసును అంత తీవ్రంగా ఎందుకు పరిగణించలేకపోయారనే మీమాంసపై చర్చ నడుస్తోంది. ఈతీర్పు పట్ల పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు సన్నహాలు చేస్తున్నారు. కానీ ఈ కేసులో నిందితుడు దోషియని స్పష్టంగా తేలాక ఈ పాటి కనికరం సబబుగానూ, సహేతుకంగానూ లేదేమో! బాధితు రాలి మరణానికి 10 లక్షలు, అత్యాచారానికి ఏడు లక్షలు లెక్కగట్టి బాధితురాలి తల్లి తండ్రులకు పరిహారం చెల్లిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కోర్టు తీర్పులో ఉండగా, బాధితురాలి కుటుంబం నిరాకరించింది. ఇలాంటి వారు కోరుకున్నది దోషికి మరణశిక్ష తప్ప జీవితాంతపు కారాగారవాసం కాదు. అందుకే కోర్టు తీర్పుపై వారిలో తీవ్ర అసంతృప్తి ఉండడం మాత్రం సహేతుకమే.

ఇతరుల నుంచి నీవు ఏమి ఆశిస్తావో దానినే ఇతరులకు చేయడం నిజమైన మానవ ధర్మం.



సోక్రటీస్

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్ స్పియర్

# చేనేత శంఖారావంవైపు అడుగులు

**రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు.**

శిరందాసు నాగార్జున

చేనేత వర్గానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యధిక మంది చేనేత, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రాజకీయంగా బలపడటం కోసం, శాసనసభా స్థానాల్లో తమ వాటాకోసం రాష్ట్రంలోని చేనేత కులాలు ఏకమవుతున్నాయి. దేశంలో తరతరాలుగా చేనేత వృత్తిపైనే జీవించే కులాలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి పద్మశాలి, దేవాంగ, జాండ్ర, పట్టుసాలి, తొగట వీరక్షత్రియ, స్వకులశాలి, కుర్ణీసెట్టి (కుర్ణి)(నెస్సి), సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, కరికాల భక్తులు, సాధనాసూరులు, బావసార క్షత్రియ, ఖత్రి, నీలి, నీలకంఠి, కోష్టి, ముదలియార్‌మొత్తం 18 చేనేత కులాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇవి అత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ) జాబితాలో ఉన్నాయి. జాతీయ స్థాయిలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హ్యాండ్‌లూమ్‌డే) నిర్వహించాలని 2015లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ రంగానికి చెందిన కులాల నుంచి రాష్ట్ర శాసనసభలో ఒక్కరు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత శాసనసభలో ఆ ఒక్కరు కూడా లేరు. చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపమే దీనికి ప్రధాన కారణం. ఇతర కులాలు, రంగాల నుంచి శాసనసభ్యులుగా ఎన్నికవుతున్నారు. మంత్రులు అవుతున్నారు. ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే, చేనేత రంగం విషయానికి వచ్చేసరికి రాష్ట్ర జనాభాలో దాదాపు 13శాతం మంది ఉన్నా, రాజకీయ పార్టీలు వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరంటే ఒక్కరే ఉన్నారు. ఈ రంగానికి చెందిన వారికి మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1,77,447 మంది చేనేత కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీర్ఘకాలంగా చేనేత కులాలకు చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వకపోవడం వల్ల వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన మంత్రులకు చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారికి ఈ రంగం పట్ల తగినంత అవగాహన లేకపోవడం వల్ల వీరి సమస్యల పరిష్కారంపట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్, రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు, ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, ఇతర సౌకర్యాలు వంటి సమస్యలు సమగ్రంగా తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈ కారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఆ సమస్యల పరిష్కారం దిశగా కూడా అడుగులు పడటం లేదు. అవగాహనా లోపం వల్ల నిజమైన చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అందడంలేదు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు ఇచ్చే పథకం ఇంట్లో చేనేత మగ్గం ఉన్నవారికే వర్తిస్తుంది. మగ్గం పట్టే ఇల్లు అద్దెకు తీసుకునే స్తోమతలేని కార్మికులు బయట షెడ్లలో నేత



నేస్తారు. జీవితాంతం షెడ్లలోనే నేతనేసే కార్మికులు వేలల్లో ఉన్నారు. వాస్తవానికి ఈ పథకం వారికి వర్తించాలి. ప్రభుత్వానికి, మంత్రులకు, అధికారులకు చేనేత కార్మికునిబతుకు చిత్రం తెలియకపోవడం ఇలా జరుగుతోంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితిగతులను, వృత్తిపరంగా వారు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వానికి అర్థమయ్యేరీతిలో వివరించవలసి ఉంది. అందుకు చేనేత వర్గాలనుంచి, చేనేతరంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు నేతలుగా ఎదగవలసి ఉంది. గతంలో మాచాని సోమప్ప, ప్రగడ కోటయ్య, పుచ్చల సత్యనారాయణ, కుండా రామయ్య, అగిశం వీరప్ప, దామర్ల రమాకాంతరావు, గోలి వీరాంజనేయులు వంటివారు మరణించిన తరువాత ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వ లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. వారు చేనేత కార్మికుల మధ్యే తిరిగేవారు. వారికి చేనేత సమస్యలపై పూర్తి అవగాహన ఉండేది. అందువల్ల వారి హయాంలో ఈ రంగానికి ఎంతో మేలు జరిగింది. ఆ తరువాత ఈ కులాల వారు రాజకీయంగా బలహీనమవడం వల్ల చేనేత రంగానికి తీవ్ర నష్టం జరుగుతూ వస్తోంది. ఈ కులాల వారికి, కార్మికులకు న్యాయం జరగడంలేదు. చేనేత వర్గాల వారు దాదాపు 65లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 12 శాతం మంది ఉన్నా ఒక్క మంత్రి పదవి కూడా లేదు. చేనేత మంత్రిత్వశాఖ ఈ వృత్తి గురించి తెలియని, మరో కులం వారు నిర్వహించడం వల్ల వారికి చేనేత సమస్యలపై అవగాహన ఉండదు. నేరుగా చేనేత రంగంతో సంబంధం ఉన్న, చేనేత వృత్తి, ఆ రంగంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నవారు శాసనసభలో, మంత్రి మండలిలో ఉండవలసిన అవసరం ఉంది. ఆ దిశగా, రాజకీయ లక్ష్యంతో ఉద్యమించాలని చేనేత కులాల వారు నిర్ణయించుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాల పునరేకీకరణ అవసరాన్ని గుర్తించారు. గతంలో క్రియాశీలకంగా ఉన్న కొన్ని సంఘాలు వివిధ కారణాల వల్ల ప్రస్తుతం యాక్టివ్‌గా లేవు. అందువల్ల కూడా ఈ రంగానికి నష్టం జరిగింది. దాదాపు 8 ఏళ్ల క్రితం ఏర్పడిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. ఫెడరేషన్‌ని బలోపేతం చేయడంతోపాటు చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అన్ని చేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. చేనేత రంగానికి ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల ఫెడరేషన్ ఈ18 కులాలలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో చేనేతవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఆయా కులాల పెద్దలు పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా రాజకీయంగా తమకు రావలసిన వాటాను రాబట్టుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. అయితే, ఇందుకు చేనేత కులాల ఐక్యతతోపాటు యువతను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, చాలా శ్రమించవలసి ఉందని గుర్తించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు. ●

# ట్రంప్ 2.0 అధిగమించాల్సిన సవాళ్లు!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

డొనాల్డ్ ట్రంప్ ఈజ్ బ్యాక్ అగేన్. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండవ సారి శ్వేతసౌధంలోకి అడుగిడి పదవీ బాధ్యతలు స్వీకరించిన వేళ పలు సవాళ్లు ఆయన పాలనకు ప్రధాన అంశాలుగా నిలువనున్నాయి. అమెరికాకు అనుకూలంగా తమ అంతర్గత సమస్యలకు పరిష్కారాలను చూపుతూనే విదేశీ సవాళ్లకు పరిష్కారాలు చూపుతారని ప్రపంచ ప్రజలు టెంపరి ట్రంప్‌ను విశ్వసిస్తున్నారు. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001–09 మధ్య డెమొక్రాటిక్ పార్టీలో, 2011–12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పని చేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత ధోరిణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు. 20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలి. ట్రంప్ 2.0 పాలనకు గీటురాయిగా నిలువనున్న ప్రధాన అంశాలను ప్రస్తావించే ప్రయత్నం చేద్దాం. ట్రంప్ పదవీ బాధ్యతలు తీసుకోవడానికి కొన్ని గంటల ముందే ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గత 15నెలలుగా జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం, తొలి దశ ఒప్పందం అమలులోకి రావడం జరుగుతున్నది. గత 1059 రోజులుగా జరుగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర లక్షల మందిని పొట్టన పెట్టుకో గాయాల పాలు చేయడం, కనీసం పది మిలియన్ల ఉక్రెనియన్లు నిరాశ్రయులుగా మారి ఆకలిచావుల అంచున ఉన్నారు. నేడు మాస్కో, కీవ్ నగరాల మధ్య చర్చలుప్రారంభమై, రెండు దేశాల మధ్య కనీసం సుహృద్భావ వాతా వరణంలో ఓ అంగీకారానికి రావడానికి ట్రంప్ చొరవ చూపాల్సి ఉంది. కాల్పులు/యుద్ధ విరమణ చర్చలను ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ రష్యా మాత్రం ససేమిరా అంటున్నది. ఉక్రెయిన్‌కు బాసటగా నిలుస్తూనే రష్యాను ఒప్పించడం కొంత కష్టంగానే తోస్తున్నది. సమీప దేశాల నుంచిఅక్రమ వలసలను నిరోధించడానికి సరిహద్దు చుట్టు ఇనుప గోపురశైలిలో కంచెలు నిర్మిస్తామని ట్రంప్ ఇప్పటికే తెలియజేయడం విన్నాం. మెక్సికో, కెనడాల నుంచి అక్రమ వలసలను, మాదకద్రవ్యాల అక్రమరాకను కట్టడి చేయడానికి కఠినచర్యలు తీసుకోవడం, బహిష్కరణ వేటు వేయడం, అనధికార వలసదారులకు కళ్లెంవేయడం, కఠిన శిక్షలువిధించడం, వీరిని ఆయా దేశాలకు తిరిగి అప్పగించడం జరుగుతుందనితెలిపారు. కెనడాను అమెరికాలో ఒకరాష్ట్రంగావిలీనం చేసుకుంటామని, ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడోను ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తామని ఎగతాళికూడా చేయడంచూసాం. విదేశాల అక్రమమానవ వలసలను కచ్చితంగా నివారించడానికి చర్యలు తీసుకోనున్నారు. మేడిన్ ఇన్ అమెరికా నినాదాన్ని కార్యరూపం దాల్చడానికి విదేశీ వస్తు వులపై, ముఖ్యంగా చైనా వస్తువుల వరదలపై 10 60 శాతంవరకు పన్నులు విధిస్తామని తెలియజేశారు. అమెరికా ఫస్ట్" అనే నినాదంతో స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వాణిజ్యానికి ఊపును తీసుకురావాలని చూస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఓటమి సమయంలో 06 జనవరి 2021 రోజున క్యాపిటల్ భవనంపై దాడి చేసిన దాదాపు 1,000 మంది ట్రంప్ అభిమానులు లేదా అనుచరులపై పెట్టిన కేసులను తొలగించి, వారిని దేశ భక్తులుగా విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రనేరాలు చేసినవారికి మాత్రం శిక్షలు పడతాయని కూడా తెలిపారు. ప్రపంచమే అగ్నిగుండం అయిపోతున్నది. భూతాపం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. పారిస్ ఒప్పందానికి లోబడి కార్బన్ ఉద్గారాల వాడకాన్ని తగ్గించి విద్యుత్తు వాహనాలకు పట్టంకట్టాల్సి ఉంది. అధిక కార్బన్ ఉద్గారాలకు కారణమైన అమెరికా లాంటి అభివృద్ధిచెందిన దేశాలు వాతావరణ ప్రతికూల మార్పులకు చెక్‌పెట్టడానికి నిర్దిష్ట ప్రణాళికలను అమలు చేయాల్సి ఉన్నది. అబార్షన్ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయడం, అమెరికా అభివృద్ధికి దోహదపడే రంగాలకు పన్నుల్లో రాయితీలులేదా తగ్గించడం, ఎల్‌జిబిటిక్యూ లేదా ట్రాన్స్ జెండర్ వర్గాలకు చట్టపరమైన రక్షణలు కల్పించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం, సామాజిక భద్రతకు పెద్దపీట వేయటం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యంఇవ్వడం, గృహనిర్మాణరంగానికి ఊపిరులూదడం, సెమీకండక్టర్ చిప్‌ల తయారీకి యూఎస్ చైనా తైవాన్‌ల సహకారం పెంచుకోవడం, ఏఐక్వాంటమ్ సైన్స్ రంగాలకుప్రాధాన్యం ఇవ్వడం, ఎగిరే కార్లను ప్రవేశపెట్టడం లాంటి ఎజెండాతో ట్రంప్ పాలన ప్రారంభం కానుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ●




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

# మరుగున పడుతున్న మాతృభాష?

సి.హెచ్. పద్మ

మనిషికి చావుపుట్టుకలు సహజం – ఇది కర్మ సిద్ధాంతం. అలాగే, భాషకూ చావుపుట్టుకలు ఉంటాయా? ఇది కచ్చితంగా ఖర్మ సిద్ధాంతమే. ఇది ప్రతి తెలుగు భాషాభిమానినీ వేధించే విషయం. ఒకవేళ భాషకు కాలం చెల్లిపోవటం నిజం అయితే, అది కొన్ని భాషలకేనా లేక అన్ని భాషలకూ ఈ గతి సంభవిస్తుందా? ఈ విషయంపై లోతైన చర్చ అవసరం. ఇక మన మాతృభాషను గురించి చాలా మంది భాషావేత్తలు ప్రస్తుత సామాజికాంశాలను, జరుగుతున్న పరిణామాలను ఎన్నో కోణాల నుండి పరిశీలించి, తెలుగుభాష కొంతకాలం తరువాత మృతభాషగా పరిణమించబోతుందని హెచ్చరిస్తున్నారు. అసలు భాష మరణించటం అంటే ఏమిటి అనే దానికి సమాధానంగా ఆ భాషను మాట్లాడేవారు కానీ, నేర్చుకొనేవారు కానీ లేకపోవటంగా మనం భావించవచ్చు. భాషా వినియోగ శూన్యతకు కారణాలు ఆ భాషను మాట్లాడే ప్రాంతంలోని సామాజిక అంశాలు ప్రపంచస్థాయి గుర్తింపును సంతరించుకోలేకపోవటం, భాషను సాధికారికంగా ఉపయోగించలేకపోవటం, మన భాషలో శాస్త్ర, సాంకేతిక విషయ బోధనలు లేకపోవటం వంటి ఎన్నో విషయాలను చెపుకోవచ్చు. తెలుగు అంతరించిపోతుందేమో అని మనం ఎంతో ఆందోళన చెందుతున్నాం. కానీ ఏది అసలైన తెలుగు అని మనం భావిస్తున్నాం? ప్రస్తుతం మనం మాట్లాడేదా? మన పూర్వుల వాడకంలో ఉన్న తెలుగా? ప్రస్తుతం వినియోగంలో ఉన్నదే తెలుగు అనుకొంటే, ఇప్పుడు భాషలో సహజత్వం, తెలుగుతనం తగ్గుముఖం పట్టాయని ఆందోళన చెందుతున్నాం. అసలు భాషాస్వరూపమే తన రూపురేఖలు మార్చుకొంటూపోతుందని భావిస్తున్నాం. తెలుగుభాషకు దూరం అయినవారిగా, తెలుగుతనం తెలియని తెలుగు వారిగా నిలిచిపోవలసివస్తుందేమో. ఇదంతా సహజమే అయితే, నన్నయ వంటి కవిశ్రేష్ఠుడు 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని చెప్పటం – ఇటువంటి ఎన్నో అంశాలను ఎంతో ముందుచూపుతో గ్రహించటం వలనేనా! జరుగుతున్న విషయాలను గమనిస్తే, మన భాషకు గ్రహపట్టినట్టుగా భావించటం ఎంతో సమంజసం. మన మాతృభాష మరుగునపడుతూ ఉందనీ, కొంతకాలానికి పూర్తిగా తొలిగిపోతుందనీ మథనపడుతున్న మనం భాష పునరుద్ధరణకు పూనుకోవటం తప్పనిసరి అని భావించాలి. కొన్ని దేశాలు, వాటి సొంతభాషలోనే చిన్న చదువులనుండి, ఉన్నత చదువుల వరకూ చదువుకొనే అవకాశం కలిగించటమే కాకుండా, ఆయాదేశాలలో చదువుకోసమో, ఉద్యోగాల





కోసమో వచ్చేవారికి అక్కడి భాష వచ్చితీరాలనే తీరుతో వ్యవహరించటం వలన ఇటువంటి దేశాలకు వెళ్ళాలనుకొనేవారు తప్పనిసరిగా ఆయా దేశభాషలను నేర్చుకోవలసి రావటం వల్ల, ఆ దేశాల భాషావ్యాప్తి విస్తృతంగా జరుగుతూ వస్తుంది. అలాగే, తెలుగు ప్రాంతంలో విద్యను అభ్యసించటం కోసంగానీ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటానికిగానీ వచ్చే ఇతర ప్రాంతాలవారికీ, ఇతర దేశాలకూ తెలుగు భాష కచ్చితంగా వచ్చితీరాలని నియమం మనకు ఉన్నట్లయితే, మన తెలుగు ప్రాంతానికి పై కారణాల కోసం వచ్చే విదేశీయులు సైతం మన తెలుగుభాషను నేర్చుకొని తీరాల్సి వస్తుంది. ఇది అమలులోకి వస్తే, కచ్చితంగా మనభాష కూడా విస్తృత వ్యాప్తిని, ప్రపంచస్థాయిలో ఆధిక్యతనూ తెచ్చుకొంటుంది. ఆంగ్లభాష రాకుండా మనం విదేశాలకు వెళ్ళి చదువుకోవటం కానీ, ఉద్యోగం కానీ చేయలేం. ఆంగ్లం అంత తప్పనిసరి అయింది నేడు. మరి మన తెలుగు ప్రాంతంలో అవే కారణాలతో వచ్చేవారికి మాత్రం తెలుగు భాష రాకపోయినా, అవకాశాలు అనేకం. అంతదాకా ఎందుకు తెలుగు మాట్లాడటం, రాయటం కూడా రాని అచ్చమైన తెలుగు వీరులు కూడా పరాయిభాషల ఆసరాతో గౌరవాలను పొందుతూ ఉండటం అనేది మనం గమనిస్తున్న నిత్య దౌర్భాగ్యం. ఇటువంటి ఎన్నో అంశాలు మన తెలుగును మరుగున పడేస్తున్నామనడంలో సందేహంలేదు. కర్మ సిద్ధాంతవాదులమైన మనం తెలుగు ఇక్కడ మరణించినా ఇంకోచోట ఇంకో పేరుతో మనుగడలో ఉంటుందన్న భావంతో సర్దుకుపోతున్నామనటం అతిశయోక్తికాదు. తెలుగు ప్రాంతంలో తెలుగుభాష అంతరించిపోతే, ఏ భాష మనుగడలోఉంటుంది? పూర్వం తెలుగుభాషలో చాలా వరకు శబ్దజాలం సంస్కృత, ప్రాకృత భాషలోని పదజాలంతో విడదీయరానంతగా కలిసిపోయి, మనం మాట్లాడే తెలుగులో అవి కూడా తెలుగు పదాలేనేమో అనుకొనే విధంగా అల్లుకొని పోయాయి. అలాగే, ప్రస్తుతం వాడకంలో ఉన్న తెలుగులో హిందీ, ఉర్దూ, అరబిక్, రష్యన్, ఆంగ్లం వంటి భాషల్లోని పదజాలం విస్తృతంగా చొచ్చుకొని వచ్చింది. ఈ పరభాషా పదజాల ప్రవేశాన్ని మనం ఆపగలమా? సముజాయించు, ఫిరాయించు, రోడ్డు, కారు వగైరా వగైరా పదాలు సహజమైన తెలుగు పదాల్లాగానే వాడబడుతున్నాయి. ఇలాంటి పదజాలాలు చిక్కని తెలుగును విలీనం చేస్తున్నాయి. ఇంతకుముందు చెప్పుకొన్నట్టి తెలుగు ప్రాంతంలో మనుగడకు ఎవరికైనా మినహాయింపు లేకుండా తెలుగు తప్పనిసరి అనే నియమం అమల్లోకి రాగలిగితేనే తెలుగుతనం పరిపుష్ఠం అయి చాలాకాలం మనుగడనుసాగిస్తుంది. ఆదిమకాలంలోని రకరకాల చప్పుళ్ళు, అరుపులు ఒక భాషగా రూపాన్ని సంతరించుకొని, ఇన్ని భాషలుగా విడిపోయి, కొంతకాలం ఆయా భాషలు తమ స్వయం ప్రతిపత్తిని స్థిరం చేసుకొని, మరల అన్ని భాషలు ఒకే భాషగా సమ్మిళితమై పూర్వస్థితికి జారిపోతామేమోననే సందేహం కలగక మానదు. ప్రస్తుతం చక్కని చిక్కని తెలుగుభాషావిలీనానికి వెనుక గల కారణాలను గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ●

# ప్రజావాక్కు



## హాస్యాన్ని అపహాస్యం చేయవద్దు

**మన తెలుగు** సినిమాలు రోజు రోజుకు మరీ దారుణంగా తయారవుతున్నాయి. కథలో దమ్ము లేకపోయినా, బూతు సంభాషణలను నమ్ముకుని సినిమాలు తీయడం అలవాటుగా మారింది. ప్రేక్షకులను థియేటర్‌కి రప్పించడానికి బూతు డైలాగులను ఎరగావాడుతున్నారు. చివరికి పిల్లల చేతకూడా బూతు సంభాషణలు పలికిస్తున్నారు. ఈ చెత్త మాటలు రాసే రచయితలు కాస్త సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని రాస్తే బాగుంటుంది. ఈఅశ్లీల, బూతు డైలాగులు సమాజంలో ఊతపదాలుగా మారడం మన దౌర్భాగ్యం. హాస్యమంటే బూతుమాటలని దర్శక, నిర్మాతల నమ్మకం అనుకుంటా. అదేహాస్యమని భావించడం ప్రేక్షకుల దౌర్భాగ్యం. దర్శకనిర్మాతలు కేవలండబ్బునే కాకుండా సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని సినిమాలు నిర్మిస్తే, పదికాలాలపాటు గుర్తుండిపోతారు. కామెడీఅంటే హాయిగా కుటుంబ సమేతంగా నవ్వుకోవాలి. హాస్యమంటే వెకిలిచేష్టలు, రెండర్థాలు, అవహేళన చేయడం కాదని, తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## యుజిసి నిబంధనలు పాటించాలి

**ఇటీవల** రాజస్థాన్‌లో యుజిసి నిబంధనలు పాటించనందుకు ఆ కోర్సులను నిషేధించారు. గానీ అసలు సరైన అనుమతే లేకుండా డిగ్రీనుండిఎన్నో కోర్సులను దూర విద్య పేరుతోకోర్సులు ఆఫర్‌చేస్తూ చివరికి ధ్రువపత్రాలు నకిలీ అనితెలిసి ఎంతో డబ్బు నష్టపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇలాంటివి కొన్ని ఉన్నట్లు భోగట్టా. కావున ఇటువంటి వాటికి ప్రజాప్రకటన ఇస్తే మంచిది. అభ్యర్థులు యుజిసి అనుమతి ఉన్న వాటినే ఎంచుకొని భవిష్యత్తులో జాగ్రత్తగా చూసి కోర్సులు చేయాలి.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

## దావోస్‌లో పర్యటిస్తున్న తెలుగు సిఎంలు

**రాష్ట్రాల** ముఖ్యమంత్రులు, గురుశిష్యులు అయిన నారా చంద్రబాబు నాయుడు, శ్రీ రేవంత్ రెడ్డి, తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తూ, తమ రాష్ట్రాల అభివృద్ధి కొరకు శ్రమిస్తున్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండాతెలుగు ప్రజల కొరకు వారిభవిష్యత్తు కోసంపాటుపడుతున్నతీరు హర్షణీయం. ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే వారిరువురి అభిమతంగా ఉండడం ఆనందదాయకం.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు

**రాష్ట్రవ్యాప్తంగా** గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలుఏర్పాటుచేసి వివిధరకాల మొక్కలనునాటడం జరిగింది. అన్నిరకాల మొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాని రక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ప్రస్తుతం అనేక గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నీరు పోసేవారు లేక ఎండిపోయి మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. గతంలో గ్రామంలో వున్న యువత, వృద్ధులు స్వచ్ఛమైన గాలి కోసం పల్లె ప్రకృతి వనాలకు వెళ్ళేవారు. అంతట ఎండి కళావిహీనంగా మారాయి. అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలకు పూర్వ వైభవం తేవాలి. ప్రతీ రోజూ వానికి నీరు పోసి ఏపుగా మొక్కలు ఎదిగేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## విభజన హామీల మాటేమిటి?

**రాష్ట్రపర్యటనలో** కేంద్రహోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కేంద్రం రాష్ట్రానికి ఎంతో సహాయం చేస్తున్నదని ముక్త కంఠంతో చెప్పారు! కానీ చాలా అంశాల్లో స్పష్టత లేదు! ఉదాహరణకు రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న రుణభారం రాష్ట్రం మీదే పడుతుంది? అలాగే గతంలో పవన్ కళ్యాణ్ విభజన చట్టంప్రకారం కేంద్రంనుంచి రావాల్సిన నిధులుపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రానికి 74వేలకోట్ల రూపాయలు రావాల్సిఉంది. ఆ నిధులు ఇంతవరకు జమఅయిన సమాచారం లేదు? సదరు నిపుణులు కానీ పవన్ కళ్యాణ్ కానీ దీనిపై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కొత్త కోర్సులు ఇంటర్‌లో అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కోర్సులలో నూతన సంస్కరణలో భాగంగా 2025–2026 విద్యా సంవత్సరం నుండితెలంగాణరాష్ట్రఇంటర్మీడియట్ స్థాయిలో గురుకులాలలో కూడా సామాజిక శాస్త్రాలను ప్రారంభించాలి. సైన్స్ మ్యాస్ సబ్జెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కామర్స్ వంటి కోర్సులను కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశపెట్టాలి. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ యుజిసి ఉన్నత విద్యాస్థాయిలో డిగ్రీకోర్సులలోకూడా ఈ విద్యా సంవత్సరంనుండి నూతన కోర్సులను ప్రవేశపెట్టడానికి ఆదేశాలు జారీ చేస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'డోజ్'కు వివేక్ రామస్వామి గుడ్‌బై

## ఆశాఖపై కోర్టుకు వెళ్లిన అమెరికా ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం తొలిసారిగా ఏర్పాటు చేసిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ)కి చట్టపరమైన సవాళ్లు ఎదురయ్యాయి. ప్రమాణస్వీకారం ముగిసిన నిమిషాల్లోనే దానిపై తొలి దావా దాఖలైంది. అమెరికాలోని అతిపెద్ద ఉద్యోగ సంఘమైన ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అసలు అటువంటి డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడాన్నే ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు. అది ఫెడరల్ అడ్వైజరీ కమిటీ చట్టపరమైన నిబంధనలు పూర్తి చేయలేదని పేర్కొంది. రోజువారీ అమెరికన్ల ప్రయోజనాల కోసం పనిచేయని వారి డోజ్‌లో సభ్యులుగా ఉన్నారని దీనిలో ఆరోపించారు. వారు ప్రభుత్వ ఏజెన్సీల వ్యయనియంత్రణలను సూచిస్తుంటారని ఆ సంఘం పేర్కొంది. వాస్తవానికి ఫెడరల్ నిబంధనల ప్రకారం కమిషన్ లేదా టాస్క్‌ఫోర్సులను ఏర్పాటుచేసి, ప్రైవేటు రంగం నుంచిసూచనలు స్వీకరించవచ్చని గుర్తు చేసింది.

**డోజ్‌కు ఉద్యోగుల కేటాయింపు:** మరోవైపు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్స్(డోజ్)ను ఏర్పాటు చేస్తూ అధ్య క్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపర్చడం, ఫెడరల్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్‌లను ఆధునీకరించడం వంటివి దీనిలో ఉన్నాయి. దీనికి మస్క్‌ను అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించారు. డోజ్ సభ్యులను కూడా కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ కార్యవర్గంలో కీలకమైన డోజ్ బాధ్యతల నుంచి భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్‌రామస్వామి వైదొలిగారు. ఒహాయో రాష్ట్ర గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమాయత్తమవుతున్నట్లు సంబంధిత వర్గాలు ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఒహాయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జరగ నున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్షఅభ్యర్థిగా అవకాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలమ య్యారు.

**అధ్యక్షుడిగా తొలిరోజే నలుగురిపై వేటు**
**వెయ్యి మంది అధికారులకు ట్రంప్ హెచ్చరిక**

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగలేరు. అలాంటి వారిని గుర్తించే ప్రక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితు లైనవారిలో అలాంటి వెయ్యిమందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు.

ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితోపాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యుఎస్ కేపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు.

**నా కుమారుడు చాలా పొడగరి : ట్రంప్**

పలు కేసుల సుడిగుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టినపట్టు వదలకుండా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి

# వైదొలగిన యుఎస్

## మా పూర్తి మద్దతు ఉంటుంది: చైనా కీలక ప్రకటన




**బీజింగ్, జనవరి 21:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) నుంచి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించిన నేపథ్యంలో చైనా కీలక ప్రకటన చేసింది. యుఎస్‌ఎ వైదొలగినా డబ్ల్యుహెచ్‌ఒకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత అనూహ్య నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగడం కూడా ఉంది. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారహిత్యంగా వ్యవహరించినందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో చైనా స్పందించింది.

డబ్ల్యుహెచ్‌ఒకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. 'ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాలి తప్ప బలహీన పరచకూడదు' అని చైనా విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి జియాకున్ పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్‌ఒ కార్యకపాలకు చైనా సహకారం ఉంటుందన్నారు. ఆరోగ్యకర ప్రపం చం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# ఇటు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం.. అటు పుతిన్-జిన్‌పింగ్ వీడియో కాల్

## రష్యా విషయంలో స్వరం మార్చిన ట్రంప్



**మాస్కో, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన సమయంలో అంతర్జాతీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా ప్రత్యర్థి దేశాలైన చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్-పుతిన్ ఆ సమయంలో వీడియో కాల్ మాట్లాడుకున్నారు. జిన్‌పింగ్‌ను 'డియర్ ఫ్రెండ్' అంటూ పిలిచిన పుతిన్ రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేసుకునే దిశగా చైనా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన వీడియోను రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ విడుదల చేసింది. చైనాను అమెరికా పెద్ద పోటీదారుగా భావిస్తుండగా రష్యాను ముప్పుగా పరిగణిస్తోంది. ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ రెండు నిరంకుశ దేశాల నుంచి సవాలు ఎదుర్కొంటున్నాయని గతంలో మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విమర్శలు చేశారు. ఇప్పుడు అగ్రదేశానికి కొత్త అధ్యక్షుడు వచ్చిన వేళ జిన్‌పింగ్, పుతిన్ వీడియో కాల్ మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా 47వ అధ్యక్షుడిగా సోమవారం ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత రష్యా విషయంలో ట్రంప్ చేసిన అసాధారణ వ్యాఖ్యలు రిపోర్టర్లను ఆశ్చర్యపర్చాయి. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పుతిన్‌ను తీవ్రస్థాయిలో విమర్శించారు. 'ఆయన ఒప్పందం చేసుకోవాలి. సంధి కుదుర్చుకోకుండా రష్యాను నాశనం చేస్తున్నాడని అనుకొంటున్నాను. రష్యా పెద్ద చిక్కుల్లో పడనుంది' అని విలేకర్లతో వ్యాఖ్యానించారు. గతంలో పుతిన్‌ను బాగా అభిమానించిన ట్రంప్‌లో మార్పు రావడం గమనార్హం.

ఆర్జీకర్ వైద్యురాలి హత్యాచార కేసులో కీలక పరిణామం..

# మృతదేహంపై మహిళ డిఎన్‌ఎ ఆనవాళ్లు



**కోల్‌కతా, జనవరి 21:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా సెంట్రల్ ఫోరెన్సిక్ లాబోరేటరీ కోర్టుకు సమర్పించిన రిపోర్టులోని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతురాలి శరీరంపై ఓ మహిళ డిఎన్‌ఎ లభించినట్లు అందులో పేర్కొంది. జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘనటలో దోషిగా తేలిన సంజయ్‌రాయ్ డిఎన్‌ఎ 100 శాతం మృతురాలి శరీరంపై కనుగొన్నారు. అదేవిధంగా అతికొద్ది స్థాయిలో ఓ మహిళ డిఎన్‌ఎ సైతం బయటపడింది. అయితే అది పొరపాటున ఈ డిఎన్‌ఎతో కలిసిందా లేక సదరు మహిళ కూడా నేరంలో భాగమైందా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. విచారణలో భాగంగా జూనియర్ వైద్యురాలి శవపరీక్ష వీడియోను పరిశీలించిన న్యాయమూర్తి పోస్టుమార్టం కోసం ఉపయోగించిన వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజ్ చేయలేదని ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది. తగిన సదుపాయాలు లేని కారణంగా వైద్య సిబ్బంది తగిన ప్రోటోకాల్ పాటించలేదని తెలుస్తోంది. కానీ తప్పనిసరి పరిస్థితిలో వారు ఈ విధుల్ని నిర్వర్తించడం మినహా మరో మార్గం లేదు అని వ్యాఖ్యానించారు. ఈ నేరంలో మరికొందరి ప్రమేయం ఉందని జూనియర్ వైద్యురాలి తండ్రి గతంలో ఆరోపణలు చేశారు. తమ కూతురి గొంతుపై గాయాలున్నా స్వాబ్ సేకరించలేదని కేసు ఛేధించడానికి సిబిఐ ఎక్కువగా ప్రయత్నించడంలేదన్నారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా డిఎన్‌ఎరిపోర్టులో వెల్లడైందని అధికారులుతనకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

# గల్ఫ్‌ఆఫ్ మెక్సికో ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికా

## మెక్సికో వ్యతిరేకిస్తున్నా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు




**వాషింగ్టన్, జనవరి 21:** అందరూ ఊహించినట్లే ట్రంప్ తన సొంతకాల పరంపరను ప్రారంభించారు. గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీచేసారు. ట్రంప్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ శక్తిమంతమైన దేశంగా ఆస్థానాన్ని అది పొందిందని అన్నారు. జనవరిలో మార్ ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన సభలో పాల్గొన్నపుడు తొలిసారి ప్రస్తావించిన ట్రంప్ ఇపుడు ఏకంగా ఉత్తర్వులే జారీ చేసారు. ప్రస్తుతం ఈప్రదేశాలను మాదకద్రవ్యాలు కంట్రోల్ చేస్తున్నాయని, ఈముఠాలు అమెరికా సరిహద్దుల్లోకి చొచ్చుకువస్తున్నాయని తాము ఈ ముఠాల ఆగడాలను కట్టడిచేస్తామని ప్రకటించారు. ఆరులక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే తొమ్మిదో అతిపెద్ద జలవనరు అది. తొలిసారి ఈపేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈక్రమంలో ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలినుంచి వ్యతిరేకిస్తోంది. ఆదేశం అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ 1607లో గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లుచూపించారు. గతంలో కూడా అమెరికాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించేవారన్నారు. మౌత్ ఆఫ్ రియో గ్రాండ్ అనే ప్రదేశంలో అమెరికా మెక్సికోల మధ్య సరిహద్దులు ప్రారంభం అవుతాయన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈప్రదేశం అత్యంత కీలకమైనదని ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికిపైగా శుద్ధిచేసిన గ్యాస్ తయారీకేంద్రాలున్నాయి. అమెరికాలో అమలు చేసే 40శాతం మత్స్యసంపద ఇక్కడే లభి స్తుంది. ఇక గ్రీన్ ల్యాండ్ కొనుగోలుపరంగా కూడా తమతోపాటు డెన్మార్క్ కలిసివస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఆయన ఓవల్ ఆఫీసులో బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ ఒక అద్భుతప్రదేశం అని అంతర్జాతీయ భద్రతకోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరమన్నారు. ఈ క్రమంలో మాతో డెన్మార్క్ కలిసొస్తుందని కచ్చితంగా విశ్వసిస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకపర్యాయం గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు కూడా జరిపింది.

# ట్రంప్ కుటుంబమే వలసవాదుల మయం..

## తండ్రి హయాంనుంచే బీజాలు..ఇపుడు చట్టం వర్తిస్తుందా?




**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తూనే జన్మతఃవచ్చిన పౌరసత్వంపై ఉక్కుపాదం మోపారు. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేయడంతో అసలు ట్రంప్ కుటుంబమే వలసవాదుల కుటుంబం అన్న వాదన తెరపైకి వచ్చింది. రాజకీయవేత్తలు, ప్రైవేటు వ్యక్తులు, కుంభకోణాల చరిత్ర ఉన్న ట్రంప్‌ల కుటుంబంలో ఆధునిక రాజకీయ వంశవృక్షం అన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్‌తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ 1905-1999 వరకూ జీవించారు. ఆయన జర్మన్ వలసవాదులకు జన్మించారు. బ్రాంక్స్‌లో పుట్టిన ఫ్రెడ్ నిర్మాణ రంగంనుంచి రియల్‌ఎస్టేట్ టైకూన్‌గా ఫ్రెడ్ ట్రంప్ ఆర్గనేజేషన్‌ను క్వీన్స్‌లో పెంచారు. ఫ్రెడ్‌పైన అక్రమ లాభాలు, పన్నులమోసం, హౌసింగ్ విధానాల్లో వర్ణ వివక్ష, 1927 నాటి హౌసింగ్ చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలున్నాయి. కూ క్లక్స్‌క్లాన్ మార్చిలో పాల్గొన్నారని అరెస్టులు కూడా చేసారు. ఇక ట్రంప్ తల్లిమేరి మెక్‌లాయిడ్ ట్రంప్ 1912-2000 వరకూ ఉన్నారు. ఆమె స్కాటిష్ ఇమ్మిగ్రెంట్.లూయీస్ ద్వీపంలో జన్మించారు. అమెరికాకు 1930లో వచ్చి ఇంటి పనిమనిషిగా 50 డాలర్లకు పనులుచేసేవారు. ఆ తర్వా తఫ్రెడ్‌ను వివాహం చేసుకున్నారు. ఐదుగురు పిల్లలు జన్మించారు. మేరియాన్నే, ఫ్రెడ్ జూనియర్, ఎలిజబెత్ డొనాల్డ్, రాబర్ట్‌లు పుట్టారు. ట్రంప్ సోదరి మేరియాన్నే ట్రంప్ 1937నుంచి 2023 మధ్యలో జీవించారు. ఆమె ఫెడరల్ జడ్జిగా దశాబ్దాలపాటు పనిచేసారు. రీగన్, క్లింటన్‌ల హయాంలో కూడా ఉన్నారు. డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఆమె సోదరి మేరిట్రంప్‌తో ప్రైవేటు చిట్‌చాట్‌లో ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఇక ఫ్రెడ్‌కుమారుడు ఫ్రెడ్ జూనియర్ 1938 నుంచి 1981మధ్యకాలంలో పెరిగారు. కుటుంబ వ్యాపారం ముందు నిర్వహించేవారు. తాగుడుకు బానిస అయి కెరీర్ నాశనం చేసుకున్నారు. గుండెపోటుతో 42 ఏళ్లకే చనిపోయేంతవరకూ పైలట్‌గా కూడా పని చేసారు. ఫ్రెడ్‌జూనియర్‌కు ఇద్దరుపిల్లలు. మేరిట్రంప్, ఫ్రెడ్‌ట్రంప్-3, ఆ తర్వాత మేరి కుటుంబాన్ని తరచూ విమర్శిస్తూ మేరి వార్తల్లో నిలిచారు. ఇక ఫ్రెడ్‌ట్రంప్‌కు జన్మించిన ఎలిజబెత్ ట్రంప్ గ్రావు 1942లో జన్మించారు. జెపిమోర్గాన్‌లో పనిచేసారు. డాక్యుమెంటరీ నిర్మాణం జేమ్స్ గ్రావ్‌ను పెళ్లాడారు. పామ్ బీచ్‌లో ఉంటారు. వారికి పిల్లలు లేరు. ఇక ట్రంప్‌సోదరుడు రాబర్ట్‌ట్రంప్ 148 నుంచి 2020వరకూ ఉన్నారు. డొనాల్డ్‌కు విధేయుడుగా ఉండేవారు. ట్రంప్ సంస్థలోనే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసారు. పిల్లలు లేకపోవడంతో ఒకరిని దత్తత తీసుకున్నాడు. ఇక డొనాల్డ్ జాన్‌ట్రంప్ పరంగాచూస్తే ఆయన మొదటిభార్య ఇవానా ట్రంప్ 1949లో పెళ్లాడారు. చెక్ అమెరికా బిజినెస్ మహిళ ముగ్గురు పిల్లలున్నారు. 2022లో ఆమె చనిపోయారు. ఆమెకు డొనాల్డ్‌ట్రంప్ జూనియర్ ట్రంప్‌సంస్థలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇవాంక ట్రంప్ అధ్యక్షుడికి సీనియర్ సలహాదారుగా కూడాపనిచేసారు. జారెడ్ కుష్నర్‌ను పెళ్లాడారు. వారికి అరబెల్లా, జోసెఫ్, థియోడర్ అనే ముగ్గురుపిల్లలున్నారు. ఇక ఎరిక్‌ట్రంప్ ట్రంప్ సంస్థలోనే ఉపాధ్యక్షుడు. లారాట్రంప్‌ను పెళ్లాడి ఇద్దరుపిల్లలతో ఉన్నాడు. ఇక ట్రంప్ రెండోభార్య మార్లా మ్యాపిల్స్‌ను 1963లో పెళ్లాడాడు. ఆమె టెలివిజన్ పర్సనాలిటీ. ఒక కుమార్తె టిఫానీ ట్రంప్ జార్జిటౌన్ లా గ్రాడ్యుయేట్ నిరాడంబరంగానే ఉంటారు. ఇక ప్రస్తుత భార్య మెలానియా ట్రంప్ 1970లో ఆమెను వివాహమాడారు. సాల్వేనియన్ అమెరికా ప్రాంతానికి చెందిన ఆమె మాజీ మోడల్. వారికి బారన్ ట్రంప్ అనే కుమారుడున్నాడు.

# ఆసుపత్రినుంచి సైఫ్ డిశ్చార్జి

## మరో వారం రోజులపాటు విశ్రాంతి



**ముంబయి, జనవరి 21:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. ఆరురోజులపాటు ఆయన ఆసుపత్రిలో చికిత్సపొందినతర్వాత సమగ్ర పరీక్షలు జరిపిన వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేయవచ్చని సిఫారసులు చేసారు. భారత్‌లో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశీయుడు సైఫ్ ఆలీఖాన్ ఇంట్లోప్రవేశించి అలజడి సృష్టించిన నేపథ్యంలో ఖాన్‌కు నిందితుడికి జరిగిన పెనుగులాటలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలోనే నిందితుడు తన కత్తితో సైఫ్‌పై దాడిచేయడంతో 2.5 అంగుళాల కత్తిముక్క ఆయన వెన్నుభాగంలో నిలిచిపోయింది. దీనితో వెంటనే ఆయన్ను ముంబయి లీలావతికి తరలించి శస్త్రచికిత్సలుచేసి కత్తిముక్కను తొలగించారు. ఐసియులో కొన్నిరోజులు తర్వాత ప్రత్యేక వార్డులో మరికొన్నిరోజులు చికిత్సలు పొందిన తర్వాత సైఫ్‌ను మంగళవారం ఢిశ్చార్జిచేసారు. అయితే మరో వారం రోజులపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అలాగే సందర్శకులు ఎవ్వరినీ కూడా అనుమతించవద్దని పదేపదే విశ్రాంతికి భంగం కలిగించుకోవద్దని కూడా సూచించారు. సైఫ్ డిశ్చార్జి సందర్భంగా లీలావతి ఆసుపత్రి, సైఫ్ నివాసం వద్ద భారీ బందోబస్తును ఏర్పాటుచేసారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే బంగ్లాదేశీయుడిని అరెస్టుచేసారు. భారత్‌లోకి రాగానే ఆతని పేరును బిజోయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. బెంగాల్‌లో మరొకరి ఆధార్‌సాయంతో సిమ్‌కార్డుకొనుగోలుచేసి వినియోగించినట్లు తెలుస్తోంది. నిందితుడిని సైఫ్ నివాసం బాంద్రా నివాసానికి తీసుకుని వచ్చి సీన్‌రిక్రియేట్‌చేసారు.



నక్సల్స్‌లేని భారత్ దిశగా

# ఓ కీలక అడుగు

## కేంద్ర మంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జనవరి 21:** చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. దీనిపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉంది. సిఆర్‌పిఎఫ్, ఒడిశా, చత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా స్పందించారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు జిల్లాలైనా గరియాబంద్, నౌపాడలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరుగుతోంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.

# తాలిబన్లతో అమెరికా ఒప్పందం

## ఖాన్‌మహ్మాద్ విడుదలకు యుఎస్ ఓకే



**ఇస్లామాబాద్, జనవరి 21:** అమెరికాకు తాలిబన్లకు మధ్య ఖైదీల మార్పిడి ఒప్పందం కుదిరింది. అమెరికాలో ఖైదీగా ఉన్న ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మాద్‌ను విడిపించుకోడానికి తమ వద్ద ఉన్న అమెరికా ఖైదీలను విడుదలచేస్తామని తాలిబన్‌ప్రభుత్వం తెలిపింది. రెండు దశాబ్దాల క్రితం అరెస్టు అయిన ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మాద్ ప్రస్తుతం కాలిఫోర్నియాలోని జైలులో జీవితఖైదు శిక్షలో ఉన్నాడు. ఖాన్‌ను తమకు అప్పగిస్తే తమ వద్ద ఉన్న ఇద్దరు అమెరికా ఖైదీలను విడుదల చేస్తామని విదేశాంగశాఖ ప్రకటించింది. యుఎస్‌తో తాము జరిపిన సుదీర్ఘచర్చల అనంతరం ఈసమస్య పరిష్కారం అయినట్లు తాలిబన్ అధికారులు తెలిపారు. ఖతార్‌మధ్యవర్తిత్వంతో ఈమార్పిడి ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలమధ్య సాధారణ సంబంధాలస్థాయికి రావడానికి ఈచర్యలు దోహదంచేస్తున్నట్లు తెలిపారు. అమెరికా ఖైదీల్లో ఒకరయిన ర్యాన్‌కార్బెట్ కుటుంబం మీడియాతో మాట్లాడుతూ ర్యాన్ దూరం అయిన 894 రోజులు తమ జీవితంలో అత్యంత సవాళ్లతో కూడుకున్నవన్నారు. విదేశీపర్యటనలో ఉండగా తాలిబన్లు కిడ్నాప్‌చేసారని తిరిగి ఇన్నాళ్లకు తమకు అప్పగిస్తున్నందుకు అమెరికా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామన్నారు.

తుర్కియే హోటల్‌లో అగ్నిప్రమాదం

# 69 మంది మృతి, మరో 51 మందికి తీవ్రగాయాలు



**అంకారా, జనవరి 21:** వాయవ్య టుర్కియేలో మంగళవారం ఒక హోటల్ రిసార్టులో జరిగిన అగ్నిప్రమాదంలో 69 మందివరకూ చనిపోయారు. తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి ప్రమాదం వివరాలను వెల్లడించారు. తాళ్లసాయంతో అతిథులు అక్కడినుంచి బయటపడాలని ప్రనయత్నించారు. కిటికీలనుంచి బెడ్‌షీట్లు తాళ్లు మాదిరిగా వేలాడుతు కనిపించాయి. బయటపడేందుకు కొందరు దూకే ప్రయత్నంచేసి చనిపోయారు. అనేక మంది తుర్కియే మంత్రులు సంఘటన ప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలుప్రారంభించారు. దేశరాజధాని అంకారాకు వాయవ్యంగా 170 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్తల్‌కాయ రిసార్టులో ఈప్రమాదం జరిగింది. అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయా మాట్లాడుతూ ప్రస్తుతం 66 మంది చనిపోయారని, 51 మంది తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. 12 అంతస్తుల్లో నిర్మించిన గ్రాంట్ కర్తాల్‌హోటల్‌లో ఈ ప్రమాదం తెల్లవారుజామున 3.27 గంటలకు జరిగింది. హోటల్‌ను ఎక్కువశాతం కలపతోనే నిర్మించారు. మొత్తం 238 మంది అతిథులు హోటల్‌లో ఉన్నట్లు తెలిపారు. రెండువారాలపాటు స్కూళ్లకు సెలవులు రావడంతో గెస్ట్‌లు ఎక్కువమంది వచ్చినట్లు తేలింది. ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. మంటలను అదుపుచేయడం ఒకదశలో అగ్నిమాపక సిబ్బందికి కూడా కష్టతరంగా మారింది. అయితే తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇప్పటికీ ఆ కార్యక్రమం కొనసాగుతూనే ఉందని మంత్రి వెల్లడించారు.

# పంచాయతీ పోరుకు తుది ఓటర్ల జాబితా!



**శ్రీనగర్, జనవరి 21:** జమ్ముకాశ్మీర్ ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సవరించి తుదిజాబితాను ప్రకటించడంతో మొత్తం 70 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా కేంద్రపాలితప్రాంత పంచాయతీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈనెల ఒకటవ తేదీనే తుదివిడత జాబితాను ప్రకటించేందుకువీలుగా సవరణలను ఆమోదిం చింది. రివిజన్‌ను గత ఏడాది నవంబరు 11వ తేదీ నుంచే ప్రారంభించారు. మ ఒత్తం 3,41,072 మంది కొతనత ఓటర్లు వచ్చారు. వీటిలో 1,10,768మంది ఓటర్లను తొలగిం చారు. కొందరు మరణించడం లేదా వేరొకచోటికి బదలీకావడం వంటివి జరిగాయి. వీటితోపాటు 10,726మంది ఓటర్లు సవరణలుచేసుకోగా 31,180 మంది ఓటర్లు ఇతర పంచాయతీ హల్కాస్, వార్డులకు తరలిపోయినట్లు గుర్తించారు. తుదివిడతగా జాబితా మొత్తం 7000670 మంది ఉన్నట్లు తేలింది. వీరిలో 35,66,475మంది పురుషులు, 34,34,048 మంది మహిళలు ఉంటే 147 మందిట్రాన్స్ జెండర్లు కూడా ఉన్నారు. జనవరి ఒకటవ తేదీనాటికి 18 ఏళ్లనిండినవారికి తుది విడత ఓటర్లజాబితాలో చేర్చారు. 2023 అక్టోబరు నవంబరునెలల్లో జరగాల్సిన ఎన్నికలు వాయిదాపడుతూ వచ్చాయి. ఒబిసి రిజర్వేషన్లపరంగా తలెత్తిన వివాదంతో వాయిదాపడ్డాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు కూడా అదేవిధంగా ఉన్నాయి. 2023 అక్టోబరునవంబరునెలల్లోనే మున్సిపాలిటీల కాలపరిమితి ముగిసింది. పంచాయతీలు ఐదేళ్ల కాలపరిమితి 2024 జనవరితో ముగిసింది. ఇక బిడిసిలు కూడా ఐదేళ్ల కాలపరిమితి ముగియడంతో వాటికి సైతం ఎన్నికలు జరగలేదు. జస్టిస్ జనక్‌రాజ్ కోత్వాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీలో రిటైర్డ్ ఐఎఎస్ రాజ్‌కుమార్ భగత్, ఎస్‌కౌస్త్ మాజీ ప్రొఫెసర్ మోహిందర్‌సింగ్ భద్వాల్‌లు పనిచేస్తున్నారు. ఈ కమిషన్ నివేదిక ఆధారంగానే ఇపుడు ఎన్నికల రిజర్వేషన్లు కూడా పూర్తిచేస్తామని ఎన్నికల అధికారులు చెపుతున్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సిఎం లక్ష్యాన్ని చేరుకుంటాం

## - ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్ ఎఫ్‌పిఒ సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని,రాష్ట్రంలో ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రోత్సహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నివేదిక సమర్పించనున్నట్లు 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఆయన నేతృత్వంలో ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ ఆథార్టి చైర్మన్ శేవల దత్తు,అత్తలూరి ఆర్గానిక్ ఫార్మింగ్ ఎప్‌పిఒ వ్యవస్థాపకులు నూతలపాటి సురేంద్ర,ఆర్గానిక్ ఫార్మింగ్ నిపుణులు శరత్‌కుమార్‌రెడ్డి పెద్దకూరపాడు నియోజకవర్గం అత్తలూరులోని అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్ ఎఫ్‌పిఒ సంస్థ సంబంధించిన కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని సచివాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి చుట్టు 75లక్షల మొక్కలు పెంపకం కోసం రైతుల భాగస్వామ్యం చేసేందుకే కార్యచరణ చేయనున్నామని,అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఆర్గానిక్ ఫార్మింగ్ పై రైతులను ప్రోత్సహించే విధంగా కార్యాచరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నత విద్యావంతులు పీఎం సూర్యాఘర్ పై ప్రజల్లో అవగాహన కలి ్పస్తున్నారని పిఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ చార్జీలు గతంలోరూ.1500-2000 ఉంటే ఇప్పుడు సూర్యాఘర్ వినియోగం ద్వారా రూ.300-400చార్జీలు పరిమిత ం అయ్యాయని అక్కడి యువత తెలిపారని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలో త్వరలోనే అక్కడి ప్రజాప్రతినిధుల ఆద్వర్యంలో వ్యవసాయాధికారులు సమక్షంలో పైలెట్ ప్రాజెక్టుగా ఆర్గానిక్ ఫార్మింగ్‌కి సంబంధించినటువంటి కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు.రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయ పంటలు పండించేందుకు ప్రోత్సాహం దిశగా రైతులకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ ఆథార్టి చైర్మన్ శేవల దత్తు తెలిపారు.అత్తలూరు లో సేంద్రీయ పంటలు పండించి వాటి ద్వారా పచ్చళ్ళు,కారం నూనె మొదలగు వాటిని అక్కడి రైతుల ఉత ్పత్తి చేస్తున్నారని 200పైచిలుకు ఆవులతోగోశాల్లో పాల ఉత్పత్తి చేస్తున్నారని బాగా డిమాండ్ ఉండడంతోఅక్కడ సగటు మూడు లీటర్ల అవసరం ఉంటే 1లీటర్‌మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని తద్వారా నాణ్యమైన ఉత్పత్తులకు ఉన్న డిమాండ్ అందరూ గమనించాలన్నారు.రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సిఎం ఆలోచనను నిజం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రతి పంటను ప్రకృతి వ్యవసాయంవైపు మల్లిస్తామని 100శాతం ఆర్గానిక్ ధృవీకరణ పంటల ఉత్పత్తి దిశగా సేంద్రీయ ఉత్పత్తులపై సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు తద్వారా ప్రకృతి వ్యవసాయం

# గందరగోళంలో సామాన్యభక్తులు!



## - ఆఫ్‌లైన్‌లో ఎస్‌ఎస్‌డి టోకెన్లు నిలుపుదలతో అయోమయం

## - ఇప్పటికే సాధారణ సర్వదర్శనంలో భారీగా భక్తులు

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం, వడ్డీకాసులవేంకటేశ్వర స్వామి దర్శనంకోసం దేశంనలుమూలల నుండి వస్తున్న సామాన్యభక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే ఉచిత సర్వదర్శన టోకెన్లు టిటిడి నిలుపుదలచేసింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఉన్నఫళంగా మంగళవారం ఉదయం ఈ టోకెన్లు జారీచేయాల్సి ఉన్నా అన్ని కౌంటర్లలో తాత్కాలికంగా నిలుపుదలచేశారు. దీంతో దర్శనం టోకెన్లకోసం తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులు బారులుతీరి నిలబడ్డారు. అయితే టోకెన్లు ఎందుకు రద్దుచేశారు, జారీ చేయక పోవడానికి కారణాలను మాత్రం టిటిడి అధికారులు వెల్లడించలేదు.పైగా సామాన్యభక్తులు తక్కువ సంఖ్యలోనే దర్శన టోకెన్లకోసం నిరీక్షించడం కనిపించింది. ఈనెల 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలకు సంబంధించి రోజువారీగా 43వేలవరకు ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి జారీచేయడం, అందుకున్న భక్తులు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్న విషయం విదితమే. కాగా సోమవారం వేకువజామున నుండి సాధారణ సర్వదర్శనంలో భక్తులను తిరుమలలోని వైకుంఠమ్-2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించడంతో పూర్తిగా 32కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఉన్న భక్తులకు వరుసక్రమంలో కంపార్టుమెంట్ల నుండి భక్తులను దర్శనానికి వదిలిపెట్టారు. ఇలా సోమవారం అర్ధరాత్రి వరకు 83,806మంది భక్తులకు మహాలఘులోనే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. ఎటువంటి టోకెన్లు లేకుండా, విఐపి బ్రేక్ సిఫార్సు దర్శనాలు రద్దుచేయడంతో సామాన్యభక్తులకే ప్రాధాన్యతనివ్వడంతో 83వేలమందికి దర్శనం చేయించే వెసలుబాటు కలిగింది. దీన్ని ప్రాతిపదికంగా తీసుకున్న టిటిడి తిరుమలలో భక్తుల రద్దీని మరింతగా క్రమబద్ధీకరించేలా మంగళవారం తాత్కాలికంగా ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయమై సంబంధిత ఐటి విభాగం అధికారులను, ఆలయ వర్గాలను కలసి అడిగినా సమాధానం మాత్రం రాలేదు. అధికారుల ఆదేశాలతో టోకెన్లజారీని నిలుపుదలచేశామని మాత్రం చెప్పారు. ఇదిలా ఉండగా పదిరోజుల వైకుంఠద్వారదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి తొలిరోజు తిరుపతిలో తొక్కిసలాట జరగడం, ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్షతగాత్రులైన భక్తుల నుండి తీసుకున్న అభిప్రాయంతో సాధారణ సర్వదర్శనంలో నేరుగా వైకుంఠమ్ 2లోకి అనుమతించి రద్దీ లేకుంటే నాలుగుగంటల్లో దేవుని దర్శనమ్ చేయించనున్నారనేది ప్రధానమైన సమాచారం.

రద్దీపెరిగితే కంపార్టుమెంట్లలోనికి అనుమతించి తిరిగి యాక్సిస్ కార్డులు ప్రవేశపెట్టి ఆ సమయానికి భక్తులు చేరుకుంటే క్యూలైన్లలోనుండి ఆలయంలోనికి అనుమతించేలా కూడా యోచనచేస్తున్నారు.

మొత్తంమీద తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సాధారణరోజుల్లో 20వేల టోకెన్లు, వారాంతం శని,ఆదివారాల్లో 25వేల టోకెన్లు జారీచేసే విధానంలో కొంతమార్పు తీసుకురానున్నారనేది తెలుస్తోంది.

# తిరుపతి బిజెపి అధ్యక్షుడుగా న్యాయవాది శ్రీనివాస్



**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లా బిజెపి నూతన అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది, ఆ పార్టీ అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం ఉదయం తిరుపతిలో జరిగిన బిజెపి తిరుపతి జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కలసి సామంచి నాయకత్వాన్ని బలపరిచారు. పైగా పార్టీకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడమేగాక పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ఆయన తనవంతుగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయనకు తిరుపతి జిల్లాలో సామాజిక వర్గం పూర్తిమద్దతుగా వుంది. బిజెపిలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు అండగా నిలబడుతున్నారు. తనపై ఉంచిన బాధ్యతను ,నమ్మకాన్ని పూర్తిస్థాయిలో కాపాడుతానని, ప్రజలతో కలసి పనిచేయడమే తనముందున్న కర్తవ్యమని సామంచి శ్రీనివాస్ అన్నారు. ఇదివరకు తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా కొనసాగిన శ్రీకాళహస్తిప్రాంతవాసి చంద్రప్ప పార్టీలో నామమాత్రంగానే మిగిలిపోయారనే నైరాశ్యం ఉంది.

# మధుమూర్తిని మాయచేసేందుకు దందాకు తెరలేపిన బిఎడ్ కళాశాలల యాజమాన్యాలు

## - కూటమి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకోవాలి

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆయన నిజాయితీ, నిబద్ధత, పట్టుదలగా పని చేసే అధికారి. నీతి నిజాయితీలకు నిలువుటద్దంలాగా ఆయన గురించి తెలిసిన వాళ్ళు ఘనంగా చెప్పుకుంటూ ఉంటారు. రాజకీయ నాయకుల మౌఖిక ఆదేశాల కంటే ప్రభుత్వ నిబంధనలు ఆయనకు మార్గదర్శకం. తనకు ఏ బాధ్యత అప్పగించినా ఆ పనిలో నిమగ్నమై నిబంధనల ప్రకారం నడుచుకుంటూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వం సూచించిన విధంగా పనులు వేగవంతంగా జరిగేందుకు కృషి చేయడమే ఆయనకు తెలిసిన విద్య. గడిచిన పదేళ్ల కాలంలో అప్పట్లో పని చేసిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం పెత్తం దారులు పనితీరు కారణంగా ప్రభుత్వ ప్రతిష్ఠతకు మచ్చ తెచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలిని గాడిలో పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తదితరులు ఏరికోరి తెచ్చుకున్న ఉన్నత విద్యావంతులు నీతివంతమైన పాలనను అందించడంతో పాటు నిర్దేశించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేయడంలో ఘనపాటిగా పేరు గాంచిన ప్రస్తుత మధుమూర్తిని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి అయినప్పటికి ఆయన విధి నిర్వహణలో భాగంగా ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వరి నందు ఐఐటీ నందు ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మూడేళ్ల పాటు ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా పని చేసేందుకు డిప్యూటేషన్‌పై రావడం జరిగింది. ఇంత వరకు భాగానే ఉంది. ఎలాంటి అధికారి ఉన్నత విద్యామండలికి చైర్మన్‌గా వచ్చిన సదరు అధికారిణి మనసు చేతను, మాయ చేతను అవేమి పనిచేయకపోతే పనిచేతనో లోబపర్చుకుని తాము చేయాలనుకున్న పనులన్ని ఉన్నత విద్యామండలి కేంద్రంగా ఎడ్యుకేషన్ మాఫియాను నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు రాడ్ తేలి ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 2014- 2019 సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి అప్పటి రాష్ట్ర విద్యాశాఖలో పలువురు పెద్దలు ఏపీ ఉన్నత విద్య మండలి అధికారులను మాయచేసిన బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహారించి బీఎడ్ అడ్మిషన్ల నిబంధనలకు నీళ్లు వదిలి తమకు నచ్చినట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహారించారు. ఆ తరువాత 2019-2024 కాలంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యామండలిని బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు శాసించాయి. అక్కడ పని చేస్తున్న అధికారులను గుప్పిట్లో పెట్టుకుని ఎన్ని రకాల దందాలు చేయాలో అన్ని విధాలుగా చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మారిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలికి చెందిన కొన్ని ఫైళ్ళను కృష్ణానది కరకట్ట వద్ద తగలబెట్టారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అందులో సగానికి పైగా బీఎడ్ కళాశాలలకు చెందిన ఫైల్స్ ఉన్నాయన్నది అప్పట్లో పలు ఆరోపణలు వచ్చాయి.

# దుర్గమ్మకు హుండీలో రూ.3కోట్ల కానుకలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెకి ్కంచగా రు.3,22,45,920ల నగదు, బంగారం 618 గ్రాములు, వెండి 6కెజిల 28 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్‌ఎ డాలర్లు 773 , ఆస్ట్రేలియా డాలర్లు 125 డాలర్లు, సౌదీ రియాల్స్ 30, యూరోలు 5, యుఎఇ దిర్హామ్స్ 35, కెనడా డాలర్లు 205, సింగపూరు డాలర్లు 14, మలేషియా రింగెట్లు 93, థాయిలండ్ 120 భాట్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, స్కాట్లాండ్ 10 పౌండ్లు, న్యూజిలాండ్ 10 డాలర్లు, హాంకాంగ్ 10 డాలర్లు, ఖతర్ 50 రియబ్‌లు, ఒమన్‌లు 400 బైసా, కువైట్ 0.5దినార్‌లు లెక్కించినట్లు ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు . ఇఒ, డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ లెకి ్కంపుల్లో అమ్మవారి సేవాదారులు, ఏఇఒలు, ఎండోమెంట్ అధికారులు, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్ పాల్గొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ హుండీల ద్వారా డిసెంబర్ 31 నుండి జనవరి 20 వరకు రు.1,13,084లు లభించాయని ఇఒ తెలిపారు. దుర్గమ్మను మంగళవారం సిఎం కార్యదర్శి ఏవి రాజమౌళి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రంలను ఇఒ కె రామచంద్రమోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు .



ముఖ్యమంత్రి కార్యదర్శి ఎవి రాజమౌళికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# శివరాత్రి సాంస్కృతిక కళావేదిక రూపకల్పన

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబులు యుద్ధ ప్రాతిపదికపై చక చకా సాగుతున్నాయి.ఈ నేపధ్యంలో రాజగోపురం పక్కనే ఏర్పాటు చేయనున్న ధూర్జటి కళాప్రాంగణం వేదిక రూపకల్పనకు సిద్దం చేస్తున్నారు. గత ఏడాది ఇక్కడ వేదిక స్క్రిన్‌ను రూ.7లక్షలతో రూపకల్పన చేసారు.ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా రూపొందించుటకు పనులు అప్పగించారు. పానగల్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రతాప్ అనే యువకుడు కళావేదికను రూపకల్పన చేసారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు.గతంలో సన్నిధివీధిలోని ప్రస్తుత కార్‌పార్కింగ్ వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసే వారు.కానీ భక్తులకు అందుబాటులో స్థానికులు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా కళావేదిక వెనుక సీన్‌ను రూపొందించారు.

# మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతికి భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో** .తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణించి 20 ఏళ్ల గడిచిన నేపథ్యంలో, ఈ సారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాది మందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# నివేదిక సిద్ధమైతే ఇంకొందరిపై చర్యలు

## - 8న బందోబస్తు - పోలీసులపై వేటు తప్పేలాలేదు!

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు ముగియడంతో... ఉచిత దర్శనాలకోసం సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసిన ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలో చోటుచేసుకున్న పరిణామాలపై నివేదికలు సిద్ధమవుతోంది. ముందస్తు ప్రణాళిక లేకుండా ఉన్నఫళంగా భక్తులను క్యూలైన్లలో అనుమతించే విషయంలో ఆయా చోట్ల విధుల్లో ఉన్న కొందరు పోలీసు, టిటిడి అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందనేది ప్రాథమిక విచారణలోనే తేల్చారు. దీనిపై 9వతేదీ తిరుపతికి చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, వైసిపి అధినేత వైఎస్‌జగన్ కూడా తీవ్రస్థాయిలో విచారం వ్యక్తం చేసిన విషయం విదితమే.వేలసంఖ్యలో భక్తులు పలు చోట్ల టోకెన్ జారీచేసే కేంద్రాల వద్ద గుమికూడటం, ఒకటిరెండుచోట్ల కౌంటర్లకు దూరంగా ఖాళీస్థలలాల్లో భక్తులను ఉంచడం జరిగింది. వీరందరినీ నియంత్రించి వరుసక్రమంలో పంపే విషయంలో పోలీసులు, టిటిడి సిబ్బంది అజాగ్రత్తగా వ్యవహరించడమే ప్రధాన కారణంగా తేల్చారు. దర్శన టోకెన్లు కోసం వచ్చి ఒకేసారి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పవడం సంచలనం కలిగించింది. 50మందివరకు క్షతగాత్రులవడం జరిగింది. బాధితులందరికీ టిటిడి నగదు పరిహారం చెల్లించినా ,పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగియడంతో టిటిడి చరిత్రలో ఇదివరకు జరగని అనూహ్య విషాదఘటనలతో దేశం మొత్తం కలతచెందింది. దేశం నలుమూలల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం, జిల్లా అధికారగణం విఫలమైందనేది భక్తుల్లో వినిపించిన నిరసనలు. ఈ కారణంగానే సొమ్మసిల్లి భక్తులు క్రిందపడిపోతే తొక్కిసలాట జరిగిందనేది కూడా భక్తుల్లోనే వినిపించిన వాదనలు. ఈ నేపథ్యంలో ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల ప్రాంగణం, శ్రీనివాసం,విష్ణునివాసం ప్రాంగణాల్లో జరిగిన తప్పిదాలతో భారీ చెడ్డపేరును టిటిడి మూటగట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈ ఘటనపై ఉన్నఫళంగా ఒక్కరోజులోనే టిటిడి జేఈఓ గౌతమి. సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడును ఆయా స్థానాల నుండి తప్పించారు. తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డిలపై సస్పెన్షన్ వేటువేశారు. ఇంకా తాజాగా తిరుపతి టౌన్ డిఎస్పీ జె.వెంకటనారాయణ పనితీరు,ఒకింత పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ఒకింత కారణమని భావించినట్లు చెప్పారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియాపై అవగాహన కోసం విజయవాడలో తమన్ మ్యూజికల్ నైట్





తమన్ మ్యూజికల్‌నైట్ పోస్టరును ఆవిష్కరిస్తున్న నారా భువనేశ్వరి

**విజయవాడ.జనవరి21, ప్రభాత వార్తప్రతినిధి:** తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగించేందుకు ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మైదానంలో తమన్ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తున్నటు ఎన్టీఆర్ ట్రస్టు అధినేత నారా భువనేశ్వరి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఒక సమావేశ ప్రాంగణంలో మీడియాతో తలసేమియాపై అవగాహనకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజికల్ నైట్‌కు టిక్కెట్లు ద్వారా ప్రజామద్దతును కోరుతున్నామన్నారు. షో ద్వారా వచ్చే నిధులన్ని తలసేమియా వ్యాధి గ్రస్తులకు వినియోగిస్తామన్నారు.తమన్ మ్యూజికల్ నైట్ టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉన్నాయని భువనేశ్వరి తెలిపారు.అంతేకాకు హైదారాబాద్‌లో తలసేమియా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు. త్వరలో ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేస్తామనిభువనేశ్వరి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరవుతారనిభువనేశ్వరి తెలిపారు.మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి పవన్ కల్యాణ్‌ను ఆహ్వానిస్తామన్నారు.ఇక విజయవాడలో తమన్ మ్యూజికల్ నైట్‌కు సంబంధించిన భారీ పోస్టర్ నారా భువనేశ్వరి ఆవిష్కరించారు.

# రైల్వే నిఘా విభాగం అధికారుల విస్తృత తనిఖీలు



**గుంతకల్లు రైల్వే,జనవరి 21,ప్రభాతవార్త** రాష్ట్ర నిఘా విభాగం,జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నిఘా విభాగం అధికారులు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జంక్షన్ కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర నిఘా అధికారుల,అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైల్వే జంక్షన్,స్టేషన్‌లలో ముమ్మరంగా రైల్వే సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. గుంతకల్లు రైల్వేస్టేషన్/జంక్షన్‌లో అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు,ఉగ్రవాదుల దాడులు,ఆస్తులకు సంబంధించిన నేరాలు,రైళ్లలో చోరీలు,అక్రమ మాదక ద్రవ్యాల సరఫరా,పండుగ వేళలో అధిక రద్దీ సమయంలో విదేశీయుల రాకపోకలపై కదలికలు,మహిళల అక్రమ రవాణా,రైల్వే యూనియన్,రాజకీయ పార్టీల ధర్నాలు,రాస్తారోకోలు జరిగిన పక్షంలో రైల్వే స్టేషన్‌లో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండ ఉండేందుకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి,ఎలాంటి సౌకర్యాలు అవసరం వంటి కీలకమైన వివరాలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తనిఖీల్లో అనంతపురం జిల్లా ఇంటెలిజెన్స్ డిఎస్‌పి రాంబాబు,గుంతకల్లు ఆర్‌డిఓఎం బివియస్ బి శ్రీనివాస్,మున్సిపల్ కమీషనర్ సిఎంఎ నయీమ్, ఎఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వర్‌రెడ్డి, స్థానిక డిఎస్‌పి శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి,రైల్వే ఎఎస్‌సి అనిల్ కుమార్ సింగ్,సిఐలు మనోహర్,మస్తాన్, అజయ్‌కుమార్,వసంతకుమార్,వసంతరావు,వెంకట కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు నందగోపాల్,సత్యనారాయణ,స్టేషన్ మేనేజర్ మురారి,లాల్ మీనా,హరిక్రిష్ణ, సంబంధిత విభాగాలకు చెందిన సిబ్బంది నిఘా విభాగం అధికారులు రైల్వే ట్రాక్,రైల్వే స్టేషన్,ప్లాట్‌ఫారాలు విస్తృతంగా తిరిగి తనిఖీలు నిర్వహించారు. అనంతరం అవసరమైన సదుపాయాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చించి తగు సూచనలు చేశారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

# సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి

## - మిట్టల్ గ్రూప్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్‌ను కోరిన మంత్రిలోకేష్



**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ మిత్తల్ గ్రూప్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ ను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ సర్కార్ ప్రతిపాదనలపై లక్ష్మీమిత్తల్ సానుకూలంగా స్పందించినట్లు లోకేశ్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేసే ఆర్సెలర్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు దావోస్ పర్యటనలో భాగంగా మిత్తల్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్,, సీఈఓ ఆదిత్య మిట్టల్ లో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశమైంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలపై లక్ష్మీమిత్తల్ తో మంత్రి నారా లోకేశ్ చర్చించారు. భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. ఏపీలో సోలార్ సెల్ తయారు ప్లాంట్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని చెప్పారు. ఎంటీపీఏ సామర్థం గల పోర్టు, వైజాగ్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ కొలువై ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని లోకేశ్ వారికి వివరించారు. బలమైన ప్రభుత్వం మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని చెప్పారు. భావనపాడుమూలపేట ప్రాంతం తయారీ, రవాణా, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అవకాశాలు కలిగి ఉందని పేర్కొన్నారు. హెచ్‌పీసీఎల్-మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ హెచ్ఎంఈఎల్ హెచ్ పీసీఎల్‌మిత్తల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో 2 గిగా వాట్స్ సామర్థం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను భారత్ లో ఏర్పాటు చేయాలని భావిస్తుంది.

ఈ ప్లాంట్ ను ఏపీలో ఏర్పాటు చేయాలని లోకేశ్ లక్ష్మీమిత్తల్ ని కోరారు. తద్వారా 2,000ల మందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఆర్సెలర్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టను ఏపీలో ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మీమిత్తల్ గుర్తు చేశారు. అనకాపల్లి జిల్లా సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రీన్‌కో హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్టను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారతదేశంలోని గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం కలిగి ఉందని తెలిపారు.

# సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి:మంత్రి కొల్లు రవీంద్ర





నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలో ప్రసంగిస్తున్న కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ రంగంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగినపుడు మాత్రమే మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.భువనేశ్వర్‌లో నిర్వహించిన నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలోసస్టైనబుల్ మైనింగ్ ఫర్ వికసిత్ భారత్ మూడో సదస్సులో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఉన్న అపార అవకాశాలు, క్రిటికల్ మైనింగ్ ఆవశ్యకతను మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. దేశస్థాయిలో మైనింగ్ శాఖల సదస్సుల ద్వారా రాష్ట్రాలు తమ సూచనలను,, పాలసీలను, అవసరాలను, ఆకాంక్షలను పరస్పరం పంచుకోవడానిక అవకాశం కలుగుతుంది. ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు, యువతలో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది.

డీఎంఎఫ్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల పెంపు సహా సమగ్రాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. భారతదేశం గత 75 సంవత్సరాల్లో స్టీల్, సిమెంట్, అల్యూమినియం వంటి అనేక ఉత్పత్తుల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇనుప ఖనిజం, బాక్సైట్, లైమ్ స్టోన్ లాంటి లాంటి కీలక మినరల్స్ ఎగుమతిలో తమదైన ముద్ర వేసుకున్నాం.

# అంబేడ్కర్ స్మృతివనం పనులను త్వరలోనే పూర్తి చేస్తాం

## - మంత్రిడాక్టర్ బాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ.జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మంత్రి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం ను సందర్శించి, మిగిలిపోయిన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జీవానికి కూటమిప్రభుత్వం కృషి



**గోపాలపురం జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాత్రికేయులతో మాట్లాడుతూ.వేలాది మంది తెలుగోళ్ళు కలిసి విరోచితపోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు ను కాపాడతామని అన్నారు. చంద్రబాబు హస్తీన పర్యటనకు వెళ్లిన ప్రతీసారి ఆంధ్ర కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు.నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్, ప్లాంట్ కు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని, కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందని, విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును, పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని. 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్ధ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అప్పుల్లో కూరుకుపోయిందని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేకదృష్టి సారించిందన్నారు.సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కూమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ విన్నవించగానే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందని.నేడు స్టీల్ ప్లాంట్,ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి రూ.11,440 కోట్లుకేంద్ర ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెంకటరాజు అన్నారు.

# 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ప్రత్తిపాడు , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టాలేసుకుని కలసితిరిగిన ఆ స్నేహితులు మంగళవారం ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. స్నేహితులంతా ఒకట్టై స్నేహబంధాన్ని మరింతగా బలపర్చుకొన్నారు. శాంతి ఆశ్రమం, శాంతి ఎయిడెడ్ హై స్కూల్ 1999%-%2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా 25 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో కేక్ కట్ చేసి 25 ఏళ్ళ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈరోజు శాంతి ఆశ్రమం ఓంకార్ స్వామీజీ జయంతి సందర్భంగా స్వామీజీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని గొల్లప్రోలు కోకో పామ్ హౌస్ ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. వివిధ వృత్తుల్లో, ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధవే ముఖ్యమంటూ ఒకచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాలు పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మ్యూజికల్ ఛైర్ గేమ్‌లో విజేతలుకు బహుమతులను అందజేశారు. ముందుగా పరిచయం కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రూప్ ఫోటో దిగి తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. మరొకసారి కలుద్దాం అంటూ ఒకరిని ఒకరు ఆత్మీయ వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక కు కృషి చేసిన స్నేహితులును తోటి విద్యార్థులు అభినందించారు.

# దేశంలోనే అగ్రగామి పరిశోధనా సంస్థగా ఎన్ఐఆర్‌సిఏ అవతరించాలి

**- కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

వాణిజ్య వ్యవసాయానికి దేశంలోనే అగ్రగామి పరిశోధనా సంస్థగా జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ అవతరించి రైతులకు మరింత సేవ చేయాలని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం ఐ సి ఏ ఆర్ - ఎన్ ఐ ఆర్ సి ఏ అవతరణ దినోత్సవం ను రాజమండ్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారత రైతాంగం ఎన్ ఐ ఆర్ సి ఏ ద్వారా ఎంతో లబ్ది పొందగలరన్నారు. గత 75 సంవత్సరాలుగా సిటి ఆర్ ఐ పొగాకు రైతుల ఆర్థిక జీవన స్థితి గతులను మెరుగుపరచడానికి విశేషంగా కృషి చేసిందన్నారు. ఇప్పుడు ఈ సంస్థ పరిధిని పెంచుతూ పొగాకుతో పాటు అదనంగా పసుపు, మిరప, ఆముదం, అశ్వగంధ పంటలను



చేర్చడం, ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వాణిజ్య వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయాలు పెంచే దిశగా ఎన్ ఐ ఆర్ సి ఎ గా రూపాంతరం చెందడం ఎంతో హర్షదాయకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా రైతుల ఆదాయం రెట్టింపు దిశగా, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, వ్యవసాయాన్ని వాణిజ్యంగా తీర్చిదిద్ది దిగుమతులను తగ్గించుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్ ఐ ఆర్ సి ఏ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఐసిఏఆర్ - సిటిఆర్ఐ నుండి ఐసిఏఆర్ - ఎన్ఐఆర్‌సిఏగా రూపాంతరం చెందవలసిన ఆవశ్యకత, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక మొదలైన అంశాలను ప్రజెంటేషన్ ద్వారా శేషు మాధవ్ వివరించారు. ముందుగా ఎన్ఐఆర్సీ ఏలోగో, భవన సముదాయ పేరును మంత్రి ఆవిష్కరించారు. ఈ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి పొగాకు, పసుపు, అశ్వగంధ, ఆముదం పంట సాగు రైతులు, తమిళనాడు రాష్ట్ర అశ్వగంధ రైతులు, ఏపీ సీఎంఎఫ్ ప్రకృతి వ్యవసాయ రైతులు, ఐ సి ఏ ఆర్ సంస్థల శాస్త్రవేత్తలు, రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన శాఖ పంటల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు, అతిధులను సాలువ కప్పి సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ సోమ వీర్రాజు, గుంటూరు పొగాకు బోర్డు ఛైర్మన్ సిడిపోతు యశ్వంత్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్. మేరా తదితరులు పాల్గొన్నారు.

# ధనాత్మక దృక్పథంతో లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**అంబాజీపేట , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

ప్రతి విద్యార్థి ధనాత్మక (పాజిటివ్) దృక్పథంతో తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని,రాబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విదార్థులు ముఖ్యంగా ఆలోచన చేయాలని బీవీసీ అక్షరా ఐఐటీ స్కూల్, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు యక్కలదేవర సురేష్ కుమార్ అన్నారు. మండలంలోని తొండవరం జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం పీవీ. కేశవాచార్యులు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాకాలంలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులు సాధించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మట్టపర్తి రాంబాబు, సీనియర్ ఉపాధ్యాయులు మానుకొండ చంద్రరావు, పిల్లి త్రిమూర్తులు, ఆదుర్తి వెంకట అప్పారావు, పాటి వెంకటేశ్వరరావు,పినిపే సత్యనారాయణ, వలవల శ్రీబాలాజీ పాల్గొన్నారు.

# పాత్రికేయుల పోస్టల్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ



**శంఖవరం జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

పాత్రికేయులు సంక్షేమానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి)పేర్కొన్నారు. శంకవరం ప్రెస్ క్లబ్ సభ్యులకు సొంత నిధులతో పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించి కార్డులు పంపిణీ కార్యక్రమం మండలంలోని కత్తిపూడి లో గల జెడి కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో బాబి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొనస్తా పరిష్కరించేందుకు నిరంతర పాత్రికేయులు కృషి చేస్తున్నారన్నారు పోస్టల్ ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబానికి భరోసా కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ప్రతి ఏడాది పోస్టల్ ఇన్సూరెన్స్ కు అయ్యే మొత్తాన్ని తానే భరిస్తానని భరోసా కల్పించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు ఇన్సూరెన్స్ చేయించిన దాత సూర్యకిరణ్ ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# కేసులు పెట్టి వేధిస్తున్నారు..నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**మామిడికుదురు , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

తమపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,టీటీడీ ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కడప కు చెందిన సిద్ధవటం యానాదయ్య ఆవేదన వ్యక్తంచేశారు.మంగళవారం అప్పనపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పనపల్లి శ్రీబాల బాలాజీ దేవస్థానం కళ్యాణకట్టలో పనిచేస్తున్న వారిలో సక్రమంగా విధులకు రాని వారిని,65 సం. వయసు పైబడిన వారిని తొలగించి 24మందిని విధుల్లోకి తీసుకున్నా రన్నారు. ఇండోమెంట్స్ కమీషనర్, అప్పటి ట్రస్ట్ బోర్డు,ఇతర దేవాదాయ శాఖ అధికారుల నిర్ణయం మేరకు ఈ ఒప్పందం జరిగిందన్నారు.ఇందులో తన ప్రమేయం ఎంతమాత్రం లేదన్నారు.అయితే అనర్హులుగా గుర్తించి తొలగించిన పది మంది దగ్గర నుండి 50 వేలు చొప్పున ఐదు లక్షలు ముడుపులు తీసుకున్నట్టు తనపై తప్పుడు ఫిర్యాదు చేయించి, దానిపైకేసు నమోదు చేయించారని



ఆవేదన వ్యక్తంచేశారు.తాను ఇటువంటి తప్పుడు కేసులకు జడిసేవాడిని కాదన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తప్పుడు కేసులు బనాయించడం మాను కోవాలని సూచించారు. ఎన్నికల ముందు ప్రకటించినట్టుగా నాయీబ్రాహ్మణులకు రూ.25 వేలు వేతనం,శ్యాస్వత ఉద్యోగకల్పన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్,ఎపి ఆలయాల కేశ ఖండనశాల రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి రామదాసు,అప్పనపల్లి కళ్యాణ కట్ట అధ్యక్షుడు ఆర్.ఎన్.వి. ఎస్.ప్రసాద్, కార్యదర్శి పి.వి.వి. దుర్గారావు,స్థానిక నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించాలి : ఎంపీపీ దొమ్మేటి



**అంబాజీపేట, జనవరి 21, ( ప్రభాతవార్త ) :**

మండలంలోని 16 గ్రామ పంచాయతీల విద్యుత్ సరఫరాల ఎదుర్కొంటున్న అంతరాయాలను తగ్గించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచ్లు, విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య లేకుండా అవసరమైన చోట నూతన ట్రాన్సా ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ వైర్లు కిందకు వేలడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మతులకు గురైన ట్రాన్స్ ఫార్మర్లను తొలగించి వాటి స్థానే నూతన ట్రాన్సార్మలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపిటిసి సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సర్పంచులు జల్లి బాలరాజు, దొంగ నాగేశ్వరరావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, కోట బేబిరాణి, నాయకులు వాసంశెట్టి పెదబాబు, పితాని వీరాస్వామి,విద్యుత్ సబ్ ఇంజనీర్ కె.మోహన్, విద్యుత్ శాఖ ఎల్.ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ రైతు ఈ-పంట చేసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి



**గండేపల్లి జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం కె గోపాలపురం, ఉప్పలపాడులో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం రబీ-24-25 పంట నమోదు ధ్రువీకరణ జరుగుతుందని దాళ్వా పంట వేసిన ప్రతి రైతుఈ-పంట చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో చంద్రమౌళి, విఏఏ అలీషా, విహెచ్ ఏ సుధ రైతులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడి గా బిక్కిన విశ్వేశ్వరరావు ఎన్నిక



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 21 ( ప్రభాతవార్త ) :**


భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా బిక్కిన విశ్వేశ్వర రావు ఎన్నికయ్యారు. కాకినాడ దేవాలయం వీధి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంస్థాగత బిజెపి ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ కోడూరి లక్ష్మీనారాయణ రిటర్నింగ్ అధికారిగా ఎన్నికలు నిర్వహించగా పార్టీ ఆదేశాల మేరకు 1994 నుండి భారతీయ జనతా పార్టీకి విశేష సేవలు అందించిన విశ్వేశ్వరరావు ను అధ్యక్షుడిగా ప్రకటించారు. అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వాదం తీసుకున్నారు. పలువురు భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలు గజమాలను వేసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపి దేవాలయం వీధిలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర రావు మీడియాతో మాట్లాడుతూ పదవి రావడంతో మరింత బాధ్యత పెరిగిందని రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎక్కువ సీట్లు గెలుపొందేందుకు కృషి చేస్తానని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి అందర్నీ కలుపుకొని ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మాధవ్, మాలకొండయ్య, పైడా కృష్ణమోహన్, రంబాల వెంకటేశ్వరరావు, చిలుకూరి రాంకుమార్, లక్ష్మి ప్రసన్న, మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు, కాళ్ల ధనరాజు, అప్పాజీ,పక్కి మణి బాల, చోడిశెట్టి రమేష్, పైడా రవీంద్ర , కుండల సాయి,గేసాల శ్రీనివాసరావు,అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూ.కోటి విరాళాలతో శివాలయం నిర్మాణం

**మామిడికుదురు , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం బి.దొడ్డ వరం గ్రామంలో దాతల విరాళాలు రూ.కోటి రూపాయల వ్యయంతో శ్రీ ఉమా సోమేశ్వరస్వామి వారి నూతన ఆలయాన్ని పునఃనిర్మించారు.శిథిలావస్థకు చేరిన పాత ఆలయాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలోనే నూతన ఆలయాన్ని నిర్మించారు.నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఈనెల 29వ.తేదీ నుంచి ఫిబ్రవరి 2వ.తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ వారు మంగళవారం తెలిపారు.దీనిలో భాగంగా ఐదు రోజులు ప్రత్యేక పూజలతో పాటు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.శ్రీ గణపతి, సుబ్రహ్మణ్యస్వామి,శ్రీ పార్వతీ



సోమేశ్వరస్వామి శివలింగం, వృషబాలు, బలిపీఠం ,ధ్వజ స్థంభం,శ్రీ గణపతి ఆలయశిఖర,శ్రీ పార్వతీ సోమేశ్వరస్వామి ఆలయ శిఖర ప్రతిష్ట జరుగుతుందన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**శంఖవరం , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి నేత పాలం చిన్న పేర్కొన్నారు మండలంలోని మండపం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారం చేపట్టినప్పటికీ అనుకున్న స్థాయిలో గ్రామాల అభివృద్ధి సాధించలేదని నేడు కూటమి ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని నినాదంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు పంచాయతీ కార్యదర్శి ఈవోపిఆర్డి చక్రవర్తి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అని సదుపాయాలను కల్పిస్తూ గ్రామాభివృద్ధిపై దృష్టి సారించడం జరిగిందన్నారు సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు అనంతరం గ్రామస్తులు ఫిర్యాదులను సేకరించారు ప్రధానంగా రోడ్లు డ్రైన్లు పై త్రాగునీటిపై దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళకు రక్షణ సమితి సహాయం



**గోపాలపురం జనవరి 21, ( ప్రభాతవార్త ) :**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు గోపాలపురం రక్షణ సేవా సమితి సహాయం చేసింది. గోపాలపురం పెద్దగూడెం గ్రామానికి చెందిన సువార్తికు రాలు బట్టు భారతి అనే మహిళ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడి మంచానికి పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న రక్షణ సేవా సమితి సభ్యులు.. బాధితురాలికి రూ.5 వేల ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్య ం ప్యాకెట్ ను అందజేసారు. రక్షణ సేవా సమితి అధ్యక్షులు గెల్లా ఎలీషా ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజ్ పాల్, సహాయ కార్యదర్శి, రత్నరాజు, చీఫ్ అడ్వైసర్ దాసరి రామారావు, చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చెయ్యడంలో తమ సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందని వారు పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా

## : సంక్షోభం నుండి ఆదుకున్న చంద్రబాబు : కో కో ఆర్డినేటర్ బాబి





**కాకినాడ రూరల్, జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రరాష్ట్రా మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడాని ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షోభం నుండి ఆదుకున్నారని కాకినాడ రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అన్నారు. సిఎం చంద్రబాబు హస్తిన పర్యటనకు వెళ్ళిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందనీ అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ము కోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని కూటమి నేతలు ఆహర్నిశలు శ్రమిస్తు న్నారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆర్థిక సంక్షోభం లో కూరుకు పోయిందని, దీనిని ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం పై కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయన్నారు. 1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ గారితో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారన్నారని గుర్తు చేశారు.

ఈ సమావేశం లో గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కరప మాజీ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, కముజు నెహ్రూ, గుడాల లోవరాజు, దానరి దొరబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 21( ప్రభాతవార్త ) :**
2025 జనవరి 22 నుండి 30 వరకు జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షల నిర్వహణను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జె ఈ ఈ మెయిన్ -2025 పరీక్షల నిర్వహణా పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జనవరి 22, 23 , 24, 28 , 29 , 30 తేదీలలో పరీక్షలు వేదిక పేరు ION డిజిటల్ జోన్ IDZ లూథర్గిరి, రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, లూథర్గిరి, రాజమహేంద్రవరంలో నిర్వహించడం జరుగు తుందన్నారు. జె ఈ ఈ మెయిన్స్ పరీక్ష సమయాలు: మొదటి షిఫ్ట్ ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం



12.00 వరకూ , రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 03.00 నుండి సాయంత్రం 06.00 వరకు నిర్వహిస్తా మన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఉదయం షిఫ్ట్ నకు ఉదయం 7.00 నుంచి 8.30 వరకూ, మధ్యాహ్నం షిఫ్ట్ నకు మ.1.00 గంట నుంచి మ.2.30 వరకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఏటువంటి ఎలక్ట్రానిక్ గడ్జెట్స్, వస్తువులను అనుమతించడం జరగదన్నారు. పరీక్షా కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జె ఈ ఈ మెయిన్స్ పరీక్ష లకి హాజరయ్యే అభ్యర్థులు 22-01-2025 షిఫ్ట్-1: 890 మంది, షిఫ్ట్ 2 కి 884 , 23-01-2025 షిఫ్ట్-1 కి 886 , షిఫ్ట్ 2 కి 884 , 24-01-2025 షిఫ్ట్- 1 :కి 885 , షిఫ్ట్ 2 కి 886 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

28, 29, 30 తేదీలలో పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వివరాలు రెండు రోజుల్లో తెలియ చెయడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. జిల్లా పశు సంవర్ధక అధికారి టి. శ్రీనివాస రావు, సిటీ కో ఆర్డినేటర్ ఏ. రాజేంద్ర నాథ్, డిప్యూటీ తహసీల్దార్ వి. శ్రీనివాస రావు, వేగేశ్వరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. శ్రీనివాస్, డిటి బివీ కృష్ణ శాస్త్రి, వర్ష జైన్ , విలేజ్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలను పాటిస్తూ యువత వాహనాలను నడపాలి : రవాణాశాఖ కమీషనర్ కె.శ్రీధర్

## - ప్రగతిలో "రహదారి భద్రత పై అవగాహన

**గండేపల్లి , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
రహదారి నియమాలను పాటిస్తూ యువత వాహనాలను నడిపినప్పుడు రోడ్డు ప్రమాదాలను మరింత నివారించడానికి వీలుంటుందని,రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం యువతే ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా రవాణాశాఖ కమీషనర్ కె.శ్రీధర్ అన్నారు. గండేపల్లి మండలం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "36వ రహదారి భద్రతా మాసోత్సవాల"లో భాగంగా జిల్లా రవాణాశాఖ కమీషనర్ కె. శ్రీధర్ ,పెద్దాపురం డి.ఎస్.పి.డి.శ్రీ హరి రాజు ఆధ్వర్యంలో రహదారి భద్రత పై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా సదస్సు కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో మోటర్ మెహికల్ ఇన్స్పెక్టర్స్ కె.ప్రసాద్, హరనాధరెడ్డి, కళాజ్యోతి,



జగ్గంపేట సిఐ వై.ఆర్.కె. శ్రీనివాసరావు, గండేపల్లి ఎస్.ఐ యు.వి. శివనాగ బాబు మెడికవర్ ఎమర్జెన్సీ మెడిసన్ విభాగాధిపతి డాక్టర్ ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు,డ్రైవర్ లకు అవగాహన కల్పించారు.జిల్లా రవాణాశాఖ కమీషనర్ కె.శ్రీధర్ మాట్లాడుతూ బస్సుల ఫిట్నెల్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని కళాశాలలు,పాఠశాలల వాహనాలకు ఎప్పటికప్పుడు ఫిట్నెస్ తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు.బస్సులు నడిపేటప్పుడు డ్రైవర్లు నిర్లక్ష్యంగా ఉండకూడదని ఆరోగ్య విషయంలో సురక్షితంగా ఉంటూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారుఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్,డైరక్టర్ అకడమిక్స్ డాక్టర్ కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్,డీన్ ఆర్.డి. డాక్టర్ పి. మాచిరాజు, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డాక్టర్ ఎం. రాధికామణి,వివిధ విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్ హయాంలో విశాఖ ఉక్కుపై నీలి నీడలు

## - నేటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కే : ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ బ్యూరో, జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి చొరవతో విశాఖ ఉక్కు ఊపిరి పోసుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ప్రధాన మంత్రి మోదీని ఒప్పించిరూ 11,440 కోట్ల సాయాన్ని అందించారన్నారు.దీంతో యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేసారన్నారు.గత జగన్ ప్రభుత్వం విశాఖ ఉక్కుపై నీలి నీడలు కమ్మిందని తద్వారా కర్మాగాన్ని నాశనం చేసి భూములను దోచుకునేందుకు కుట్ర చేశారని విమర్శించారు. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం జోక్యంతో ఉత్తరాంధ్రా నాయకులు పోరాటం చేశారని అలాగే చంద్రబాబు అధికారంలోకి రాగానే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని ప్రకటించడంతో గత ప్రభుత్వం వెనక్కి తగ్గిందని చెప్పారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఉక్కు కర్మాగారాన్ని వైసీపీ తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నాశనం చేసిందన్నారు.1994 లో నష్టాల పేరుతో బిఐఎఫ్ ఆర్ ప్రమాదం ఏర్పడితే కర్మాగారాన్ని అమ్మేయాలని చూస్తే చంద్రబాబునాయుడు,యర్రంనాయుడు పోరాటంతో



అప్పటి ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తుచేశారు.అనంతరం 1998 లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు అప్పటి ప్రధాని వాజపేయ్ కోరడంతో నష్టాల నుండి బయటకు తీసొచ్చారని అన్నారు.ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని 2002 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు.విశాఖ ఉక్కును కాపాడింది ఆనాడు చంద్రబాబునాయుడు అని నేడు మరలా నాడు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో లాభాల బాటలో నడిపిస్తారని చెప్పారు.ఆనాటి ఉద్యమమే కాదని నేటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కే అని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధంశెట్టి సత్యనారాయణ, గుబ్బల వెంకటరమణ, కముజు శ్రీను,చిలకలపూడి సుబ్రహ్మణ్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేకులు మధ్య అన్నదానం సత్రం వేలం పాట

**రాజానగరం , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
శ్రీ రాజా కాంద్రేగుల జోగి జగన్నాధరావు పంతులు బహుద్దూర్ వారి అన్నదానం సంత్రం పంట భూమి వేలం పాట మూడు గంటలు అరుపులు కేకలు తర్వాత మంగళవారం జరిగింది. స్థానిక ఎంపిటిసి వల్లభశెట్టి వెంకటరమణ రూ. 5 లక్షల 10 వేలకు వేలం పాట దక్కింది. కలవచర్ల రోడ్ లో అన్నదాన సూత్రానికి సంబంధించిన సుమారు 25 ఎకరాల 16 సెంట్ల భూమికి వరి పంటకు వేలం పాట దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ విఎస్ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యానిర్వహణాధికారి డి.సురేష్ బాబు నిర్వహించారు. 2022 సంవత్సరంలో జాతీయ రహదారి అనుకుని ఉన్న ఒక ఎకరం 55 సెంట్ల భూమి మూడు లక్షలకు వేలం పాటలో దక్కించుకోవడం జరిగిందని అప్పటి ఇప్పటి వరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు భూమి స్వాధీనం చేయలేదని దీనిపై సమాధానం చెప్పాలని వేలం పాటదారుడు, మండల వైకాపా కన్వీనర్ దూలం పెద్ద అధికారులను నిలదీశారు. కొందరు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన ఆయన వ్యక్తం చేశారు. దీనిపై జనసేన, వైకాపా నాయకులకు స్వల్ప వివాదం చెలరేగింది. దీనిపై కమీషనర్ ఆదేశాల మేరకు ఆరు నెలల్లో చెల్లించిన నగదు మెత్తం ఇచ్చే ఏర్పాటు చేస్తామని



కార్యనిర్వహణాధికారి హామీ ఇచ్చారు. అనంతరం ప్రస్తుతం వేలం పాట నిర్వహిస్తున్న పంట భూమి కోర్టులో ఉంది కాబట్టి వెంటనే పాట నిలుపుదల చేయాలని గతంలో భూమి సాగు చేసుకుంటున్న ముత్యాల సత్యనారాయణ వినతిపత్రం ఇచ్చే ప్రయత్నం చేశాడు. దీనిపై గతంలో సుమారు రూ.35 లక్షల 95 వేలు భూమి శిస్తు బకాయి ఉందని అధికారులు తెల్పడంతో సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేసి కార్యనిర్వహణాధికారి చేతులో ఉన్న కాగితాలు లాక్కునే ప్రయత్నం చేశాడు. దీంతో జనసేన నాయకులు గళ్లా రంగా, జక్కంపూడి సూరిబాబు, తోట రామకృష్ణ అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉన్నత అధికారులు కలిసి సమస్య పరిష్కరించుకోవాలి సూసించారు. ఈ వివాదాలతో మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు వేలం పాట నిర్వహించారు. దీనిలో 24 మంది పాల్గొన్నారు. హెచ్చు పాటదారుడు వల్లభశెట్టి వెంటరమణకు రూ.5 లక్షల 10 వేల దక్కించుకున్నారు.

# చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే వేగుళ్ళ




**మండపేట , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
ఉత్తరాంధ్రకేగాక యావత్తు ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. వేలాదిమంది తెలుగువారు కలసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ప్రధాని మోది సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తీన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజిని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు నాయుడు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డ్ స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడిందన్నారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను గట్టిక్కించింది చంద్రబాబు నాయుడేనని అన్నారు. ఈ వైసీపీ నాయకులు ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో రాష్ట్రప్రజలు లేరని ఎమ్మెల్యే వేగుళ్ళ పెర్కొన్నారు.

## నిరంతరం పారిశుద్ధ్య తనిఖీలు

**మండపేట , జనవరి 21, ( ప్రభాతవార్త ) :**
మండపేట పట్టణ సుందరీకరణ లో భాగంగా నిరంతరం పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు మంగళవారం ఉదయం వార్డులలో పారిశుధ్య తనిఖీ పర్యవేక్షణలో భాగంగా మెయిన్ రోడ్డు రాజారత్న జంక్షన్ లలో పర్యటించారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్ : తుమ్మలపల్లి రమేష్

**గండేపల్లి , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ అన్న దానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు,కాకిలేటి బాబ్జి,అంకం ఓం, గంధం



శ్రీనివాస్,సత్తి సోమరాజు,తుమ్మల పనీంద్ర,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళూరు పుష్కర లిఫ్ట్ పునఃర్నిర్మాణం చేయాలంటూ సిఎంకు లేఖ : పాటంశెట్టి సూర్యచంద్ర



**గండేపల్లి జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం తాళ్లూరులో నిర్మించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం పునఃనిర్మాణం చేపట్టి సిమెంట్ పైప్ లైన్ తీసివేసి ఎమ్మెస్ ఐరన్ పైప్ లైన్ వేయడంతో పాటు ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు రిపేర్ చేసి రైతన్నలకు వచ్చే ఖరీఫ్ పంటకు సాగునీరు అందివ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతన్నలను ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర లేఖలో పేర్కొన్నారు.

సిఎం నారా చంద్రబాబు నాయుడుకు, నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుకు, జిల్లా కలెక్టర్ కు,ఎంపి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు రైతులందరి పక్షాన రిజిస్టర్ పోస్ట్ ద్వారా మెయిల్, ఫ్యాక్స్ ద్వారా తక్షణ సమస్య పరిష్కారం కోసం వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

# కొలిక్కిరాని చెముడులంక శ్రీనివాస్ నగర్ రోడ్డు సమస్య

**రాజమహేంద్రవరం రూరల్ , జనవరి 21 ( ప్రభాతవార్త ) :**
ఇరవై రోజులుగా జరుగుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీనివాస్ నగర్ కాలనీ రోడ్డు సమస్య కొలిక్కి రాలేదు. సోమవారం ఆ కాలనీ వాసులు ఆలమూరులో జరిగే ప్రజా పరిష్కార వేదికలో తాసిల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో రాజు లకు ఫిర్యాదు చేశారు. సుమారు 50 కుటుంబాలు ఉండే ఆ కాలనీకి మూడున్నర దశాబ్దాలుగా ఉన్న రోడ్డు మార్గాన్ని అక్కడ రైతులు తవ్వేసారంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. లారీ తిరిగే ఆ రోడ్డు ఇప్పుడు నడిచి వెళ్లడానికి కూడా వీలు లేకుండా గోతులు పెట్టేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వారు వేసిన గ్రావెల్ రోడ్డు తవ్వేయడం అన్యాయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మాకు రాకపాకులకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వెంటనే మా సమస్య పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై ఎంపీడీవో రాజు గ్రామ పెద్దలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చలు జరిపారు. అయితే బత్తుల పెద్దకాపు అనే రైతు వాదన మరోలా ఉంది. తన పొలంలో శ్రీనివాస్ నగర్ వెళ్లే రోడ్డు ఉందని అయినప్పటికీ ప్రజల కోసం తాను ఎప్పుడూ అభ్యంతరం పెట్టలేదన్నారు. అయితే ఇప్పుడు ఆ పక్కన ఉన్న తన పనిలోకి వచ్చే వేరే రోడ్డును అడబాల రామకృష్ణ మార్గం లేకుండా చేశారని తన సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. తన పొలంలోకి వచ్చే రోడ్డును యధావిధిగా కొనసాగిస్తే శ్రీనివాస్ నగర్ కాలనీ రోడ్డు ఇవ్వడానికి అభ్యంతరం లేదని వివరించారు. అయితే రామకృష్ణ అందుకు




అంగీకరించడం లేదు.తనకు చెందిన స్థలం నుంచి రోడ్డు ఇవ్వనని పట్టు పట్టారు.సోమవారం పొద్దిపోయే వరకు ఇరు వర్గాలతో చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు. దీంతో మంగళవారం మరోసారి ఇరువర్గాల వారిని గ్రామ పెద్దలను ఆలమూరు ఆఫీసు రావాలని ఎంపీడీవో రాజు సూచించారు.

# అభివృద్ధి పై దృష్టి..సి.సి.రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు ఆరంభం

**కపిలేశ్వరపురం, జనవరి 21, ( ప్రభాతవార్త ) :**
రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి సెకెండ్ ఫేజ్ లో ఒక కోటి 70 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. కోరుమిల్లి, వాకతిప్ప, నాగులచెరువు, అంగర గ్రామలలో సి.సి.రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణనికి మంగళ వారం ఆయన భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ పెద్దఎత్తున నిధుల కేటాయిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత వైసీపీ పాలనలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టి, గ్రామల అభివృద్ధికి నోచుకోలేదని వేగుళ్ళ విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయాలన్న సంకల్పంతోనే పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలు రీ'సైక్లింగ్'



దేశవ్యాప్తంగా నగరాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పెరుగు తున్నాయి. వాటిలో రీసైక్లింగ్' వెళ్తున్నవి మాత్రం చాలా తక్కువ. ఇదీ పర్యావరణానికి చేటే ఒప్పందం అవగాహన కల్పిస్తోంది దియా లోకా, సేవలకు గుర్తుగా దయానా అవార్డుకు ఎంపికైంది. హైదరాబాద్, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్లస్ 2 చదువుతోంది. 2021లో (14 ఏళ్ల వయసులో) ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఇవ్యర్థాలు) కట్టడి కోసం 'రీ సైకిల్' సంస్థను స్థాపించింది. దీని ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్‌కి పంపడమే కాదు... దేశంలో అనేక పాఠశాలలు, కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. తన ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ సదస్సులోనూ వివరించింది. ఇప్పటివరకు 10వేల కేజీల ఇవ్యర్థాలను సేకరించింది. విద్యార్థులు సహా దాదాపు 9 వేలమందికి వీటిపై అవగాహన కల్పించింది. తన కృషికి గుర్తింపుగా ఖిడయానా అవార్డుఖికు ఎంపికైంది. ఇసైకిల్ కృషిని గుర్తించి, దయానా అవార్డుకి ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. ఈ సంస్థను కలిసి ప్రారంభించా. హైదరాబాద్ మహానగరంలో ఈవ్యర్థాలు ఏటా పెరుగు తున్నా... రీసైక్లింగ్‌కు వెళ్తుంది 40 శాతమే. విద్యాసంస్థలు, కార్యాలయాలు, కమ్యూనిటీల్లో ప్రత్యక్షంగా, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఢిల్లీ, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లోనూ చేస్తున్నాం. రీసాయిక్ లింగ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని వినియోగించా. దేశంలో 100 క్యాంపస్ల విద్యార్థులు మా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాజస్థాన్‌లో ఇటీవలే ఓ యాప్, వెబ్‌సైట్ ప్రారం భించాం. న్యూయార్క్ మ్యూజియంలో నా ప్రాజెక్టును ప్రదర్శించి నందుకు 2022లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఐరాస సదస్సులోనూ పాల్గొన్నాను. ఐఐటీహెచ్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశా. మా స్కూల్లో నేను ఎన్విరాన్మెంట్ హెడ్ కూడాఖి అంటోంది 17ఏళ్ల అమ్మాయి. బ్రిటన్ యువరాణి దయానా జ్ఞాపకార్థం.. 'దూరదృష్టి సామాజిక ప్రభావం.. ఇతరులకు స్ఫూర్తిగా నిలవడం.. యువ నాయ కత్వం.. సేవ' అనే 5 అంశాల్లో ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. సామాజిక సేవా విభాగంలో ఎంపికైంది. ◻

# డాక్టర్ కేరీర్‌ని వదిలి రెస్క్యూ డైవర్‌గా..



తండ్రి పేరు మోసిన వ్యాపారి.. కొన్ని వేల కోట్ల సంపదకు వారసురాలు, ఇలా డబ్బులో పుట్టి పెరిగిన వారికి కష్టాలేముంటాయి అనుకుంటారు చాలామంది. కానీ ఎంత డబ్బున్నా మనసైన కెరీర్‌లోనే అసలైన సంతోషం, సంతృప్తి దాగున్నాయంట. జెబా మోపెన్ వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఆమెకు ఒకానొక సమయంలో ఈ కెరీర్ సంతోషాన్నివ్వలేదు. అందుకే దీన్ని వదిలేసి తనకు నచ్చిన డ్రైవింగ్ తన కెరీర్ ఎంచుకుందామె. రెస్క్యూ డ్రైవర్‌గా సర్టిఫికేషన్ పొందిన ఆమె.. ఇటు డ్రైవింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు గెలవడమే కాదు.. అటు ఔత్సాహికులకు ఫ్రీడ్రైవింగ్‌లో శిక్షణ కూడా ఇస్తోంది. డబ్బు, హోదా, హోదా, వారసత్వం.. అన్నీ పక్కన పెట్టి ఓ సాధారణ అమ్మాయిలా తన అభిరుచిని నెరవేర్చుకుంటూనే.. ఎంతో మందిని ఈ దిశగా ప్రోత్సహిస్తున్న జెబా స్ఫూర్తిదాయక ప్రయాణం! బిలియనీర్ల పిల్లలు తమ కుటుంబ వ్యాపారాల్లోకి రావడం చూస్తుంటాం.. మరికొందరు తమకు నచ్చిన రంగాన్ని ఎంచు కొని దూసుకుపోతుంటారు. డాక్టర్ జపెన్ రెండో కోవకు చెందుతుంది. మన దేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ అజాద్ మోపెన్ చిన్న కూతురు ఆమె యూఏ ఈ ప్రధాన కార్యాలయంలో ఉన్న "Aster DM Healthcare" సంస్థను స్థాపించిన ఆయన సంపద రూ. 26,134 కోట్లకు పైమాటే ఇలా ఆరోగ్యరంగంలో తిరుగులేని వ్యాపారవేత్తగా రాణిస్తోన్న తన తండ్రిని చిన్నతనం నుంచి చూస్తూ పెరిగిన జెబా.. తానూ వైద్య విద్యను అభ్యసించాలని, డాక్టర్‌గా పేదలకు సేవ చేయాలనే ఆశయం తోనే కాలేజీ చదువు పూర్తికాగానే.. పైచదువుల కోసం యూఎస్ వెళ్లిందామె. పెన్సిల్వేనియా యూనివర్సిటీ నుంచి బయోమెడికల్ సైన్సెస్‌లో డిగ్రీ (ప్రిమెడికల్ స్టడీస్) పూర్తి చేసింది."నన్నే నా స్ఫూర్తి ప్రదాత. ఓ వ్యాపారవేత్తగా, డాక్టర్‌గా ప్రజలకు ఆయన అందిస్తోన్న సేవల్ని చూస్తూ పెరిగిన నేను ఎంతో ప్రేరణ పొందాను. అందుకే నాన్న బాటలోనే నడవాలనుకున్నా. కెరీర్, వ్యక్తిగత విషయాల్లో నా తల్లిదండ్రులు నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అంటోన్న జెబా.. కర్ణాటకలోని 'మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' నుంచి ఎంబీబీఎస్. పూర్తిచేసింది. వైద్య విద్య పూర్తయ్యాక ఏడాది పాటు వైద్యురాలుగా ప్రాక్టీస్ చేసిన జెబా.. తాను ఇష్టపడి ఈ కెరీర్‌ని ఎంచుకోవాలంటే ఏదో వెలితిగా, అసంతృప్తిగా ఫీలయ్యేది. దాంతో ఇది తనకు తగినది కాదని భావించిన ఆమె.. వైద్య వృత్తిని వదిలి తన తండ్రి వ్యాపారంలో చేరింది. ఈస్టర్నే తమ సంస్థ ప్రారంభించిన 'ఆవలంటీర్స్ ప్రోగ్రామ్'కు హెడ్‌గా వ్యవహరించిందామె. ఇందులో భాగంగానే పేదలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, వైద్య పరిశోధన లకు ఊతమివ్వడం, ప్రత్యేక అవసరాలున్న వారికి ఉపాధి మార్గాలు చూపించడం.. ఇతర సామాజిక అంశాలపై దృష్టి పెట్టింది. ఇలా ఆమె చేసిన ప్రయత్నం ప్రపంచ వ్యాప్తంగా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసింది. అయితే ఏటా రెండుసార్లు మాల్దీవుల టూర్కి వెళ్లొచ్చే జె.. అక్కడి సముద్రపు అందాలకు ముగ్ధురాలైంది. ఇలా వెళ్లిన ప్రతిసారీ స్కూబా డైవింగ్ చేసేదామె. డైవింగ్ చేస్తున్నంత సేపూ నా మనసుకెంతో హాయిగా అనిపించేది. ఇది సాహసమే అయినా మళ్లీ మళ్లీ చేయాలన్న ఉత్సాహం కలిగేది. ఈ విధంగా సముద్రపు జీవులు, సముద్ర గర్భంలోని అందాలను చూస్తూ నన్ను నేనే మైమరచిపోయేదాన్ని. ఇన్నాళ్లూ నేను వెతుకుతోన్న ప్రపంచం ఇదేనేమో అన్న భావన కలుగుతోంది. ఈ ఆలోచనలే స్కూబా డైవింగ్ కెరీర్‌గా ఎంచుకునేలా చేశాయ్..అంటోంది.

ఇలా తన అభిరుచినే కెరీర్‌గా మార్చుకోవాలనుకున్న ఈ డాక్టరమ్మ... అప్పటిదాకా తాను పాలుపంచుకున్న తన తండ్రి వ్యాపారం నుంచి బయటికొచ్చేసి.. స్కూబా పై పూర్తి దృష్టి సారించింది. ఏ విద్య అయినా గమనిస్తే అబ్బేది కాదు..



అందులో శిక్షణ తీసుకోవాలి.. నిరంతర సాధన చేయాలి.. తలా కూడా ఇదే చేసింది. మొదట స్కూబా డైవింగ్‌లో ప్రావీణ్యం సంపాదించిన తర్వాత రెస్క్యూ డైవింగ్‌లో శిక్షణ పొంది సర్టిఫికేషన్ సంపాదిం చింది.'నాది చాలా సున్నితమైన మనస్తత్వం. చుట్టూ ఉన్న వాళ్లు అసడలో ఉంటే అలా చూస్తూ ఊరుకోలేదు. అందుకే సముద్రంలో పమాదాలకు అవసరమైన వారిని రక్షించడానికే రెస్క్యూ వైవింగ్‌లో శిక్షణ తీసుకున్నా..

సర్టిఫికేషన్ కూడా సంపాదించా.. ఆపై ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహిళా డ్రైవర్ ఓషన్ రామ్‌తో కలిసి ఓసారి మాల్దీవుల్లో ఉన్న మారుమూల ప్రాంతమిది. ఈ చోటు టైగర్ పెట్టింది పేరు. ఆ మంలో భాగంగా తొలిసారి కలిసి చేశా. నీటిలోకి దూకగానే ముందుగా కాస్త భయమే సింది. కానీ సముద్రగర్భంలో ఉన్న ప్రశాంతత, సౌందర్యం మరెక్కడా లేదనిపించింది. దాంతో సముద్రం, జలచర జీవులపై మరింత ప్రేమ పెరిగింది. ఇక డైవింగ్‌లో మాస్టర్ ట్రెనింగ్ కోర్సు పూర్తయ్యాక ఓ డ్రైవింగ్ సంస్థలో చేరాను, ఈ కోరికనే ఔత్సాహికుల్ని డ్రైవింగ్ ట్రిప్స్‌కి తీసుకెళ్లడం, సముద్ర జలచరాల పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం.. ఇలా నా ప్రతి అడుగూ మధురానుభూతులను పంచింది.. అంటోంది జెబా.

**జాతీయ రికార్డు!** ప్రస్తుత అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్ కోర్సు అయిన 'ఎఐడిఎ 4 సర్టిఫికేషన్'ను కూడా సంపాదించిన ఈ డైవింగ్ బ్యూటీ.. ఎంతోమంది ఔత్సాహికులకు ఫ్రీడైవింగ్ (శ్వాస ఉపకరణాలు లేకుండా ఊపిరి బిగబట్టి డ్రైవింగ్ చేయడం)లో శిక్షణ పొందుతోంది. అంతేకాదు.. పలు డ్రైవింగ్ పోటీల్లో పాల్గొంటూ పతకాలు కూడా కొల్లగొడుతోంది 2023లో దుబాయ్‌లో జరిగిన 'ఎఐడిఎ కప్ ఫ్రీడైవింగ్ ఛాంపియన్‌షిప్‌లో పోటీ పడ్డ జె.. 1.10 నిమిషాల్లో 30 మీటర్ల ఫ్రీడైవింగ్ చేసి జాతీయ రికార్డును సొంతం చేసుకుంది. తన అభిరుచినే కెరీర్ మలచుకొని ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్న జెద. ఒకానొక సమయంలో 'సోరియాటిక్ ఆర్థ్రైట్స్' అనే ఆటోఇమ్యూన్ సమస్య బారిన పడింది. ఆ సమయంలో తనపై ఏ మందులూ ప్రభావం చూపలేదు. ◻

# తోబుట్టువులే తోడు నీడగా..

నాటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో.. ఒక్కో ఇంట్లో పదిమంది దాకా పిల్లలు కనిపించేవారు. అంతమంది ఉన్నా.. అన్యోన్యంగా కలిసి మెలిసి ఆడుకునేవారు. నేటికాలంలో ఇంట్లో ఇద్దరే ఉన్నా.. చీటికి మాటికి గొడవలు పడుతున్నారు. రాజీకి రాలేకపోతున్నారు. ఇందుకు పెద్దలపర్యవేక్షణ లేకపోవడం ఒక కారణమైతే.. తల్లిదండ్రుల తీరికలేని జీవనశైలి మరో కారణమని మానసిక నిపుణులు



చెబుతున్నారు. ఇలాగే కొనసాగితే, వయసుతోపాటే వారిమధ్య దూరం కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా జరగకూడదంటే.. చిన్నప్పుడే తోబుట్టువుల మధ్య ప్రేమ, అనురాగాలను పెంచేందుకు తల్లిదండ్రులుచొరవ చూపాలని సూచిస్తున్నారు.

**పక్షపాతం పనికిరాదు.....** పిల్లల విషయంలో పక్షపాతం ఏమాత్రం పనికిరాదు. తోబుట్టువులు అన్నాక.. గొడవలు సాధారణమే! అలాంటి సమయాల్లో ఇద్దరి సమస్యలనూ పూర్తిగా వినాలి. ఒకరివైపే వకాల్తా పుచ్చుకొని.. వారు చెప్పిందే విని తుది నిర్ణయం తీసుకోవద్దు. ఇలా చేయడం వల్ల ఎదుటివారు మానసిక క్షోభకు గురవుతారు. తోటివారిపై విద్వేషం పెంచుకుంటారు. అలాకాకుండా ఉండాలంటే.. ఇద్దర్నీ కూర్చోబెట్టి మాట్లాడాలి. ఇద్దరి వివరణలూ విని.. అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే పిల్లల మధ్య నైతిక సంబంధాలు మెరుగు పడుతాయి. స్నేహపూర్వక వాతావరణం అలవడుతుంది.

**పోలికలతో పోటీనే.....** పిల్లల్ని ఒకరితో మరొకరిని ఎట్టి పరిస్థితుల్లోనూ పోల్చ వద్దు.'అక్కను చూసి నేర్చుకో!' అనో.. 'అన్నను చూసి బుద్ధి తెచ్చుకో!' అనో అస్సలు అనొద్దు. అలా పోలిక పెడితే.. వారి మధ్య పోటీ పెడు తున్నట్టే! ఒకరిని పొగడటం.. మరొకరిని తిట్టడం.. పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపుతుంది. వారిలో ఒకరిపై ఒకరికి తెలియ కుండానే కోపతా పాలు పెరుగు తాయి. దీంతో.. ఇద్దరి మధ్యా తరచుగా తగువులూ అవుతుంటాయి.

**బంధం బలపడేలా.....** పిల్లల మధ్య విద్వేషాలు రగిలితే.. పెద్దయ్యాక కూడా కొనసాగే అవకాశం ఉంటుంది. అందుకే, బాల్యంలోనే వారిలో విద్వేషాలను తొలగించాలి. వారి మధ్య స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి. వారితో ఇద్దరూ కలిసి ఆడే సరదా ఆటలను ఆడించాలి. ఫన్నీ టాస్కులు అప్పగించి.. ఇద్దరూ కలిసి చేసేలా ప్రోత్సహించాలి. దీనివల్ల ఒకరి గురించి మరొకరు పూర్తిగా తెలుసు కుంటారు. ఒకరికొకరు సాయం చేసుకోవడం.. బొమ్మలను పంచుకోవడం, పరస్పరం సంతోషంగా ఉండటం.. పిల్లల మధ్య బంధాన్ని బలపరుస్తుంది. ఇష్టాయిష్టాలను గౌరవించేలా.. ఒక్కొక్కరి మనస్తత్వం ఒక్కోలా ఉంటుంది. ఎవరికివారే ప్రత్యేకంగా, విభిన్నంగా ఉంటారు. వారి అలవాట్లను, అభిరుచులను తోబుట్టువులతో పంచుకునేలా ప్రోత్సహించాలి. ఒకరిలో ఉన్న విభిన్న లక్షణాలను మరొకరు గౌరవించేలా, ఇష్టపడేలా చూడాలి. అలాగే, ఒకరి నొకరు ఎలా ప్రేమించు కోవాలో పిల్లలకు నేర్పించాలి. ఇద్దరూ ఐకమత్యంగా ఉండా లని.. కలిసి ఉంటే కలిగే ప్రయోజ నాలను వివరించాలి. ◻

# తాజాగా చూడముచ్చటగా..

ఒక్కోసారి ఉదయాన్నే కూర చేయడానికి సమయం ఉండ దనుకుంటే రాత్రిపూటే కూరగాయలు తరుగుతాం. వాటిని విడివిడిగా డబ్బాల్లో పెడితే ఫ్రిజ్‌లో సర్దడం కష్టమవుతుంది. అందుకు పరిష్కారంగా స్టోరేజ్ బాక్స్‌లు కొనుక్కున్నామంటే ఉల్లి, టొమాటో, బంగాళదుంప, కొత్తిమీర.. ఇలా ఒక్కోదాన్ని ఒక్కో అరలో భద్రం చేయొచ్చు. అలాగే ఫ్రైడ్ రైస్, బిర్యానీలకు అవసరమయ్యే లవంగాలు, యాలకులు, జాజికాయ, జాపత్రి, దాల్చినచెక్క, మిరియాలు, స్టార్‌మొగ్గ వంటి మసాలా దినుసులను ఈ కంటెయినర్‌లో అమర్చుకుంటే అందుబాటులో ఉండటమే కాదు చూడముచ్చటగానూ ఉంటుంది. అన్నిటినీ మించి పురుగు పట్టకుండా తాజాగా ఉంటాయి.



# సౌందర్య పోషణ కొత్తగా..

సౌందర్య పరిరక్షణ.. ఇదో నిరంతర ప్రక్రియ. మారుతున్న జీవనశైలి, చర్మ అవసరాలకు అనుగుణంగా.. ఆయా చర్మతత్వాలకు నప్పే బ్యూటీ ఉత్పత్తులెన్నో పుట్టుకొస్తున్నాయి. సౌందర్య చికిత్సలో కొత్త ట్రెండ్స్ పాపులరవు తున్నాయి. అలా ఈ ఏడాది కొన్ని బ్యూటీ ట్రెండ్స్ రాజ్యమేలను న్నాయని అంచనా వేస్తున్నారు సౌందర్య నిపుణులు. అన్ని రంగాల్లో కీలకంగా మారిన కృత్రిమ మేధ ఇకపై బ్యూటీ రంగా శాసించనుందని అంటున్నారు. మరి, అతివల అందాన్ని ద్విగుణీకృతం చేసేందుకు ఈ ఏడాది ఏయే బ్యూటీ ట్రెండ్స్ సిద్ధంగా ఉన్నాయో తెలుసుకుందాంరండి..





**విదేశీ సౌందర్యం!** వయసుతో పాటు అందాన్నీ పెంచుకుంటూ పోతారు కొన్ని దేశాలకు చెందిన మగువలు. జపాన్, కొరియా, ఈజిప్ట్.. వంటి దేశాలకు చెందిన అమ్మాయిలు ఇదే కోవకు చెందుతారు. మరి, వీళ్ల అందానికి కారణమేంటి? అని విశ్లేషిస్తే, ప్రాచీన కాలం నుంచి వారు పాటిస్తున్న సహజసిద్ధమైన సౌందర్య చిట్కాలే అంటున్నారు అక్కడి నిపుణులు. ఇప్పటికే వీరు పాటించే బ్యూటీ టిప్స్.. అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో వైరల్ గా మారడం చూస్తాం. అయితే ఈ ఏడాది ఈ తరహా విదేశీ సౌందర్యం మరింత ఆదరణ పెరగడానికి నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉన్న సహజత్వమే ఇందుకు కారణమ! ఆరోగ్యం విషయంలోనే కాదు.. సౌందర్య పరంగానూ సహజసిద్ధమైన ఉత్పత్తులకే ప్రాధాన్యమిస్తోన్న ఈ రోజుల్లో.. ఇటు స్వదేశీ, అటు విదేశీ న్యాచురల్ టిప్స్ పాటించే అమ్మాయిల సంఖ్య రెట్టింపు కానుంది! ఈ తరం అమ్మాయిల అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకునే.. ఆయా విదేశీ సౌందర్యోత్పత్తులు సైతం ఎక్కువ మొత్తంలో ఆన్‌లైన్ మార్కెట్లలో సందడి చేయనున్నాయట.



తేమే ప్రధానం!.. చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా, నవయవ్వనంగా కనిపించాలంటే తేమ స్థాయులు తగ్గకుండా చూసుకోవాలి. ఇందుకు తీసుకునే ఆహారమే కాదు.. కొన్ని రకాల పదార్థాలతో తయారుచేసిన క్రీముల్నీ రోజూ రాసుకోవాలి. వయసు పెరిగినా వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా యవ్వనంగా మెరిసిపోవాలనుకుంటోన్న ఈతరం మహిళలు.. ఇకపై తమ అందం కోసం ఇలాంటి క్రీముల వాడకం మరింతగా పెంచే ఆస్కారం ఉందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా సెరమైడ్, హైఅల్యురోనిక్ ఆమ్లం.. వంటి పదార్థాలు చర్మంలో తేమను ఎక్కువసేపు నిలిపి ఉంచుతాయ! అందుకే వీటితో తయారుచేసిన క్రీములు, సీరమ్స్‌కు ఈ ఏడాది ఆదరణ పెరగనున్నట్లు చెబుతున్నారు. ఇక సున్నితమైన చర్మతత్వం ఉన్న వారు, మొటిమలతో ఇబ్బంది పడుతున్న వారు.. ప్రొబయోటిక్స్ తో తయారుచేసిన సౌందర్యోత్పత్తుల్ని వాడడం వల్ల.. వీటిలోని మంచి బ్యాక్టీరియా చర్మానికి మేలు చేసే అవకాశాలు ఎక్కు వంటున్నారు. అందుకే వీటినీ చాలామంది మహిళలు ఈ ఏడాది తమ బ్యూటీ కిట్లో చేర్చుకోవ డానికి ఆసక్తి చూపు తారని చెబు తున్నారు. ◻

# భయమొద్దు.. జాగ్రత్తపడదాం

మచ్చ మనపై చెరగని ముద్ర వేసింది. అందుకే కొత్త వైరస్ దేశంలోకి ప్రవేశించి నప్పుడే చాలా మంది భయపడు తున్నారు. ఈ హెచ్‌ఎంపీవీ వైరస్ వల్ల ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. అయినా దానికి దూరంగా ఉండటమే మేలని కోరుకుంటున్నారా? అయితే ఈ చిట్కాలు పాటిస్తే సరి.



✦ జలుబు, దగ్గు ఉన్నవారికి కాస్త దూరంగా ఉండండి మీకే ఉంటే తుమ్ము, దగ్గు వస్తున్నప్పుడు కర్చీఫ్ లేదా చేతిని అడ్డుపెట్టు కోండి. తరవాత సబ్బు లేదా శానిటైజర్ చేతులను తప్పక శుభ్రం చేసుకోవాలి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలకు వెళ్లకపోతే మంచిది. పిల్లలని చేతులు శుభ్రం చేసుకోమనండి. తరచూ ముఖం, కళ్ళు, ముక్కు తాకకుండా చూసుకోండి ఆడే కనిపించే బహిరంగ ప్రదేశాల్లో ఏవేవో వస్తువులను తాకుతారు. అలాంటివి చేయొద్దనండి. అలాగే ఇంటి శుభ్రతకే ప్రాధాన్యమివ్వాలి. నేల, తలుపు గడియలు, టేబుల్, పిల్లల బొమ్మలు సహా నిరవధికంగా శుభ్రం చేయాలి.

✦ ఇది పిల్లలు, పెద్దవాళ్లపైనే ఎక్కువగా ప్రభావం చూపుతోంది. కాబట్టి, రోగనిరోధకత పెంచే ఆహారాన్ని ఎక్కువగా ఇవ్వాలి. తాజాకూరగాయలు, పండ్లతోపాటు వేడిగా ఆహారాన్ని అందిస్తే మేలు. జ్వరం, జలుబు, దగ్గు స్థిర కనిపిస్తే వైద్యులను సంప్రదిస్తే సరిపోతుంది. ◻

# దీంతో అందం, ఆరోగ్యం..

కరివేపాకు.. కూరలో పడితే నేచురల్ ఫ్లేవర్ వస్తుంది. సాంబారులో వేస్తే.. అదిరిపోతుంది. పొడిగా చేసుకుంటే.. పడిపడి తినేయొచ్చు. ఆయుర్వేదంలోనూ కరివేపాకు విశేషంగా వాడుతుంటారు. ఎన్నో అనారోగ్య సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. ఆరోగ్యాన్ని అందించడం మాత్రమే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కరివేపాకు ఎంతో సాయపడుతుంది. కరివేపాకులోని యాంటి ఆక్సిడెంట్లు, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ లక్షణాలు.. మచ్చల్లేని, కాంతిమంతమైన చర్మాన్ని అందిస్తాయి. మెరుస్తున్న చర్మం సొంతం కావాలంటే.. కరివేపాకు ఫేస్‌ప్యాక్స్ ట్రై చేయొచ్చు.



కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి.. చల్లారాక మిక్సీలో వేసి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులపై రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి.కరివేపాకు నీటితోనూ ముఖ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. కొన్ని కరివేపాకులను నీటిలో ఉడక బెట్టాలి. చల్లారాక.. ఆ నీటితో తరచూ ముఖాన్ని కడుక్కుంటే.. ఫేస్ రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. ఈ నీటిని టోనర్‌గానూ ఉపయోగించవచ్చు. కరివేపాకును ఉడకబెట్టి.. పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండుమూడు చుక్కల నిమ్మరసం వేసి ఫేస్‌ప్యాక్‌లా వేసుకోవాలి. బాగా ఆరిపోయిన తర్వాత కడిగేసుకుంటే.. చర్మం నిగారిస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే.. ముఖవర్చస్సు పెరుగుతుంది. జుట్టు రాలడం తగ్గాలన్నా.. వెంట్రుకలు ఒత్తుగా పెరగాలన్నా కరివేపాకును ఆశ్రయించాల్సిందే! ఇందులోని ఔషధ గుణాలు.. జుట్టు సంరక్షణలో కీలకంగా పనిచేస్తాయి. కరివేపాకును ఎండబెట్టి, పొడిచేసి.. మామూలు కొబ్బరినూనెలో కలుపుకోవాలి. ఈ నూనెను వారానికి రెండుసార్లు కుదుళ్లకు బాగా పట్టిస్తే.. జుట్టు సమస్యలు దూరం అవుతాయి. ◻

# సఖ్యభక్తి



దేవుడిచ్చిన వరం స్నేహం. కాలం గడిచేకొద్దీ గాఢత పెరుగు తుంది. మన బలహీనతలను గుర్తుచేసి, వాటికి లొంగకుండా నిలబెడుతుంది. పెను సమస్యలను చిన్నవిగా మార్చే శక్తి దానికుంది. కష్టసుఖాల్లో వెన్నంటి నడిపిస్తుంది. మనలో మంచిని ప్రశంసలతో పెంచుతూ, చెడును విమర్శలతో అరికడుతుంది. దుర్యోధన, కర్ణుల స్నేహం అవసరార్థంగా ప్రారంభమైంది. అర్జునుడికి పోటీగా కర్ణుణ్ణి చేరదీశాడు దుర్యోధనుడు. విజయం సాధిస్తాడని చివరి వరకూ ధీమాగా ఉన్నాడు. దుర్యోధనుడు చెడు దోవలో నడుస్తున్నాడని తెలిసి.. స్నేహధర్మానికి కట్టుబడి ప్రాణత్యాగం చేశాడు కర్ణుడు. పాండవులతో సఖ్యంగా ఉండమని కన్నతల్లి కుంతి ఎంత నచ్చ జెప్పబోయినా వినలేదు. రామాయణంలో రామ, సుగ్రీవుల స్నేహం పవిత్రమైంది. సుగ్రీవుడి అర్ధాంగిని అపహరించి, ధర్మం చేస్తున్న వాలిని చంపి సుగ్రీవుణ్ణి రాజును చేశాడు. అంజనేయుడి ద్వారా సీత జాడ తెలియజేసి స్నేహధర్మం పాటించాడు సుగ్రీవుడు. ధర్మానికి మరో రూపమైన రాముడు స్నేహాన్ని పాటించి ఆదర్శమూర్తిగా నిలిచాడు. కృష్ణార్జునుల మధ్య స్నేహంతో కూడిన భక్తి ఉంది. భగవంతుడికి భక్తుడు స్నేహితుడి వంటివాడే భక్తుడు దేవుణ్ణి ఆర్తిగా మిత్రుణ్ణి పిలిచినట్లు పిలుస్తాడు. తన బాధలు, ఆనందాలు.. ప్రతి దేవుడికి స్నేహితుడిలా చెబుతాడు. కోపం వచ్చినా, కోరికలు తీరకపోయినా.. దూషిస్తూ కూడా భగవంతుడికి మొరపెట్టు కుంటాడు. ఆనందాన్ని పారవశ్యంతో వ్యక్తం చేస్తే సఖ్యభక్తి అంటారు. నవవిధ భక్తి మార్గాల్లో ఇదొకటి, అన్నమయ్య, రామదాసుల కీర్తనల్లో భగవంతుడితో స్నేహమాధుర్యం కనిపిస్తుంది. భక్తుడు భగవంతుని ఆర్చుకునే సమయంలో భక్తిలో రమించడంలోనూ అదే భావం కనిపిస్తుంది. అలా సఖ్యభక్తితో తనలో ఉన్న ఆత్మస్వరూపం గుర్తిస్తాడు భక్తుడు. తుదకు ఆత్మసాక్షాత్కారం పొంది ఆయనను చేరతాడు. ◻

ఆధ్యాత్మికం

# మధు మేహంతో జాగ్రత్త..

ప్రపంచంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో.. మధు మేహం ముందు వరుసలో ఉన్నది. వయసు, లింగభేదం లేకుండా ఈ వ్యాధి అందర్నీ ఇబ్బంది పెడుతున్నది. అయితే.. గర్భిణుల్లో షుగర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తున్నదని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెస్టేషనల్ డయాబెటిస్.. తల్లితోపాటు బిడ్డకూ హాని కలిగిస్తుందని హెచ్చరిస్తున్నారు. తగు జాగ్రత్తలు తీసు కుంటే.. ఆరోగ్యవంతమైన, పండంటి బిడ్డలకు జన్మనివ్వొచ్చని చెబుతున్నారు. సాధారణ మహిళలతో పోలిస్తే.. గర్భిణుల్లో ఇన్సులిన్‌కు ప్రతికూల హార్మోన్ల (కార్టిసోల్), మాయకు సంబంధించిన హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతా యట. ఫలితంగా ఇన్సులిన్ సామర్థం తగ్గి.. రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయట. దీనిని నిరక్ష్యం చేస్తే.. తల్లికి ఇబ్బంది కలగడంతోపాటు పిండం ఎదుగుదల మీదా ప్రభా వం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ ముదిరితే.. పిండం అవయవాల తయారీ మందగిస్తుందనీ, పుట్టిన తర్వాత గుండె, ఊపిరి తిత్తుల జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందనీ చెబుతున్నారు. దీనినుంచి బయట పడాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ఆహారం విషయంలో నియమాలు పాటించాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రక్తంలో గ్లూకోజ్ మోతాదును పరీక్షించుకుంటూ.. వైద్యుల సలహామేరకు మందులు వాడాలని అంటున్నారు. ◻



# 'భైరవం' టీజర్ లాంచ్ ఈవెంట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈరోజు ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్ర తన కలలో సృష్టించిన వైలెన్స్ వివరిస్తూ, అతని యాక్షన్ ని శ్రీకృష్ణుడితో పోలుస్తూ లేడీ వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. ఈ కథ వారాహి గుడి, ముగ్గురు స్నేహితులు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు నారా రోహిత్ చుట్టూ సాగుతుంది. వారు ఒకరి కోసం ఒకరు ఎంతకైనా తెగిస్తారు. ప్రారంభ సన్నివేశాలు శ్రీనివాస్ పాత్ర ఇంటెన్స్ నేచర్‌ని హైలైట్ చేయగా, చివర్లో దేవుని ఆశీర్వాదం పొందుతున్నట్లుగా కనిపించడం కథలోని డివైన్ ఎలిమెంట్‌ని సూచిస్తోంది. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ పవర్ ఫుల్ టీజర్ ద్వారా సినిమా లీడ్ రోల్స్ సెంటర్ కాన్ఫ్లిక్ట్‌ని పరిచయం చేస్తూ, సినిమా ప్రిమైజ్‌ని రివిల్ చేశారు. టీజర్ విజువల్‌గా అద్భుతంగా ఉంది, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా వున్నాయి. హరి కె వేదాంతం ఆకట్టుకునే కెమెరా పనితనం ఆకట్టుకుంది. సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల తన ఇంటెన్స్ స్కోర్‌తో ఎక్స్‌పీరియన్స్‌ని మరింత ఎలివేట్ చేశారు. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరిని చాలా ఏళ్ల తర్వాత కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. ఈసారి మంచి కథా బలం ఉన్న సినిమాతో రావాలని బలంగా నిర్ణయించుకునే వస్తున్నాం. జయ జానకి నాయకకు మించి ఒక సినిమా చేయాలని నిర్మాత శ్రీధర్‌తో చెప్పాను. అలా మంచి కథ కోసం వేట మొదలైంది. అలా భైరవం లాంటి మంచి కథ దొరికింది. ఈ సినిమాకి డైరెక్టర్ విజయ్ చాలా హార్డ్ వర్క్ చేశారు.



# ఫిబ్రవరి 15న సిద్ శ్రీరామ్ మ్యూజికల్ కాన్సర్ట్

ప్రముఖ సింగర్ సిధ్ శ్రీరామ్ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహించబోతోన్నాడు. ఫిబ్రవరి 15న ఈ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌ను మూవ్78 లైవ్ సంస్థ ప్లాన్ చేసింది. ఈ కాన్సర్ విశేషాల్ని తెలియజేసేందుకు మూవ్78 లైవ్ సంస్థ సీఈవో నితిన్ కనకరాజ్, సింగర్ సిధ్ శ్రీరామ్ మీడియా ముందుకు వచ్చారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సింగర్ సిధ్ శ్రీరామ్ మాట్లాడుతూ, గత పదేళ్ల నుంచి తెలుగు ఆడియెన్స్ ఎంతో ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. నాకు తెలుగులోనే ఎక్కువ మంది అభిమానులున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేశాను. మళ్లీ ఇప్పుడు చేయబోతోన్నాం. ఈ కాన్సర్ట్‌లో నా పాటలతో పాటుగా 80, 90వ దశకంలో వచ్చిన మెలోడీ పాటల్ని కూడా పాడతాను. నేను ప్రస్తుతం తెలుగు నేర్చుకుంటున్నాను. నాకు ఓ ఏడాది టైం ఇవ్వండి తెలుగులో ఫ్లూయెంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను అని అన్నారు. నితిన్ కనకరాజ్




మాట్లాడుతూ, సిధ్ శ్రీరామ్‌తో మూడేళ్ల తరువాత మళ్లీ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నాం. ఫిబ్రవరి 15న ఈ ఈవెంట్‌ను నిర్వహించబోతోన్నాం. ఈ కాన్సర్ట్ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ కోసం, యూత్ కోసం ఏర్పాటు చేస్తున్నాం. నాకు పర్సనల్‌గా సిధ్ శ్రీరామ్ అంటే చాలా ఇష్టం. ఈ జనరేషన్‌కు సిధ్ అంటే చాలా ఇష్టం. ఈ ఈవెంట్, లైవ్ కాన్సర్ట్ అద్భుతంగా ఉండబోతోంది. గ్రూపుగా టికెట్లు బుక్ చేసుకుంటే డిస్కౌంట్ కూడా ఉంటుంది అని అన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఆల్ టైమ్ రికార్డ్

విక్టరీ వెంకటేష్ హోల్సమ్ ఎంటర్టైనర్ సంక్రాంతికి వస్తున్నాం బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొడుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు ఆల్‌టైమ్ ఇండస్ట్రీ మైల్ స్టోన్‌ని సాధించింది, 6వ రోజు తెలుగు రాష్ట్రాల్లో 12.5 కోట్ల షేర్, ప్రపంచవ్యాప్తంగా 16.12 కోట్ల షేర్ సాధించింది. తెలుగు సినిమా 6వ రోజు కలెక్షన్స్‌లో సంక్రాంతికి వస్తున్నాం కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది, రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ 6వ రోజు 9 కోట్ల షేర్‌ను అధిగమించింది. అలాగే సంక్రాంతికి వస్తున్నాం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల షేర్ మార్కును దాటింది. ఈ చిత్రం నార్త్ అమెరికాలో 2 మిలియన్ల మార్కును దాటడం ద్వారా



ఓవర్సీస్‌లో కూడా బిగ్ రెవెన్యూ సాధిస్తోంది. పూర్తి రన్ ముగిసే సమయానికి ఇది 3 మిలియన్ల మైలురాయిని ఈజీగా దాటుతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం ఇప్పటికే నార్త్ అమెరికాలో వెంకటేష్‌కు అత్యధికవసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ ప్రాంతంలో దర్శ కుడు అనిల్ రావిపూడి, నిర్మాత దిల్ రాజు ఇది కొత్తరికార్డు.




# 'ఐడెంటిటీ' ట్రైలర్ లాంచ్

అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల



సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. ఈ నెల 24వ తేదీన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే హైదరాబాదులో చిత్ర యూనిట్ సమక్షంలో ఈ చిత్ర తెలుగు ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడెంటిటీ చిత్ర ట్రైలర్ లంచ్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాలి అనే ఉద్దేశంతో తీసుకొచ్చాము. ఈ చిత్రం మలయాళంలో జనవరి 2వ తేదీన విడుదలై ఇప్పటికే 40 కోట్లకు పైగా వసూలు చేసింది. సంక్రాంతి సమయానికి ఇక్కడ సినిమాలు ఉండటంవల్ల అదే సమయంలో విడుదల చేయలేకపోయాము. అందుకే ఈనెల 24వ తేదీన విడుదల చేస్తున్నాము. ఈ చిత్రంలో మన తెలుగు వారి కొడుకుని యాక్షన్ కంటెంట్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ చిత్రం మలయాళంలో బాగా ప్రేక్షకుల మరణ పొందడంతో తెలుగులో కూడా ఈ చిత్రం అలాగే ఉంటుందని ఎన్నో అంచనాలు ఉన్నాయి. అనుకొని కారణాలవల్ల హీరో టోవినో థామస్, హీరోయిన్ త్రిష ఈ వేడుకకు రాలేకపోయారు. దర్శకులు ఎంతో జాగ్రత్తగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు అర్థమవుతుంది. ఈ చిత్రం కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. దర్శకులు ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషకరంగా ఉంది అన్నారు. చింతపల్లి రామారావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా వారికి, స్నేహితులకి, సన్నిహితులకి అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు. ఈ నూతన సంవత్సరంలో సంచలన వసూలతో గొప్ప విజయం సాధించింది ఐడెంటిటీ సినిమా. మామిడాల శ్రీనివాసరావు గారితో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నాము. ఇది మలయాళ చిత్రం అయినప్పటికీ ఈ చిత్రంలో నటించిన వారు అలాగే ఈ సినిమాకు పనిచేసినవారు తెలుగునాట అందరికీ సుపరిచితులు కావడం విశేషం. ఈ చిత్రం ద్వారా దర్శకులకు తెలుగులో మంచి గుర్తింపు వస్తుందని కోరుకుంటున్నాము. జనవరి 24వ తేదీన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులు ముందుకు రానుంది. యాక్షన్ త్రిలరైనటువంటి ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా వినోదపరు స్తుందని కోరుకుంటున్నాను అన్నారు. అఖిల్ పాల్ మాట్లాడుతూ,ముందుగా మీడియా వారం దరికీ నా ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ సినిమా మొదలైనప్పటికి నుండి సుమారు రెండు మూడు సంవత్సరాలుగా నాతో ప్రయాణం చేస్తున్న చిత్ర కథానాయకుడు టోవినో థామస్. చిత్ర నిర్మాతలతో కలిసి ఆయన కూడా ఈ సినిమా కోసం నిలబడ్డారు.

# వచ్చే నెల 7న 'ఒక పథకం ప్రకారం'

'143', 'బంపర్ ఆఫర్' వంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ నుండి రాబోతోన్న మరో విభిన్న కథా చిత్రం 'ఒక పథకం ప్రకారం'. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను తెలిపేందుకు మంగళవారం హైదరాబాద్‌లో చిత్రయూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ, ఒక పథకం ప్రకారం సినిమాలో నాది లాయర్ పాత్ర. అందుకే డైరెక్టర్, నిర్మాత, నేను ఇలా లాయర్ గెటప్‌లో వచ్చాం. ఈ సినిమాలో నా పేరు సిద్ధార్థ నీలకంఠ. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు క్రిమినల్ లాయర్‌ని. క్రిమినల్ లాయరా? లేక క్రిమినలా? జరిగిన క్రైమ్‌తో ఈ లాయర్‌కు సంబంధం ఉందా? లేదా? ఇలా ఈ సినిమా క్రైమ్ సస్పెన్స్‌తో ఇంటెన్సిటీ థ్రిల్లింగ్ ఇస్తుంది. దర్శకుడు వినోద్ విజయన్ ప్రొడ్యూస్ చేసిన ఒక సినిమా బెర్లిన్ అవార్డ్‌ను గెలుచుకుంది. 'ఒట్టాల్' అనే ఆ సినిమా నేషనల్ అవార్డును కూడా గెలుచుకుంది. నిర్మాత గార్లపాటి రమేష్ మాట్లాడుతూ, 'ఒక పథకం ప్రకారం' అనే ఒక మంచి మూవీతో ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. అందరూ ఈ సినిమాను చూసి హర్షిస్తారని ఆశిస్తున్నాం. ఈ సినిమాకు సాయి రామ్ శంకర్ ఎంతో కష్టపడ్డారు. ఇంతకుముందు సినిమాలకు ఆయన ఇంత కష్టపడ్డారో లేదో తెలియదు కానీ.. నేను ప్రాక్టీకల్‌గా చూశాను. ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. అలాగే వినోద్ విజయన్ ఈ సినిమాను టెక్నికల్‌గా చాలా గొప్పగా తీశారు. మూవీ చూసిన తర్వాత చాలా హ్యాపీగా అనిపించింది. ఫిబ్రవరి 7న మీ ముందుకు వస్తున్నాము. అందరూ చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ... సాయిరామ్ శంకర్‌తో 'ఒక పథకం ప్రకారం' అనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా తీశాను. అందరూ ఈ సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను. సాయి రామ్ శంకర్ ఇందులో చాలా కొత్తగా కనిపిస్తారు. నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్యూ అని చెప్పుకొచ్చారు. శ్రీ లక్ష్మీ పిక్చర్స్ బాపిరాజు మాట్లాడుతూ, ఒక పథకం ప్రకారం చిత్రాన్ని




ఫిబ్రవరి 7వ తేదీన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నాము. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో 300 థియేటర్లకు తగ్గకుండా ఈ చిత్రాన్ని ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. బయ్యర్స్ వైపు నుండి కూడా చాలా అద్భుతమైన స్పందన వస్తుంది. ఒకప్పుడు భారతీరాజా సినిమాలు ఎలా అయితే థ్రిల్ చేశాయో.. మళ్లీ ఇన్నిసంవత్సరాల తర్వాత విజయ్‌గారు అలాంటి సినిమా రెడీ చేశారు. చాలా హ్యాపీగాఉంది. 'బంపర్‌ఆఫర్' సినిమాలో సాయిరాం శంకర్ అందరినీ నవ్వించారు.

# 23న 'లైలా' విడుదల

మాస్ కా దాస్ విశ్వక్సేన్, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ జనవరి 23న రిలీజ్. మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ లైలా. రీసెంట్‌గా రిలీజైన టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అమ్మాయి అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. లైలా ఫస్ట్ సింగిల్ సోనూ మోడల్ వీడియో సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ జనవరి 23న రిలీజ్ కానుంది. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. ఆకాంక్ష శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్ నారాయణ్, రైటర్: వాసుదేవ మూర్తి, సంగీతం: లియోన్ జేమ్స్, సినిమా టోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'డియర్ కృష్ణ' మూవీ బిగ్ టికెట్ రిలీజ్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్‌పై రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ చిత్రం నుంచి తాజాగా బిగ్ టికెట్ రిలీజ్ అయింది. హీరో ఆది నటిస్తున్న శాంబల చిత్రం సెట్‌కు డియర్ కృష్ణ మూవీ టీమ్ వెళ్లింది. ఆది సాయికుమార్ చేతుల మీదుగా బిగ్ టికెట్‌ను విడుదల చేశారు. అక్షయ్ హీరోగా, ప్రేమలు చిత్రంతో తెలుగు వారికి దగ్గరైన బ్యూటీ మమిత బైజు, మరో బ్యూటీ ఐశ్వర్య హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం నుంచి విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధం అవడంతో మూవీ యూనిట్ హీరో ఆదితో బిగ్ టికెట్ ను రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని చూసే ప్రేక్షకులకు ఓ శుభవార్త కూడా అందించారు చిత్ర నిర్మాత పి.ఎన్. బలరామ్. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్‌ను డిపింగ్ పద్ధతి ద్వారా ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ.10000 క్యాష్ బ్యాక్ కింద, శ్రీ కృష్ణుడి బహుమతిగా అందించనున్నట్లు రచయిత నిర్మాత పి.ఎన్. బలరామ్ తెలిపారు. ఇదే పద్ధతిని మొదటి వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్ సంఘటనను నుప్రేరణగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందించారు. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అన్ని పనులు ముగించుకొని జనవరి 24న ఘనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. సోషల్ మీడియాలో దూసుకెళ్తున్న డియర్ కృష్ణ ట్రైలర్ సినిమాపై మంచి అంచనాలను రేకెత్తిస్తోంది. ఇలాంటి సినిమాలను కచ్చితంగా ఆదరించాలనే ఉద్దేశంతో ప్రేక్షకులు సైతం సినిమాకు మద్దతుగా నిలవడం సంతోషించాల్సిన విషయం. జనవరి 24న విడుదలయ్యే ఈ సినిమా కోసం సర్వత్రా ఆసక్తినెలకొంది. చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య రచయిత, నిర్మాత: పి.ఎన్. బలరామ్ డైలాగ్స్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు సినిమాటోగ్రఫీ: దినేష్ బాబు, ఎడిటర్: రాజీవ్ రామచంద్రన్ సంగీతం: హరి ప్రసాద్ లిరిక్స్: గిరిపట్ల.



# డీగ్లామర్ పాత్రలో లత రెడ్డి

ఒకే ఒక్క సినిమాతో సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఆ మూవీలో కనిపించింది కాసేపు అయినప్పటికీ ఈ అమ్మడు ఫాలోయింగ్ అమాంతం పెరిగింది. డీగ్లామర్ పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ.. నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఆమెను గుర్తుపట్టారా..? జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో కీలకపాత్ర పోషించింది. ఆ అమ్మాయి మరెవరో కాదు.. దేవర సినిమాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ లత రెడ్డి. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఆ అమ్మాయి మరెవరోకాదు.. దేవర సినిమాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ లత రెడ్డి. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. దేవర చిత్రంలో ఈ అమ్మడు కనిపించింది కొంత సేపే అయిన తన అందం, నటనతో ఆకట్టుకుంది. బైరాగా నటించిన సైఫ్ కొడుకుతో కనిపిస్తుంది ఈ బ్యూటీ. ఆమె అందం, అభినయంతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. తెలుగులో చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతోపాటు మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. గతేడాది వచ్చిన దేవర సినిమాతో ఈ బ్యూటీ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది. తెలుగులో చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతోపాటు మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. గతేడాది వచ్చిన దేవర సినిమాతో ఈ బ్యూటీ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది.



# గేట్ల మరమ్మతుపై నిర్లక్ష్యంతో జూరాల నుంచి నీటి లీకేజి

## ఖాళీ అవుతున్న ప్రాజెక్టు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. ప్రాజెక్టు పర్యవేక్షణ చేసే ఇంజనీర్ల నిర్లక్ష్యం కారణంగా నీరువృథా అవుతోన్నది. నక్రెస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయక పోవ డంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది. అందులో సుమారు మూడు టిఎంసిల సామర్థ్యంతో సిల్ట్ కూడా ఉంది.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు అభినందనలు

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డోనాల్డ్ ట్రంప్‌నకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అభినందనలు తెలిపారు. సహజంగా ప్రజలచేత ఎన్నికయిన వారెవరైనా అబినందించాల్సిందేనని అన్నారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య ప్రశాంతతకు దారి తీసినందుకు స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అలాగే పాలస్తీనా విధ్వంసానికి గురయిందని, ఆ దేశ పునరుద్ధరణకు కూడా సాయం చేయాల్సిన బాధ్యత అమెరికాపై ఉందన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్


# హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఉన్నటు వంటి బుద్ధభవన్ పక్కనే ఏర్పాటు చేస్తున్న పోలీసు స్టేషన్ కార్యాలయ ఏర్పాట్లను మంగళవారం కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా పోలీసు స్టేషన్లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పోలీసు స్టేషన్ తరహాలోనే లోపల గదులు, కేబిన్ల నిర్మాణాలు వుండాలని తెలిపారు. స్టేషన్ అధికారుల క్యాబిన్లతోపాటు ఫిర్యాదు దారులకు కల్పించాల్సిన వసతులపై సమీ క్షించారు. అలాగే హైడ్రా పోలీసు స్టేషన్ సైన్ బోర్డులు ప్రముఖంగా కనిపించేలా చూడాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల వాహనాల పార్కింగ్ సౌకర్యం వుండేలా చూడాలని అధికారులకు సూచించారు.

# నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదలీలు చేపట్టాలి

## రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదిలీలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విద్యాశాఖ విడుదల చేసిన 834 మంది ఉపాధ్యాయ స్పౌజ్ జాబితాలో కొన్ని జిల్లాలకి ఎక్కువ మంది ఉపాధ్యాయులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి నిరుద్యోగులకు నష్టం జరగకుండా వచ్చే డీఎస్సీలో పోస్టులపై ప్రభావం చూపకుండా ఆయా జిల్లాల్లో పోస్టులు తగ్గకుండా చూడాలని ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా హన్మకొండ, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, మహబూబ్ నగర్, నిజామాబాద్, మేడ్చల్ జిల్లాలకు ఎక్కువ సంఖ్యలో స్పౌజ్ బదిలీలతో రావడం వల్ల రాబోయే డీఎస్సీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కాబట్టి క్లియర్ వెకెన్సీలపై ప్రభావం లేకుండా చూడాలని ప్రభుత్వానికి.. అలాగే విద్యాశాఖ అధికారులకు తెలంగాణ రాష్ట్ర డీఎడ్. బీఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి చేసింది. స్పౌజ్ బదిలీల్లో భాగంగా ఉపాధ్యాయ దంపతులు దరఖాస్తు చేసుకున్న జిల్లాలకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం తాజాగా జీఓలు జారీచేసిన నేపథ్యంలో.. బదలీ కాబడిన ఉపాధ్యాయుల జాబితాను పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి సోమవారం ఆయా డీఈఓలకు పంపారు. మొత్తం 834 మందిని బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీవో 317 స్పౌజ్ బదిలీల్లో కొందరికి కాలేదని పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కొందరు ఉపాధ్యాయులు పాఠశాల విద్య డైరెక్టర్‌కని సంప్రదించగా .. జాబితాలో మిస్ అయిన వారు వారి అప్పీల్‌ను వెంటనే తగిన ఆధారాలతో సంబంధిత డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించినట్టు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.



ధర్నాలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

# ఆదివాసీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## మాజీ ఎంపీ మిడియం బాబురావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 21, ప్రభాతవార్త:** ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపి మిడియం బాబురావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి బాబురావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిలాలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఎస్టీ కోయ, గుత్తి కోయ వలస ఆదివాసీయులకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వటంలేదని, వీరంతా పుట్టుకతో ఆదివాసీలు అయినప్పటికీ ఎటువంటి ప్రభుత్వ పథకాలు వీరికి అందటం లేదన్నారు. రైతు రుణమాఫీ ఆదివాసీలకు కూడా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాకు సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ హాజరై మద్దతు తెలిపారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు

## గ్రామ సభల్లోనే అర్హుల ఎంపిక

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వనున్నామని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు లబ్ధి జరుగుతుందని మంగళ వారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. మంగళవారం నుంచే గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి రేషన్ కార్డులు రానివారు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయను న్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్లు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు... గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న రూ. 10 వేలను రూ. 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుకున్నామన్నారు. రైతులకు రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చామని.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలతోపాటు ఈనెలలోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు.



తనిఖీలు చేస్తున్న అధికారులు

# కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

## పేరుకే ఆస్పత్రి.. లోపల జరిగేదంతా దందా

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్స్), జనవరి 21, ప్రభాతవార్త:** ఎలాంటి ప్రభుత్వ అను మతులు లేకుండా కిడ్నీ మార్పిడి జరుగుతోందన్న సమాచారంతో ఎల్‌బినగర్ ఎసిపి కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఒ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎం హెచ్ఎ గీత, సరూర్‌నగర్ పీ హెచ్‌సీ వైద్యురాలు అర్చన, జిహెచ్ఎంసి అధికారులు, సరూర్‌నగర్ పోలీసులతోపాటు సిబ్బంది సంఘటనా హాస్పిటల్‌కు చేరుకుని తనిఖీలు చేపట్టారు. అమాయకుల్ని ఆసరాగా చేసుకొని సరూర్‌నగర్ లోని అలకనంద హాస్పిటల్‌లో కిడ్నీ రాకెట్ దందా కొనసాగిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమ్మా యిలకు డబ్బులు ఆశచూపి పక్క రాష్ట్రానికి సంబంధించిన డాక్టర్లు తీసుకొచ్చి ఇక్కడ ఉన్న హాస్పిటల్ వాళ్లతో కుమ్మక్కయి కిడ్నీలను విక్రయించి డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటికి వెలుగు చూడడంతో మెడికల్ ఆఫీసర్ హాస్పిటల్ వద్దకు చేరుకుని పోలీసుల సహకారంతో విచారణ చేపట్టారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నలుగురు రోగులను అంబులెన్స్‌లో గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే వైద్యులు చికిత్స మధ్యలోనే వదిలి పెట్టారు. ఈ హాస్పిటల్‌లోని వైద్యులు, సిబ్బంది అంతా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారని అధికారులు తెలిపారు. భవనాన్ని సీజ్ చేశారు.

# మహిళా రైతులకు ప్రోత్సాహకం

## వెదురు సాగుతో ఆదాయం పెంపు

## తొలి విడతలో ఆరు జిల్లాల్లో విస్తరణ

## రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను రాష్ట్రంలో వెదురు సాగు చేపట్టాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే కాలుష్యం నియంత్రణకు వెదురు కలపను తప్పనిసరిగా వాడాలని ఇంధన నూతన విధానంలో రాష్ట్రాలకు కేంద్రం స్పష్టం చేసింది. ఇందుకు బొగ్గుకు బదులుగా వెదురును వాడాలని సూచించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం వెదురు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు చెట్టుకు 120 రూపాయల వరకూ రాయితీ అందిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో వెదురు సాగును ప్రోత్సహించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో వెదురు సాగు పెంపునకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధమయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణలో లక్షలాది ఎకరాల సాగు భూమి ఉంది. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో వరి, మిర్చి, మొక్కజొన్న, వంటి ఆహార పంటలు సాగు చేస్తుంటారు. ఇక నీరు తక్కువగా ఉండే మెట్ట ప్రాంతాల్లో వాణిజ్య పంటలు వేస్తుంటారు.

అయితే ఎక్కువగా రైతులు సంప్రదాయ పంటల వైపే మొగ్గుతుంటారు. అటువంటి సందర్భాల్లో లాభాలు పెద్దగా ఉండవు. ఈ నేపథ్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలను రూపొందించింది. రాష్ట్రంలో వెదురు సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకుంది. జాతీయ వెదురు మిషన్ పథకం కింద రైతులకు రాయితీ ఇవ్వడంతో పాటుగా, గిరిజన ప్రాంతాల్లో మహిళా రైతులు వెదురు సాగును చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 2 లక్షల ఎకరాల్లో వెదురు సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో సుమారు 2,200 ఎకరాల్లో వెదురు పంటను సాగు చేస్తున్నారు. దీన్ని మరింత విస్తరింప చేసి, తద్వారా మహిళా రైతులకు ఆదాయాన్ని సమకూర్చేందుకు వెదురు సాగుపై అవగాహన కల్పించటంతో పాటుగా, సాగువైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మహిళా సాధికారతలో భాగంగా తెలంగాణలోని స్వయంసహాయక సంఘాల ద్వారా 32 జిల్లాల్లో వెదురు సాగు చేపట్టేలా వారిని ప్రోత్సహించనున్నారు. వెదురు సాగుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిసింది.

నర్సరీల్లో మొక్కల్ని పెంచి వాటిని రైతులకు పంపిణీ చేయనున్నారు. తొలి విడతలో కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో మహిళా రైతులను ఎంపిక చేసి ఇటీవల పంట సాగుపై హైదరాబాద్‌లో శిక్షణ కూడా ఇప్పించారు. వీరికి త్వరలో మొక్కలు పంపిణీ చేయనున్నారు.

# నుమాయిష్‌ను నగరం బయట నిర్వహించండి

## సిఎం రేవంత్‌రెడ్డికి

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా నిర్వహించే నుమాయిష్‌పై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగరం మధ్యలో ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం వల్ల ఎగ్జిబిషన్‌కు వచ్చే వేలాది మంది ప్రజలతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుందని తెలిపారు. గంటల తరబడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. గతంలో నుమాయిష్‌లో అగ్నిప్రమా దాలు జరిగిన సంఘటనలను కూడా రాజాసింగ్ గుర్తుచేశారు. ఇరుకు ప్రదేశం కావడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు నష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. అందుకే నుమాయిష్‌ను నగరం అవతలకు మార్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సిటీ బయట 100-200 ఎకరాల్లో ఈ నుమాయిష్‌ను నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. నుమాయిష్‌కు వచ్చేవారి నుంచి పార్కింగ్ పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారని రాజాసింగ్ అన్నారు. కారు పార్కింగ్‌కు రూ.150 వసూలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు. నుమాయిష్ పార్కింగ్ లాట్ కేటాయింపుల్లోనూ పెద్ద కుంభకోణం ఉందని రాజాసింగ్ ఆరోపించారు. ఈ పార్కింగ్ ఛార్జీల ఖరారుకు టెండర్ పిలిచారా అని ప్రశ్నించారు. ఛార్జీలపై జిల్లా కలెక్టర్ తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. నుమాయిష్ ఎగ్జిబిషన్ కోసం వచ్చే వారి కోసం నిర్వాహకులే ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినా ప్రభుత్వ స్థలంలో పార్కింగ్ ఫీజులు వసూలేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో ఫ్రీ పార్కింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# ముమ్మాటికీ ఇది ప్రజావ్యతిరేక పాలన

## మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలె అని అడిగారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణం అని పేర్కొన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎంఎల్ఎలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా..? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా..? అని ప్రశ్నించారు.

### కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారింది

కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని, సమాధానం చెప్పలేని పరిస్థితి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా..రుణమాఫీ చేయడం దగా..పంట బోనస్ ఇవ్వడం దగా..రైతు భరోసా అమలు దగా..రేషన్ కార్డుల జారీ దగా..ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని మండిపడ్డారు.

# ఉగ్రదాడిలో జవాను మృతి

## - నేడు స్వగ్రామం ఎగువ రాగిమానుపెంటకి మృతదేహం

## - అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**బంగారుపాళ్యం, జనవరి 21 ప్రభాతవార్త:** ఉగ్రవాదులను ధైర్యంగా ఎదుర్కొని దేశ రక్షణ కోసం ఈ యువ సైనికుడు ప్రాణాలు అర్పించాడు. భారతమాత ముద్దుబిడ్డగా పలువురి మన్ననలు పొంది వీర మరణం పొందాడు. చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలంలోని ఎగువ రాగిమానుపెంటకు చెందిన సైనికుడు కార్తీక్ ఉగ్రదాడిలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నార్ట్ జమ్ము కాశ్మీర్‌లో ఆదివారం ఉగ్రవాదులకు భద్రతా దళాలకు మధ్య దాడులు జరిగాయి. ఈ దాడుల్లో సైనికుడు కార్తీక్‌కు బుల్లెట్ గాయాలు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆర్మీ అధికారులు చికిత్స నిమిత్తం కార్తీక్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతున్న కార్తీక్ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు తుది శ్వాస విడిచాడు. ఈ విషయంను ఎగువ రాగిమానుపెంటలో వున్న కార్తీక్ తల్లిదండ్రులకు ఆర్మీ అధికారులు ఫోను ద్వారా సమాచారం అందించారు. ఎగువ రాగిమానుపెంట గ్రామంకు చెందిన దేవరాజులు, సెల్వీలకు కార్తీక్ చిన్న కుమారుడు కాగా రాజేష్ పెద్ద కుమారుడు వున్నాడు. కార్తీక్‌కు ప్రాథమిక విద్యను ఎగువ రాగిమానుపెంట ప్రాథమిక పాఠశాలలో పూర్తి చేసి టెన్త్ క్లాస్ వరకు ఆ పాఠశాలలోనే చదివాడు.

# జాతీయ రహదారుల విస్తరణకు వేగవంతంగా భూసేకరణ పూర్తి చేయండి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, వాటిపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు సంయుక్త కలక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ అటవీ, టిఆర్అండ్బి, జాతీయ రహదారుల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు జెసీలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జాతీయ రహదార్లు వంటి ప్రాధాన్య రహదార్ల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలక్టర్లు, జెసిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీగా కలక్టర్లు జెసీలతో సీఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనలు ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకన ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు.

# విజయవాడలో 24 నుంచి 27 దాకా 68 వ అండర్ 14 బాల బాలికల స్కూల్ గేమ్స్ జాతీయ సెపక్ తక్ర పోటీలు

**విజయవాడ,జనవరి 21.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఎన్ టి ఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్తం గా ఈ నెల 24 నుంచి 27 వ తేదీ వరకు నగరం లో నిర్వహిస్తున్న 68 వ అండర్ 14 బాల బాలికల స్కూల్ గేమ్స్ జాతీయ సెపక్ తక్ర పోటీలు విజయ వంతం గా నిర్వ హించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహారావు కోరారు. పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ సెపక్ తక్ర పోటీల నిర్వహణ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ పోటీలు స్థానిక పటమట జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో జరుగుతాయని ,పోటీల్లో పాల్గొనే బాలబాలికల తో తల్లి తండ్రులు లాగా మెలగాలని, వాళ్ళకి కుటుంబ వాతావరణం కల్పించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి. భానుమూర్తి రాజు మాట్లాడుతూ ఈ జాతీయపోటీల్లో 15 రాష్ట్రాల బాల బాలికల జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు. అన్ని రాష్ట్రాల జట్టుకు స్థానిక హోటల్ లలో ఉచిత బస ఏర్పాటు చేస్తున్నామని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి రక్షణ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోటీలు జిల్లా కలెక్టర్ లక్ష్మి షా, పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని,లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ పోటీలకు 4 కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని, అందులో రెండు ఫ్లడ్ లైట్ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు .పోటీలు లీగ్ కమ్ నాక్ అవుట్ పద్ధతిలో జరుగుతాయని, ప్రతి రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ సమావేశం లో రాష్ట్ర స్కూల్ గేమ్స్ సంయుక్త కార్యదర్శి కె.వి.రాధా కృష్ణ, ఎ.పి.రాజు , పోటీల కార్య నిర్వహణ కార్యదర్శి ఎస్. రమేష్ ,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖలో రూ. 800 కోట్లకు పైగా క్రికెట్ బెట్టింగ్ బెట్టింగ్ లలో పెద్ద తలకాయలు ఉలిక్కిపడ్డ పోలీస్ యంత్రాంగం ఒక హెడ్ కానిస్టేబుల్ పై వేటు.. మరో ఏడుగురు అరెస్ట్ కుంభమేళాకు పారిపోయిన బుకీలు

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** విశాఖలో క్రికెట్ బెట్టింగ్లు హద్దు మీరాయి. నగరంలో గడిచిన కొద్ది రోజులుగా 800 కోట్ల రూపాయలకు పైగా క్రికెట్ బెట్టింగ్ జరిగాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది పోలీసుల తెరవెనుక సహకారంతో విచ్చలవిడిగా ఈ బెట్టింగుల వ్యవహారం నడిచిపోతోంది. కొద్ది రోజుల కిందట క్రికెట్ బ్యాటింగ్లో ఓడిపోయిన ఒకరి నుంచి బుకీలు 48 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. ఆ మొత్తం చెల్లించకపోతే అసభ్య వీడియోలు బహిర్గతం చేస్తామంటూ వేధించడంతో వారు నగర పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించారు. దీంతో బెట్టింగ్ బుక్ ఇలా డొంక కదిలింది. పోలీసులు రంగ ప్రవేశం చేయగా, దీని వెనక పెద్ద మాఫియా ఉన్నట్లు పోలీసులు గమనించారు. ఇందులో పారిశ్రామికవేత్తలు, ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు యాక్షన్ లోకి దిగారు.

# సచివాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, భూభారతి చట్టంపై వర్క్‌షాప్

## హాజరైన సిఎస్ శాంతికుమారి, అధికారులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూభారతి చట్టం, 2025పై మంగళవారం సచివాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూభారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూభారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతోపాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంతమైన వ్యవసాయ భూపరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు.

యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభి వృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

ఆట


# 10 బంతుల్లోనే ఖేల్ ఖతం

## అండర్ 19 మహిళల టి20 వరల్డ్ కప్‌లో.. సమోవా మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా సంచలనం



**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో సంచలనం నమోదైంది. దక్షిణాఫ్రికా జట్టు 10 అంటే 10 బంతుల్లోనే మ్యాచ్ ముగించేసింది. ఇన్నింగ్స్ బ్రేక్‌కు వెళ్లొచ్చేలోగా ఖేల్ ఖతమైంది. గ్రూప్ సిలో భాగంగా సమోవా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సమోవా 9.1 ఓవర్లలో 16 పరుగులకే కుప్పకూలింది. సమోవా ఇన్నింగ్స్‌లో ఏకంగా ఐదుగురు డకౌట్లు కాగా, నాలుగు ఒకట్లు (1), రెండు మూడులు (3 పరుగులు) నమోదయ్యాయి. ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చిన 6 పరుగులే సమోవా తరఫున అత్యధిక స్కోర్గా ఉంది. సమోవా బ్యాటర్లు చేసిన పరుగుల కంటే సఫారీ బౌలర్లు తీసిన వికెట్లే అంకెల్లో టాప్‌గా ఉన్నాయి. ఎనతబిసెంగ్ నిని 3 వికెట్లు, ఫేకొలింగ్, కేలా రేనెకె, శేషిని నాయుడు తలో 2 వికెట్లు తీశారు. అనంతరం దక్షిణాఫ్రికా ఓపెనర్లు ఇద్దరే పలువురు ప్రేక్షకులు బ్రేక్‌కు వెళ్లొచ్చే లోగా 10 బంతుల్లో 17 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించారు. ఓపెనర్లు సిమోన్ లారెన్స్ (6 పరుగులు, నాటౌట్), జెమ్మా బోతా (6 పరుగులు, నాటౌట్) 1.4 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

# స్వియాటెక్ జోరు..



ఢిల్లీ: ఆస్ట్రేలియా ఓపెన్‌లో పోలండ్ భామ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగిస్తోంది. ప్రత్యర్థికి ఒక్క సెట్ కాదు కదా కనీసం ఒక్క గేమ్ కూడా గెలవనీయకుండా ఆడుతున్న ఆమె ప్రీక్వార్టర్స్‌లోనూ అదే దూకుడును ప్రదర్శించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో రెండో సీడ్ స్వియాటెక్ 6-0, 6-1తో జర్మనీకి చెందిన ఎవా లిస్‌ని మట్టి కరిపించింది. 59 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన ఈ పోలండ్ ప్లేయర్, వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ వరుస సెట్లలో ఇరుకున పెట్టి ప్రత్యర్థిని చిత్తు చేసి మ్యాచ్‌లను సొంతం చేసుకోవడం విశేషం. గత రెండు మ్యాచ్‌లలోనూ ఆమె రదుకాను, స్రమ్కోవాలపైనా 6-0 తేడాతో సెట్‌లను గెలుచుకున్న విషయం విదితమే. మరో మ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన ఆరో సీడ్ ఎలీనా రిబాకినా 3-6, 6-1, 3-6తో యూఎస్‌కు చెందిన మాడిసన్ చేతిలో ఓడింది. ఇక స్వితోలినా, నవ్రో క్వార్టర్స్ చేరారు. కాగా, పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సిన్నర్ క్వార్టర్స్ చేరాడు. నాలుగో రౌండ్‌లో ఈ ఇటలీ కుర్రాడు 6-3, 3-6, 6-3, 6-2తో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూణెతో పోరాడి గెలిచాడు. సుమారు మూడున్నర గంటల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో రెండో గేమ్ గెలిచినప్పటికీ రూణె ఆ జోరు కొనసాగించక చతికిలపడ్డాడు. 8వ సీడ్ అలెక్స్ డి మినార్, బెన్ షెల్టన్, లొరెంజొ సొనెగొ క్వార్టర్స్‌కు అర్హత సాధించారు.

# ఆసిస్‌దే మహిళల టి20 సిరీస్

## ఇంగ్లండ్‌పై 57 పరుగుల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** మహిళల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా తిరిగి సొంతం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇంగ్లంతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసిస్ 57 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో ఆసీస్ మరో రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉండగానే 8-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. టీ20లోనూ ఆసీస్ విజయం సాధించింది. తద్వారా ఒక్కో గెలుపునకు రెండు పాయింట్లు చొప్పున ఆస్ట్రేలియా ఖాతాలో 8 పాయింట్లు చేరాయి. ఈ సిరీస్‌లో ఇంకా రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ గెలిచినా ఇంగ్లండ్ కనీసం సిరీస్‌ను సమం కూడా చేసుకోలేదు. తదుపరి మ్యాచ్‌లన్నీ గెలిస్తే ఇంగ్లండ్ ఖాతాలో 6 పాయింట్లు మాత్రమే ఉంటాయి. ఇక తొలి టీ20 విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ బెత్ మూనీ (51 బంతుల్లో 75 పరుగులు, 11 ఫోర్లు) మెరుపు అర్ధ సెంచరీతో సత్తా చాటింది. మరో ఓపెనర్ జార్జియా వాల్ (21), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (25), కెప్టెన్ తహిల మెక్‌గ్రాత్ (26) ఓ



మోస్తరు స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ఎల్లిస్ పెర్రీ (7), అన్నాబెల్ సదర్ల్యాండ్ (3) తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరగా, గ్రేస్ హ్యారిస్ 8 బంతుల్లో 14, జార్జియా వేర్హమ్ 10 బంతుల్లో 11 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్, లారెన్ బెల్ తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫ్రేయా కెంప్, చార్లీ డీన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. 199 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆసీస్ బౌలర్లు మూకుమ్మడిగా దాడిచేయడంతో 16 ఓవర్లలో 141 పరు గులకే టపా కట్టేసింది.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సోఫీ డంక్లీ (59) ఒక్కరే హాఫ్ సెంచరీతో రాణించగా, మిగతా వారంతాదారుణంగా విఫలమయ్యారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో ఏకంగా నలుగురు డకౌట్లయ్యారు. నాట్ సీవర్ బ్రంట్ (20),కెప్టెన్ హీథర్ నైట్ (18), ఆమీజోన్స్ (12), సోఫీఎక్లెస్టోన్ (13), ఫ్రేయా కెంప్ (11 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా వేర్హమ్ 3 వికెట్లు పడగొట్టగా, అలానా కింగ్ 2, మెగాన్ షట్, కిమ్ గార్త్, సదర్ల్యాండ్, తహిల మెక్‌గ్రాత్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ సిరీస్‌లో రెండో టీ20 ఈ నెల 23న కాన్‌బెర్రాలో జరుగనుంది.



# ముగ్గురు స్టార్లు ఔట్

## ఇంగ్లండ్‌తో తొలి టి20 మ్యాచ్.. లిస్టులో షాకింగ్ ప్లేయర్

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఈ నెల 22 నుంచి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో తొలి టీ20 ఐ ప్లేయింగ్ 11 నుంచి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోనున్నారు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఆడటం ఖాయం. అయితే, జట్టులో చోటు దక్కించుకోలేని కొందరు ఆటగాళ్లు ఉన్నారు. ఇటు వంటి పరిస్థితిలో, ఈ ఆటగాళ్లు నిరాశను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో కనిపించని ముగ్గురు ఆటగాళ్లలో రవి బిష్ణోయ్, ధృవ్ జురెల్, హర్షిత్ రాణా ఉన్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20 మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ ఆడడం కూడా కష్టమే. అక్షర్ పటేల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కాబట్టి, అతను ఆడటం ఖాయం. రెండో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కవచ్చు. దక్షి ణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అతను చాలా బాగా బౌలింగ్ చేసి ఫామ్‌లో ఉండడమే ఇందుకు కారణం. ఇటువంటి పరిస్థితిలో, అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించవచ్చు. రవి బిష్ణోయ్‌ను బెంచ్‌కే పరిమితం కావచ్చు. అలాగే టీ20 సిరీస్‌కి భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ కూడా ఎంపికయ్యాడు. అయితే, తొలి టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోవచ్చు.

సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటం ఖాయం. అతను వికెట్ కీపింగ్ బాధ్యతను కూడా నిర్వహించగలడు. భారత్‌లో రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో అతను మొదటి టీ20 నుంచి తొలగించబడవచ్చు. ఇక ఇంగ్లండ్‌తో జరిగే ఈ సిరీస్‌కి భారత జట్టులో ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఎంపికయ్యాడు. అతను ఆడటం కష్టంగా ఉంది. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ కూడా జట్టులోకి ఎంపిక కావడమే ఇందుకు కారణం. ఈ ఆటగాళ్లు కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి సిట్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తొలి టీ20లో ఆడడం అతనికి కష్టమే. ఈ ముగ్గురూ బెంచ్‌కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# భారత్ రెండో విజయం

## మలేసియాపై 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో భారత్ రెండో విజయం సాధించింది. మలేషియాతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మలేషియాను భారత బౌలర్లు 14.3 ఓవర్లలో 31 పరుగులకే కుప్పకూల్చారు. భారత స్పిన్నర్ వైష్ణవి శర్మ హ్యాట్రిక్ సహా 5 వికెట్లతో (4-1-5-5) చెలరేగింది. మరో స్పిన్నర్ ఆయుషి శుక్లా (3.3-1-8-3) 3 వికెట్లు తీసింది. వీజే జోషిత్ (2-1-5-1) 1 వికెట్ పడగొట్టింది. మలేసియా ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. ఎక్స్‌ట్రాల రూపంలో లభించిన 11 పరుగులే ఆ జట్టు తరఫున అత్యధికం. 4గురు బ్యాటర్లు డకౌట్ కాగా, ఇద్దరు 5 పరుగులు, ఇద్దరు 3 పరుగులు, ఒకరు 2 పరుగులు, ఇద్దరు ఒక్క పరుగు చేశారు. అనంతరం అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ కేవలం 17 బంతుల్లోనే ఆట ముగించేసింది. ఓపెనర్లు గొంగడి త్రిష, జి కమలిని కళ్లు మూసి తెరిచేలోగా ఖేల్ ఖతం చేశారు. త్రిష పూనకాలు



వచ్చినట్లు ఊగిపోయి 12 బంతుల్లో 5 బౌండరీల సాయంతో 27 పరుగులు చేసింది. కమలిని 5 బంతుల్లో బౌండరీ సాయంతో 4 పరుగులు చేసింది.

ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏలో తిరుగులేని రన్ రేట్‌తో (+9.148) పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. గ్రూప్ ఏలో భారత్ సహా శ్రీలంక (2 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో రెండో స్థానం), వెస్టిండీస్ (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో మూడో స్థానం), మలేషియా (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో నాలుగో స్థానం) జట్లు ఉన్నాయి కాగా, భారత్ తమ తొలి గ్రూప్ మ్యాచ్‌లో వెస్టిండీస్ తిరుగులేని విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లోనూ భారత బౌలర్లు చెలరేగి వెస్టిండీస్‌ను 44 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం టీమిండియా వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. ప్రత్య ప్ర ర్థినిర్ధేశించిన 45 పరుగులలక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలనేఛేదించింది.గొంగడిత్రిష 4 పరుగులకేఔటైనా.. కమలిని (16 నాటౌట్), సనికా ఛల్కే (18 నాటౌట్) భారత్నుగెలుపు తీరాలు దాటించారు. అంతకుముందు భారత బౌలర్లు పరుణిక సిసోడియా (2.2073),ఆయూషి శుక్లా (4162), వీజేజోషిత్ (2052) విజృంభించడంతో వెస్టిం డీస్ 44 పరుగులకే ఆలౌటైంది.

---

# రూ.7 లక్షల కోట్లు హాంఫట్!

**ముంబై, జనవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడా దేశాలపై ట్రేడ్ టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో వంటి బ్లూచిప్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ సైతం 23వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో సూచీలు కాస్త కోలుకున్నాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.424 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,261.72 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలలో చూసింది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 75,641.87 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి పాయింట్ల 1235 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 320 పాయింట్ల నష్టంతో 23,024.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.58గా ఉంది. అల్ట్రా టెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మిన హాయించబడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79 డాలర్లు ట్రేడవగా, బంగారం ఔన్సు 2732.20 డాలర్ల వద్ద కొనసాగింది. అమెరికా అధ్యక్షురాలు పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిగా గతంలో వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి. త్రైమాసిక ఫలితాలతో నిరాశ పరిచిన జొమాటో ఓ దశలో 11 శాతం మేర నష్టపోయింది. దీనికి తోడు అధిక వెయిటేజీ కలిగి స్టాక్స్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ వంటి షేర్లలో అమ్మకాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో డాలరు, బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. జనవరి నెలలోనే దాదాపు రూ.50వేల కోట్ల మేర అమ్మకాలు జరిపారు. మార్కెట్ల పతనానికి ఇదీ ఓ కారణంగా నిలిచింది.



# జొమాటో, స్విగ్గీ షేర్ల పతనం

**ముంబై, జనవరి 21:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు అయిన జొమాటో, స్విగ్గీ షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. ఫలితాల నేపథ్యంలో జొమాటో షేర్లు అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కోగా, దాని ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. దీంతో రెండు కంపెనీల షేర్లు మంగళవారం నష్టాల్లో ట్రేడయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి గానూ జొమాటో ఏకీకృత నికర లాభం రూ.59 కోట్లుగా పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభం 57.2 శాతం నష్టపోయింది. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడంవల్ల సమీప కాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో కంపెనీ షేర్లు 11శాతం మేర కుంగాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా షేర్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమైంది. స్విగ్గీ షేర్లు కూడా ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతానికిపైగా కుంగాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో లాభాల్లో ట్రేడయిన షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. గతేడాది స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత ఒక్క రోజులోనే షేర్లు పెద్ద ఎత్తున పతనమయ్యాయి. జొమాటో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదవడం కూడా స్విగ్గీషేర్లపై ప్రభావం చూపింది. దీంతో షేర్లు 8 వారాల కనిష్టమైన రూ.427కు చేరింది.




# ట్రంప్ రాకతో చైనా స్టాక్ మార్కెట్ల ర్యాలీ


**చైనా, జనవరి 21:** ట్రంప్ తీసుకుంటున్న దూకుడు వాణిజ్య నిర్ణయాలు ఒకపక్క ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా భారతీయ స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. గీతదాటితే ఇండియాపై కూడా సుంకాల విషయంలో తగ్గేదేలే అని ట్రంప్ తేల్చి చెప్పటం వ్యాపార వర్గాలను, ఇన్వెస్టర్లను ఆందోళకు గురిచేస్తోంది. ఈ క్రమంలో భారతీయ బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలటంతో పాటు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ సూచీలు కూడా భారీగా నష్టాలను చూస్తున్నాయి. బ్యాంకింగ్, ఐటీ రంగాలకు చెందిన లిస్టెడ్ కంపెనీలు రక్తపాతాన్ని చూస్తు న్నాయి. కానీ.. మరో పక్క చైనాస్టాక్ మార్కెట్లు మాత్రం ట్రంప్ ప్రకటనలతో భారీగా దూసుకుపోతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ మొదటి రోజు నుంచి సుంకాలను పెంచిన తరువాత, చైనీస్ ఆస్తుల్లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులు ఉపశమనం పొందారు. అయితే ప్రపంచ మార్కెట్లు మాత్రం భారీ ఒత్తిడికి లోనవటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ముందుకు సాగుతున్నారు. ఫిబ్రవరి 1, 2025 నాటికి మెక్సికో, కెనడాలపై 25 శాతం చొప్పున సుంకాలు విధిస్తామని తొలిరోజే ట్రంప్ బెదిరించారు. ఈ క్రమంలో తన ప్రత్యర్థిక అయిన చైనాపై తక్షణం ఎలాంటి ప్రకటన చేయకపోవటంతో చైనా స్టాక్ మార్కెట్లు బుల్ జోరును కొనసాగిస్తున్నాయి. అలాగే చైనాపై అదనపు సుంకాల విషయంలో అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానం చెప్పకుండా దాటవేయటం చూస్తే ఇప్పట్లో చైనాపై ప్రత్యక్ష ప్రభావం ఉండకపోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో హాంగ్‌సెంగ్ చైనా ఎంటర్‌ప్రైజెస్ ఇండెక్స్ 1.3శాతం పెరుగుదలను చూసింది. ఈ పరిణామాలతో ఆసియా మార్కెట్లలో అత్యధికంగా చైనీస్ స్టాక్స్ లాభపడ్డాయి. చాలా కాలంగా ట్రంప్ హిట్ లిస్టులో చైనా కూడా సుంకాల పెంపుకు గురవుతుందనే ఊహాగానాలకు తెరపడటంతో ప్రస్తుతం రిలీఫ్ ర్యాలీ కొనసాగుతోందని నిపుణులు చెబుతున్నారు.

వాణిజ్యం



# ప్రపంచ బిలియనీర్ల సంపద రూ.1275 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల సంపద పెరుగుదల వేగంగా పెరుగుతూనేఉంది. గతయేడాదితో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. 1990నుంచి పేదల సంఖ్య మాత్రం తగ్గలేదు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై దృష్టిని ఆకర్షించే ఈ సమాచారం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తాజా నివేదికలో పేర్కొంది. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు సంపన్నులపై అధిక పన్నులు విధించాలని కూడా ఈ నివేదిక లో పేర్కొంది. నివేదిక శీర్షిక టేకర్స్, నాట్ మేకర్స్ ప్రపంచంలోని చాలా మంది సంపన్నులు కష్టపడి సంపాదించినది కాదని, గుత్తాధిపత్యం, క్రోనీ కనెక్షన్‌ల ద్వారా కోట్లాది రూపాయలను కూడబెట్టుకున్నారని సూచిస్తుంది. ఒక్క 2024న సంవత్సరంలోనే కుబేరుల సంపద 2లక్షల కోట్ల డాలర్లు పెరిగినట్లు పేర్కొంది. మొత్తంగా ప్రపంచంలోని కుబేరుల సంపద 15 లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు తెలిపింది. ఆసియా ఖండంలో బిలియనీర్ల సంపద 299 బిలియన్‌డాలర్లు అంటే రూ.25.42 లక్షల కోట్లకు చేరినట్లు టేకర్స్ నాట్ మేకర్స్‌రిపోర్టు వెల్లడించింది. వచ్చే దశాబ్ద కాలంలో కనీసం అయిదుగురు లక్షల కోట్లుగా అవతరించవచ్చని అంచనా వేసింది. 2024లో కొత్తగా 204 మంది బిలియనీర్లుగా మారారని, అందులో 41 మంది ఆసియా నుంచే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 2023లో నార్త్ వరల్డ్‌కు సౌత్ వరల్డ్ నుంచి గంటకు 30 మిలియన్ డాలర్ల సంపద వెళ్లినట్లు తెలిపింది. 60శాతం మంది బిలియనీర్ల సంపద వారసత్వం, గుత్తాధిపత్యం ద్వారానే వచ్చినట్లు వెల్లడించింది.



20-39 యేళ్లలో వెయ్యి మందికిపైగా బిలియనీర్లు రూ.442 లక్షల కోట్ల సంపద తమ వారసులకు అందించవచ్చని తెలిపింది. ప్రపంచబ్యాంకు డేటానుఉటంకిస్తూ ఆక్స్‌ఫామ్, 1990 నుంచి రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న పేదల సంఖ్యలో గణనీయమైన మార్పు లేదని పేర్కొంది. 2023లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి గ్లోబల్‌నార్త్ దేశాలలో నివసిస్తున్న ప్రపంచంలోని అత్యంతసంపన్నులైన ఒకశాతంమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్వారా గ్లోబల్ సౌత్‌లోని పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి ప్రతి గంటకు రూ.255 కోట్లు తీసుకుంటున్నారని గుర్తుచేశారు.

# భారత్‌లో మొదటి సోలార్ 'ఇవి'

**పుణె, జనవరి 21:** పుణెకు చెందిన వైవ్ మొబిలిటీ భారతదేశపు మొట్టమొదటి సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ వాహనం వైవే ఈవాను భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించింది. రూ.3.25 లక్షల ధర కలిగిన వైవే ఈవా మీటరుకు రూ.2 సబ్‌స్క్రిప్షన్ ఖర్చు అవుతుంది. ఇది మూడే వేరియంట్లలో లభిస్తుంది. నోవా, స్టెల్లా, వెగా వేరియంట్లు ఉన్నాయి. ఎంచుకున్న బ్యాటరీ ప్యాక్‌ను బట్టి ధరలు రూ.3.25 లక్షల నుంచి రూ.5.99 లక్షల వరకు ఉంటాయి. సోలార్ టెక్నాలజీతో ఇవి మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. వైవే ఈవా పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ అమర్చారు. ఇది రోజుకు 10 కిలోమీటర్ల పరిధిని పెంచుతుంది. ఈ ఫీచర్ సాంప్రదాయ ఛార్జింగ్ అవసరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ వాహనం ప్రత్యేకమైన బ్యాటరీ రెంటల్ ప్లాన్‌ను అందిస్తుంది. ఇందుకోసం కిలో వైవే ఈవా గరిష్ఠంగా గంటలకు 70 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. కేవలం 5 సెకన్లలో 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని కంపెనీ వెల్లడించింది.



# కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

**ముంబై, జనవరి 21:** పరిశ్రమలు బాగుంటే అనేకమందికి ఉపాధి కూడా దొరుకుతుంది. ఈనేపథ్యంలో వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్, పాదరక్షలకు సంబంధించిన ముడి పదార్థాలపై కస్టమ్స్ సుంకాలను తగ్గించాలని ఆయారంగాల ప్రముఖులు కోరుతున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన 2025-26 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దీనిలో అందించే మినహాయింపుల కోసం ఎదురు చేస్తూనే.. కొన్నిరాయితీలను ప్రభుత్వం నుంచి పరిశ్రమల యాజమానులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముడిసరుకులపై కస్టమ్స్‌సుంకం తగ్గింపు కోసం ఆయారంగాలు ఎదురుచూస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, ఔషధాలలో వాడే ముడిపదార్థాలపై కొన్నిసుంకాలను తగ్గించాలనే డిమాండ్ వినిపిస్తోంది. తయారీపరంగా తమకు ఈ ప్రోత్సాహం ఇవ్వాలని ఈ పరిశ్రమలు కోరుతున్నాయి. ముఖ్యంగా ముడి సరుకులపై ట్యాక్సులు తగ్గితే తమకు ప్రయోజనంగా ఉంటాయని చెబుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే రేట్ల హేతుబద్ధీకరణ, నిర్వహణను సులభతరం చేయడం అనేవి కస్టమ్స్ రంగం నుంచి కీలకమైన డిమాండ్లుగా ఉన్నాయి. వివిధ సంస్థలు తమ ఉత్పత్తులకు కావాల్సిన ముడి పదార్థాలను దిగుమతి చేసుకుంటాయి. ఈ సమయంలో వాటి నుంచి ప్రభుత్వం కొంత పన్ను వసూలు చేస్తుంది. దాన్నే కస్టమ్స్ ట్యాక్స్ అంటారు. దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ, మూలం, వర్గీకరణ ఆధారంగా వీటిని నిర్ణయిస్తారు. ముడిసరుకులపై కస్టమ్స్ సుంకం తగ్గిస్తే ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు లభిస్తుందని, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరితం ముందుకు తీసుకువెళ్లే అవకాశం కలుగుతుందన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.